ఈ నాటకమునందలి ముఖ్యపాత్రములు, తత్తత్ప్రవేశస్థలములును.

పురుషులు.

ఇంద్రసేనుడు — నలుని కుమారుడు
అం 2 రం 3-7 అం 5 రం 5-6
ఇంద్రుడు — దేవరాజు అం 1 రం 3
ఋతుపర్ణు మంత్రి — అం 3 రం 5
అం 4 రం 7 అం 5 రం 2
ఋతుపర్ణుడు — అయోధ్యరాజు అం 3
రం 5 అం 4 రం 7 అం 5 రం 3-6
ఋషులు — అం 4 రం 1
ఎరుకులు — అం 3 రం 4
కర్కోటకుడు — నాగరాజు అం 3 రం 8
కలి — అం 2 రం 1 అం 3 రం 1
అం 5 రం 6
కాముడు — అం 2 రం 1
క్రోధుడు — అం 2 రం 1
చంద్రసేనుడు — మాళవరాజు అం 1
రం 3-5
చాంక్షికుడు — అం 2 రం 2
జీవలుడు — ఋతు॥ గుఱ్ఱాలవాఁడు
అం 4 రం 8
దమనుడు — దమయంతి సోదరుడు
అం 1 రం 5 అం 5 రం 6
దేవ... — పుష్కరుని మిత్రుడు
అం 1 రం 3-5 అం 2 రం 4-6-7
నలుడు — నిషధరాజు కథానాయకుడు
అం 1 రం 1-3-4-5 అం 2 రం
3-4-6 అం 3 రం 1-2-3-5 అం
4 రం 7-8
2-3-5-6

పావకుడు — (అగ్ని) అం 1 రం 3
పుష్కరుడు — నలుని పిన్నతండ్రికొడుకు
విడశాపురమురాజు అం 1 రం 3
అం 2 రం 4-6
బ్రాహ్మణుడు — బు॥ మిత్రుఁడు
అం 4 రం 1
భీమమంత్రి — అం 1 రం 2-5 అం 5 రం
భీముడు — విదర్భరాజు దమయంతితండ్రి
అం 1 రం 2-5 అం 5 రం
యముడు — అం 1 రం 3-5 అం
లోభుడు — అం 2 రం 1
వరుణుడు — అం 1 రం 3-5
వార్ష్ణేయుడు — (నలుని సారథి)
అం 1 రం 3-5 అం 2 రం 3-5
అం 3 రం 5 అం 4 రం 7 అం 5 రం 2
శారదుడు — నలుని మంత్రి అం 1 రం
సేనానాయకుడు — చేది॥ యాధిపతి
అం 3 రం 4
సుచి — సార్థవాహులయధిపతి
అం 4 రం 2
సూదమాలి — కుంతలరాజు అం 1 రం
సార్థవాహులు — అం 4 రం 5

స్త్రీలు.

దమయంతి — నలుని భార్య కథానాయకి
అం 1 రం 4-5 అం 2 రం 3-7 అం
1-2-4 అం 4 రం 1-2-3-5-6
అం 5 రం 1-4-6
దాసి — అం 4 రం 3-5-6
6 [illegible] — దమయంతి చెలికత్తె అం 1
భారతి — డిటో అం 1 రం 4-5 అం
విపుల — సుబా॥ రాజమాత
అం 4 రం 3-5-6

ప్రస్తావన.

"దేశభాషలందుఁ దెనుఁగు లెస్స" యని సమంచితముగ నుతింపఁబడిన యీ భాషపై నాకుఁ జిన్ననాటనుండియు నభిమానము గలదు, నిరువది రెండేండ్ల యీడుగలిగిన క్రిందట 1874 సంవత్సరమున వేసవి కావ్యము రచియించు తీరుబాటున మిమ్ము, గోత్రసత్త్రమును గంధర్వనందన చరిత్రము పద్యకావ్యములు గను ప్రాసి ప్రాచీన నానాఁ గలిగిన నాటకరచనా కుతూహలమున నంత్రను విలిపి ముఖ్యముగ సంస్కృత మునకునను. అఁగిలేయభాష నుంగును నీ నాటకముల నాస క్తి యేర్పడినపి 1879 సంవత్సరమున "ఉన్మాదరామ ప్రహసనము" "సుభద్రావిజయము" ననుపేరులఁ గల చిన్న నాటకములఁ రచియించి యీ చిత్రనళీయనాటకము వ్రాయ నారంభించితిని. కాని, కార్యాంతర ప్రసక్తిచే నంతఁ గొంతకాలము నిలిపి మానవలసినదాయెను. 1880 సంవత్సరమున విసర్జింపఁ సాధ్యముకాక యుంటిని.

★ ★ ★ ★

దృష్టాంతముల క్రమముగ నీ గ్రంథము ప్రబోధించినను రచియింపుమన్నారలు. నాకు స్వకీయముగను నొక్కొంత పరిచయమున్నందున వారిమాట ప్రకారము నేఁ బట్టి తలపెట్టిన స్వరచనాసిద్ధమును పేర సంస్కృతమునకు సమముగ నిది యొక భాషా నాటకముగ నొనరించితి. మామిత్రకోటి "సరసవినోదిని" యనుపేరఁ నొక సభగా నేర్పడిరి. ఆ సభవారిచేత నా నాటకము 1886వ సంవత్సరము సెప్టెంబరు నెల 14వ తేదిని ప్రథమముగ నాడింపఁబడియె.

★ ★ ★

ఆయినను తెనుఁగుభాష బ్యాకరణ గలిగి యుండిన యున్నతి స్థితికి దానిఁ దెచ్చినందుఁ గొందఱు కన్నడ నాటకములకుఁ దోడ్పడిరి. నాటకరంగమున వారితో నా మిత్రులు చూచి వచ్చి నాటకశాల లెట్టివి యేర్పరచుకొనవలెను స్థిరముగా నాటకములు నడపుచుండిరి. ఈ మఱియొక పనికి తెనుఁగు నాటకముల యుపయోగము చెప్పనుద్యమించిన వారుగాను. నాకుఁ దెలుఁగు పుస్తకముల విశేషపరిచయము చాలదు. యీ సభవారి తెనుఁగు నాటకములకు ప్రాశస్త్యము గలిగించెనని చెప్పినను జెప్పవచ్చును. ఆయన మంచి సంస్కృతమును యుభయభాషల నెఱిఁగియున్న మామిత్రులకు నాటకములకుఁ దెలుఁగు తగిన భాష గాదనుమతము పట్టుపడినందునె యటుటకిఁత చెప్పవలసివచ్చెను. ఈ చిత్రనళీయ నాటకమునకు, ప్రస్తావన, ఈ సంపర్కములు తెలియువారికి స్థిరమెక్కుగా నొప్పఁగలదని యీ విషయమును వ్రాయవలసివచ్చె.

★ ★ ★

ఈ పాటలతో నాటకము లిట్లు ప్రదర్శింపవలయునని మొదటనుండి నా యుద్దేశము కాదు. ధీరపద్ధతిగల నాటకమునఁ బాటలుండుట యంతగా సురుచిరము కాదని నా తాత్పర్యము. మాతృభాషయందు నిజము సాహిత్యకలవారి "నాటకాంత సాహిత్యకలవారిని" యాఖ్యగలిగింపఁజాలు నాటకములున్నయట్లు. ఆంధ్రభాషయందిట్టి పేరు గాయను లోపమును నాయీవచ్చు శక్తి సమర్థమతమంతే పట్టుపడి యుండుటచే సాహిత్యమిని వృద్ధిచేయఁజాలు శక్తి చాలని పాటలనంతముఁ బొందింపవలయుననినా యుద్దేశము-కొంతవఱకు పాటలున్నచోట్ల నెల్లఁ దగినట్టి పద్యములఁ బొందుపఱచితిని.



Bellary D. KRISHNAMA CHARLU

" ANDHRA NATAKA PITHAMAHA "

Born 1853—Died 1912.

15 C2000 2 4 47



చిత్రనళీయనాటకము.

ప్రస్తావన.

[ప్రవేశము: విజయుఁడు, జయంతుఁడు నను నిరువురు పౌరులు]

విజయుఁడు:—

శా॥ శ్రీసంధిల్లగ మేడికుంట నగరీ శృంగారపూతస్థలిన్
శ్రీసీమంతినితో ధరారమణితో నీళాసరోజాక్షితో
వాసింగాంచిన వేల్పురాయఁడు జగద్వంద్యుఁడు భక్తావనా
భ్యాసుండాద్యుఁడు కృష్ణదేవుఁడొసఁగున్ భద్రంబులశ్రాంతమున్

అనుబంధము 1.

జయ—విజయా! నీవొనర్చిన స్తవము మనోహరముగాని యిట్లేల నన్ను బిలుచుకొని వచ్చితివి?

విజ— ఈ బళ్ళారి పురమున నేడు చిత్రనళీయమను నాటకము జరుగఁగలదఁట, తిలకించి వత్తమురమ్ము.

జయ—ఏభాషయందు.

విజ—ఆంధ్రమునందు.

జయ—ఐన నింక వెనుకకుఁ దిరుగుదము.

విజ—అదేల?

జయ—ఆంధ్రభాషయందైన దాని సొగస్యము తెలిసియే యున్నదిగదా?

విజ—ఆర్యా! ఇటులదగునా? చూచినపిదపఁగదా గుణదోషము లెంచవలయు?

జయ—అటుకాదు. ఆంధ్రభాష నాటకమునకెత్తిన భాషకాదనియే నాతాత్పర్యము. కానిచో నెందఱెందఱో పూర్వకవిపుంగవులుండినను, నొక్కరైన నాటకములేల నాంధ్రమున రచియింపరైరి?

విజయ—జయంతా! ఇది యెట్టిభ్రాంతి! నాటకములకుఁ దగినభాష యొకటియుఁ దగనిభాష యొకటియు నుండునా? అందునను దేశభాషలనెల్ల మణిప్రాయమైయున్న తెనుఁగునకిట్టి కళంకమా? పూర్వకవులు నాటకములు రచియింపకయున్న నందునకుఁ గారణము లెన్నియో యుండవచ్చును. ఆకారణములనెల్ల నిపుడూహించి వాదింపఁబనిలేదు. అధునిక కవిశ్రేష్ఠులు కొందఱు మాతృభాషనుండియు, నాంగ్లేయ నాటకములఁ దెనుఁగున భాషాంతరీకరించియున్నారుగదా? వానివలన నానందము గలుగదా? ఒక భాషనుండి మఱియొకభాషను వ్రాయుచోఁగల పారతంత్ర్యములకుఁ బదపాదార్థ నిర్బంధములకునెల్ల నోర్చిన యీనాటకములే యానందజనకములై యుండ నూతనపద్ధతిమునఁ గల్పించిన స్వతంత్రనాటకము లానందజనకములేల కావు? అందునను, ఈ నాటకములఁ బ్రదర్శించువారు సార్థకవిద్యావంతులును, మనీషావిశేషులును నగునగ్రజన్మములు. సరసవినోదిని సభకుఁ జేరినవారు. అదిగాక నాటకకర్తయగుతా నొకపాత్రగా ఖేలనమొనర్చువాఁడు. చూడిసైనఁ జూఁచి మతి గుణాగుణములఁ బ్రశంసింతము.

జయ—విజయా? ఎట్టివారైన నాటకములాడవచ్చునా? అట్లాడుట జనసమ్మతముగా నుండునా?

విజ—అందువలన బాధకమేదియుఁ గానబడదు. మన ధర్మశాస్త్రములఁ గొన్నింటియందు నాటకుల యింటియన్నము భుజియింపఁగూడదని చెప్పఁబడియున్నను నాటకక్రీడనము పరిగ్రహణీయము కాదని కొందఱందురు. అయిన దానితాత్పర్యము నారయ నాటకములవలన జీవించువారియన్నము పరిగ్రహింపఁగూడదని యేర్పడుఁగాని వేడుకకొఱకును నాటకఖేలనమొనరించువారి విషయము చెప్పఁబడినట్లు తోఁపదు. ఒకవేళ నట్లేయున్నట్టెంచి దూష్యమనితలంచిన, నదే ధర్మశాస్త్రముల వైద్యులయింటియన్నమును జ్యోతిష్కుల యింటియన్నమును నభోజ్యములని చెప్పంబడదా? ఎవరు విడిచినారు? కాఁబట్టి యందువలన నంత దోషములేదని చెప్పఁగలసివచ్చుట యట్లుండఁగా నుద్దేశము మంచిదియై జనులకు సుబోధకలిగిన యెడల నున్న స్వల్పదోషము నడఁగిపోవుఁగదా? అయిన "ప్రాచీనులగు మనవారెవ్వరుగాని యట్లునాటకముల నాడిరా?" అనిమాత మడుగవచ్చును. మనప్రాచీనుల చరిత్రలే మనకుఁ దెలియఁదగిన సాధనములు గలుగవు. కావున నాడిరనికాని యాడలేదనికాని చెప్పను దృష్టాంతములు లేవు. అయిన సంస్కృతభాషలో ఘనపద్ధతిగల నాటకములఁ జూడఁగాఁ జక్కని జ్ఞానముగల మనపూర్వీకులు వానినాడియే యుండఁగలరనితోఁపఁజేయుచున్నది కాకున్న నంత పూర్ణదశకౌ నాటకములు రాఁజాలవు. తెనుఁగున నన్నట్టినాటకములు గానరావు. నీచనాటకులకు యోగ్యములై కేవల భరతాభినయ విశేషముల కాస్పదములైన యక్షగానములు నాటలు కొన్నిమాత్రమే కానఁబడుచున్నవి. అవి తక్కువవారికొఱకే చేయఁబడినవి. అవి వారివలన రసహీనముగా నాడఁబడి యామూలముగా వారికృత్యములు జరుపుచు వచ్చినందున

నాటకమన్న నసహ్యముగా నెంచునట్టి దుష్ప్రవృత్తి లభించెనని తోఁచుచున్నది. సదుద్దేశముకలదై హానిలేక యేవిధమునఁగాని . జనోపయోగకరమైన యే కార్యమునందున దోషముగలుగదు. అయినను. నూతనముగా జరుపఁబూనిన యే కార్యమునుగాని దూషించువారు పెక్కండ్రు. అట్టిదూషణమునకు భయపడి నొక్క కార్యమును గాఁజాలరు. ...

ఉ॥ గొంచెపు పెంటలేరితిను కుక్కుటముల్మి నుఁగందిగిఁజగా
దంచుఁ ద్యజించినంతనె యహో యపకీర్తియె నీకు రత్నమా
కాంచనవీథి నిన్నునిడి కాంతకిరీటములందు నిల్పియు
భ్యంచితరీతి మస్తకములందు ధరింపరె రాజశేఖరుల్ ॥

అనుమాట వినవె ?

య — విజయా ? నీమాటయదార్థము, కాని, ఈ నాటకము పద్యరూపమా లేక వచనరూపమా ?

జ — సాధారణముగా సంస్కృత నాటకములేమి యాంగిలేయ నాటకములేమి వృత్తములును వాక్యములును గలయవి. ఈ నాటక కర్తయు అట్లే వృత్తవాక్యరూపముగ దీని రచియింప నుద్యమించె తనకాలముననె తానొనర్చిన నాటకముల జనుల సుఖోద్రిక్తి క్రీడింపకాలయునను నభిలాష మీకటికిఁ జనించె ఈ ప్రాంతముల వారవేమి కారణమో నాటకములఁ జూచునప్పుడెందలి సంవిధాన చమత్కారమును అనర్థవైశద్యమునుఁ గవితాచమత్కృతియు, సంతసరకు నీయక సంగీతమునమాత్ర మెక్కువగా నభిలాషగలవారుగా నుండుటచే వారిసంతోషమునకై సంవిధాన సందర్భమున ననుసరించి వచనసరళికిని పద్యసరణికిని గొంతతేసండుఁ జేసియున్నను. అందుచేఁ బాటలుసయితము నెలకొలుపవలసి వచ్చె. ధీరనాటకములకుఁ బాటలు ముఖ్యములు కానియు, మీఁదు మిక్కిలి పాటలవలన నెప్పటికిని భావప్రకటనను సుచిరముగా గలుగ జాలమిని యు, జనులందఱు తెలియుపరకు వారిమార్గమే యవలంబింపవలయుఁగదా ?

య — విజయా! ఈనాటకమును రచించిన కవియెవరు ?

విజ- తే॥గీ॥ కలఁడుగాదెకౌశికగోత్రకలితకృష్ణ
మార్యపౌత్రుండుకృష్ణార్యసగ్రసుతుఁడు
ఆంధ్రగీర్వాణకర్ణాటకాంగిలేయ
గీర్విశారదుఁడగు రామకృష్ణ సుకవి॥

ఆదే వినుము గంట మ్రోఁగుచున్నది మాటలసందడిని బ్రొద్దుపుచ్చితిమి. ఇంక నాటకము ప్రక్రమింపఁబడును ఇంకెంత తడసితిమా నలునియాస్థాన వైఖరింపఁజాలము పోదమురమ్ము. (నిష్క్రమింతురు)

—॥ ఇది ప్రస్తావన ॥—



చిత్రనళీయనాటకము

ప్రథమాఙ్కము - ప్రథమరంగము.

నిషధలో నలునియాస్థానము.

[ప్రవేశము: నలుఁడు, విశారదుఁడు, సేవకుఁడు.]

నలుఁడు—మంత్రీ ! విశారదా ! సుదేవునిఁ బంపివచ్చితివా ?

విశారదుఁడు— నేఁడుదయముననె తరలిపోయెను. నేఁగడునవ్వు వెంటనంటిపోయి, పంపివచ్చితిని

నళ—అతఁడు గొప్పవిద్వాంసుఁడుగదా ? అట్టి పురోహితుఁడు భీమరాజు భాగ్యవశమున లభించినాఁడు.

విశా—అతఁడు వచ్చినకార్యమేమో తెలియదయ్యె.

నళ—కార్యమేమి ? దేశదర్శనార్థము వచ్చితినని చెప్పఁడా ?

విశా—దేవరవారికతనితో మొన్న నేకాంతగోష్ఠి కలిగినది మొదలు చింతయున్నట్టు ముఖభావము సూచించుచున్నది. అది రాజ్యవిషయముగా నున్నయెడల—

నళ—రాజ్యవిషయము చింతమేమికలదు? ఆవిషయమునందంతయు మనపుష్కరుని చింతయే.

విశా—ధాత్రీశ్వరా ! ఆపుష్కరునివలన మన రాజ్యమునకే యపకీర్తి గలిగె. పిన్నతండ్రి కుమారుఁడని యోచించిన దుర్యశముతప్పదు.

నళ—సత్యము.

తే॥ గీ॥ ధర్మమార్గంబుదప్పక కూర్మిగలిగి
బాధలనుమాన్పి దాక్షిణ్యభంగివిడచి
ప్రజలరక్షింపఁజాలని వానికేల
కాల్పనేరాజనామంబు ఘనతరంబు ॥

అయ్యో! చందనవనమునఁ దుమ్మచెట్టు పుట్టినట్టు లీవంశమున నీపుష్కరుఁడుజనించె
సేవక—రాజేంద్రా! కొందఱు పౌరులువచ్చి కాచియున్నారు.
నళ—నిర్వివాదముగా వారిని రానిమ్ము.

(ప్రవేశము : నలుగురు పౌరులు.)

పౌర—రాజశశాంకా! విజయోస్తు.
నళ—పౌరులారా కుశలమా ?
పౌర—ఎక్కడి కుశలము ?

అనుబంధము 2

తే॥ గీ॥ భూపయేమని మాపరితాపభంగి
విన్నవింపఁదగము ?

నళ— అదియేమి యన్నలారా?

పౌరులు— అధిప మీపుష్కరుఁడు దాడి.

నళ— అక్కటా! వి

శారదా! యెందు మొఱయిడువారకాదె!

మొదటి పౌరుఁడు—

కం॥ తనఁగాంచి లేవలేదని
కనికర మింతైనలేక కడు లేవంజా
ఱని ముదుకని నాజనకుని
జనులెల్లనుఁ జూడఁ దన్నెఁజరణమున ॥

నళ— అయ్యో!

రెండవ పౌరుఁడు—

తే॥ గీ॥ నేఁడు నాభార్యవీధిని నీరు దెచ్చు
చుండ నిర్భీతింబైఁబడ నుద్యమించె
గడవఁబడవైచి యయ్యంతి కడకుఁబాఱె
గనుమిదే భాండ మింతయూగష్టమె ।

నళ— అక్కట!

మూఁడవ పౌరుఁడు—

కం॥ తులువతినంబున, "నీకే
బలుమీసము లేల ?" యనుచుఁబలుకుచు నవుచు

గలిఁ బిలిచి రొక్కఁ జెప్పం
బలిమిం గొఱికించె నెట్టిపాడి !

నళ—

హరిహరీ !

నాలుగవ పౌరుడు—ధర్మదయాపరుఁడైన వీరసేనుని కుమారుఁడు నలుఁడు రాజ్యమేలు కాలమున నలని తమ్ముఁడు పుష్కరుని పరమానుగ్రహమునఁ బ్రజల శరీరములను భార్యాదులకు మిక్కిలి కవరణసౌఖ్యము కలిగియుండెనని జనులందఱు నిమ సత్కీర్తిని ప్రశంసింపఁగా నిప్పుడు నీపుష్కరుండును శాశ్వత బ్రహ్మకల్పముగాఁ జల్లగా నుండుఁను అయ్యో—

నళ—పౌరులారా ! ఊఱడిల్లుఁడు—

మ॥ కరుణాలేశము లేక మిమ్ము నిట్టులన్ గారించె నే పాప పు
ష్కరభూమీశుఁడు వాని దండితునిఁగాఁ గావించి ధర్మైక సు
స్థిరత న్నా పినతండ్రి పుత్త్రుఁడనకే శిక్షింతు నన్నింపుఁడీ
పరితాపంబు దొలంగిపొండు నలుఁడీ పాపంబు సైరించునే ?

పౌరు—స్వామీశా! ఆర్తులను మాకేల చెప్పేటికి ? మీపుష్కరుని జనులందఱు దండధరునిగా భావింతుము వానికంటె నెక్కువగా వానిమిత్రుఁడు దేవలుఁడు మమ్ము బాధించువాఁడు. వాఁడు బ్రాహ్మణుఁడఁట ! ఎట్టిగ్రహణము వేళఁ బుట్టెనో ! వనిదాడి దప్పించి మమ్మెట్టుల రక్షించెదో యెఱుఁగము.

నళ—పౌరులారా ! నేనంతయుఁ జక్కఁజేయుదు. మీరు చింతలఁ బాసిపొండు.

పౌరు—భాగ్యము. (నిష్క్రమింతురు)

నళ—విశారదా ! ఇంక నాయత్నము లేదు. నీవింకఁ బుష్కరునితో నీయూరు వెడలి పొమ్మనుము. విదిశాపురమునఁ బోయి యుండవలయుంజ నేనాజ్ఞయిడితినని వచియింపుము. అందైన ధర్మమార్గము పట్టుపడునో చూచెద. పట్టుపడకున్నఁ దరువాతఁ గావింపవలసిన విధానము వేఱు. అదిగాక యావిదిశాపురంబునను వాఁడేమైన దుడుకుచెయిదములొనర్చినఁ దప్పక మాకెఱింగించుట కందలి మా ప్రతినిధికిఁ గట్టడపంపుము. నేనింక వానిముఖము చూడఁజాల

(నిష్క్రమింతురు).

ద్వితీయరంగము.

విదర్భలో భీమరాజాస్థానము.

(భీముఁడు, మంత్రియు, నందుండుదురు).

భీమ—మంత్రీ నాపుత్త్రి దమయంతి యొక్కో గోల ! నళసార్వభౌముని చిత్రపటమునఁ గాంచిననాఁటనుండి యూరక పిచ్చిమోహము పూనియున్నది.

ప్రథమాఙ్కము — ద్వితీయరంగము.

చ॥ బలువెతఁగాంచుఁ జిత్తమున బాళిజనింపఁగ నేకతంబునన్
నలుని పటంబుఁజూచి బలనామణికన్నుల నీరునించు మే
నలయఁగఁదూలు నుస్సునుసన్నము నిద్రయుఁ గోరకుండు నా
వ్వాలగతినొక్కమాటడుగనాడును వేఱొకమాటభ్రాంతయై।

అనుబంధము 3.

ఉ॥ గాసిలి తారతమ్యగతిఁ గానక సూనశరాసనవ్యథన్
మీసరమైన తాపమున మేను కృశింపఁగ సార్వభౌముపై
నాసవహించి డీలుపడుటారయ నందని మ్రానిపండ్లకై
యాసవహించుచందమె కదాయని తోఁచెడు మంత్రిసత్తమా॥

మంత్రి—భీమరాజేంద్రా! మీదమయంతిని నానళరాజేమేల? దేవేంద్రుఁడయినఁ గన్నులకుఁ గప్పికొనఁడా? ఇప్పుడారాజునొద్దకుఁ బోయియున్న మన సుదేవుఁడు కార్యము సాధింపలేని వాఁడా?

భీమ—ఆసుదేవుఁడు రెండవ బృహస్పతియే. అతనిశక్తి నమ్మి యింతయూరడిల్లవలయు

మంత్రి—యిదే తలఁచుకొనువేళకే వచ్చెను.

(ప్రవేశము : సుదేవుఁడు)

(భీమ— మంత్రిఁ నమస్కరింతురు)

భీమ—సుదేవా! వృత్తాంతమేమి ?

సుదే—ప్రభువు నభీష్టమువ కేమైనఁ గొఱఁత గల్గునా ?

భీమ—ధన్యుఁడనైతిని. నలుని నెట్లు చూచితివి! ఎట్లుమాటలాడితివి? అతఁడేమనెను?

సుదే—రాజేంద్రా! నేను నిషధకుఁబోయి నళరాజుంగంటిని. అతని యాదరణ మెంతని చెప్పుదు,

కం॥ ఆరూపం బావినయము • నారాజశ్రీప్రీతి యా యుదారగుణములునా
ధీరత శీలిత విరహం • కారత యేరాజులందుఁ గాన నరేంద్రా॥

సమయానుకూలముగని యాతనితో మాదమయంతి ప్రశంసించి-నెక్కొటికి? ఏమేమి చెప్పవలయునో యది దమయంతయుఁ జెప్పి దమయంతి గారిపటముం జూపితిని. అతనికి దమయంతిపై ననురాగము జనించినదని తోఁచుచున్నది. స్వయంవరము చాటించితిరేని యవశ్యమేతెంచి పాణిగ్రహణ మొనరింపఁగల డని తోఁచుచున్నది.

భీమ—ఆలోఁజేమంత్రియే ? నిన్నెవరు పంపినట్లు వచించితివి.

సుదే—నాయంతటనే నేను దేశపర్యటనాభిలాషముచేఁ గాని యచ్చటికిఁ బోయినట్లు వచియించితిని. ఆలోఁజేయవలయునా? అతని యింగితమాత్రము గ్రహించితి.

భీమ—మంత్రీ! కడుశీఘ్రకాలమున స్వయంవరమునకు శుభదినమేర్పఱచి దేశదేశములకు లేఖనములఁ బంపుము. సుదేవా పోవుదమురమ్ము!

(అందఱు నిష్క్రమింతురు).

తృతీయ రంగము.

భీమపురి ముందటి బయలు.

(ప్రవేశము : ఇంద్రాగ్నియమవరుణులు. (ఆకాశమార్గమున).)

ఇంద్రుఁడు—అగ్నియమవరుణులారా! కంటిరే ఈ విదర్భపురము? ఎంతమనోహరము!

అనుబంధము 4.

సీ॥ సమవేత పరిఖాంబు సమితితోఁ దుర్ఘట
ప్రాకార కుంభీర పఙ్క్తితోడ
రమణీయ విపణిభంగములతో నట్టాల
కమనోజ్ఞ నీరజాతములతోడ,
ప్రకటనిష్కుట ద్రుమకదంబకములతోడఁ
గమనీయ సౌధశైలములతోడఁ
విద్విడభేద్య వప్రద్వీపములతోడ
నారామజల నీలికాళితోడ
తే॥ నవవితతశతాంగ నౌకాచయంబుతోడ
సమద దంతావళి తిమింగిలములతోడ
మహితసింధూద్భవవిహంగములతోడఁ
దనరి యీపుర వారాశిఘనతమించె॥

అగ్ని—దేవేంద్రా అద్భుతముగానున్నది.

యమ—

మ॥ అమరాధీశ్వర నారదుండనిన భాగ్యంబెల్ల నీప్రోలునన్
సముదారంబుగఁ దోఁచె నిర్జరపురీసామ్యంబుగా నింక సం
యమిచంద్రుండు ప్రశంస చేసినటు లీక్ష్మాపాలపుత్త్రీలలా
మము సౌందర్యమునందు మేనకను రంభన్మించుటాశ్చర్యమే॥

(ప్రవేశము ; శూరమాలి, జయసేనుడు (క్రింద))

జయసేన—శూరమాలీ ! మన మింతదూరము వచ్చినదంతయు వ్యర్థప్రయాసమని నాకుఁదోచుచున్నది.

శూరమా—అది యేటికి ?

జయ—దమయంతి యిదివరకే నలరాజును మనసున వరించియున్నదఁట. ఆచక్రవర్తితో మనము సరియగుదుమా ?

శూరమా—జయసేనా ! నీకేమి భ్రాంతి ? బ్రహ్మఘటన యెట్లున్నదో లోకమున నున్న రాజశ్రేష్ఠులందఱు నలునే పెండ్లియాడుదురా? కామినులు సౌందర్యమునెడ పక్షపాతము గలవారు? నాకంటె నీకంటె నలుఁ డంతయందముగలవాఁడా? పోదమురమ్ము. (నిష్క్రమింతురు.)

(ప్రవేశము : పుష్కరుఁడు, దేవలుఁడు.)

దేవ—పుష్కరరాజా ! మొన్న నీవు వేయించిన యుపవనము నీకును దమయంతికిని వివాహార్థ మెంత వేడుకగా నుండును.

పుష్క—దేవలా ! ఈ యాశలవలనఁ బ్రయోజన మేమి ! దమయంతి నలరాజునే వరియింపఁ గలదని మనము వినలేదా ?

దేవ—అదేమి నిశ్చయము. నలుని మాత్రము దమయంతి వరింపని—

పుష్క—ఏమిచ్చెదవు ?

దేవ—ఆమాటలిప్పుడేటికి ? పోవుదము రమ్ము. (నిష్క్రమింతురు.)

వరు—ఈ రాజులందఱు దమయంతీ స్వయంవరమునకై వచ్చుచున్నవారు కాబోలును.

అగ్ని—ఇదేమో రథధ్వాన మద్భుతముగానున్నది.

ఇంద్ర—ఇతఁడే నిషధాధిపతియగు నలుఁడు వచ్చుచున్నాఁడు.

యమ—సత్యసంనిధియని ప్రఖ్యాతుఁడగు రాజితఁడేకదా?

ఇంద్ర—ఇతనిఁ బరీక్షించి యొక్క వేడుక చేయుదము.

(ప్రవేశము ; నలుఁడు వార్ష్ణేయునితో (రథముమీఁద))

నల—వార్ష్ణేయా ! చూచితివే యీ భీమపురము సొంపు ?

హరిణగతిరగడ.

ఈపురవైభవ మెన్న నద్భుతము
కాపురమగు శ్రీకాంతకు సతతము
ఎన్నఁగ నెంతయు హెచ్చెమించెను
గన్నుల కద్భుత గరిమజనించెను

ఘనసాలము లాకాశం బంటెను
జనఖేయంబు రసాతల మంటెను
పొగడం దగదే బురుజుల యందము
తగువప్రంబుల తరలనిచందము
కాంచ దనర్చెడు రతనపు సీమలు
మాణిక్యోజ్జ్వల మందిర భూములు
గగనోన్నతగతిం గనుసౌధంబులు
మగుడని మదసామజ యూధంబులు
రమణీయములగు రథనిచయంబులు
కమనీయశుభాంగముల హయంబులు
మానగునీడల మలసినతావులు
జానగుతిన్నని జలముల బావులు
చందము మించిన చక్కనిపేటలు
అందములలరిన నచ్చపుందోటలు
సురుచిరఫలయుత సురసాలంబులు
పరిసరభూగత వరసాలంబులు
తతగానకళా ధారాళంబులు
హితమధుసేవా హేరాళంబులు
ప్రచురలతాంత వ్యాలంబంబులు
రుచిరమదాలస రోలంబంబులు
మిహిరోపల నిర్మిత సౌధాళీ
మహిమోన్నతి బహుళమత్తమరాళీ
కీరశారీకృత నాదంబులు
హారి ధూప బహుళామోదంబులు
కంటికి నీపుర కాంతలచందము
కంటికింపౌనంగ ఘనభూయందము
మందగమనముల మాదిరిపోలదె
మందరాంగముల జూచినజాలదె

నెలకొనుసీరమణి వారంబుల
యుబుకులఁ గులుకుల నొయ్యారంబుల
నెంతనిపొగడఁగ నీబలుచందము
సంతరించె మెచ్చఁగ నానందము
హల్లగ నికరాయత గంగాఝరీ
కల్లోలోద్ధృత కంకణలహరీ
సేచితకువల కుశేశయభాసిత
మోచాకుసుమా మోదసువాసిత
బృందారక భట వినతా పాలిత
మందారలతా మాలాందోళిత
చలిత పటీలోజ్జ్వలళీతల ఘన
మలయ నగాగత మందానిలమున
బలుతమిమీఱఁగ బయ్యెదజాఱఁగ
వలపులమించుచు వన్నెలునించుచు
సొలపులఁగులుకుచు సొంపులఁజిలుకుచుఁ
జిలుకల బలుకుచు సిగ్గులఁదొలుకుచుఁ
బొలుపులసోలుచుఁ ముద్దులఁదేలుచుఁ
జెలులనుబిలుచుచుఁ జెన్నులఁబొలుచుచు
గజబిజనించుచుఁ గన్నులఁబొంచుచు
బొజఁగులఁగాంచుచుఁ బ్రోదివహించుచు
పొంతులఁజూచిన పొంకము దోఁచిన
కాంతలచందముఁ గననానందము.

ఇంద్ర—వీరసేనకుమారా! నళసార్వభౌమా!

నళ—(దిక్కులు పరికించి) ఎవరు నన్ను బిలిచినది? (చూచి) ఆహా! వీరెవరో దేవతలు. బృందారకులా రా? నమస్కరించెదను,

ఇంద్ర—కల్యాణమస్తు.

నళ—నాకు సాక్షాత్కరించి నన్ననుగ్రహింపవెంచిన దేవోత్తము లెవరో యెఱుంగ వేఁడుచున్నాను.

యమ—ఆ! వె! ఇతఁడు దేవనాథుఁ డితఁడు వైశ్వానరుఁ
డితఁడు పాశపాణి—

ఇంద్ర— ఇతఁడు యముఁడు !
పార్థివేశ నిన్ను నర్థించువారము ♦ కడఁగి యొక్క
స్వల్ప కార్యమునకు !

నళ—వార్ష్ణేయా ! నీవీరథముంగొని యందుఁబొమ్ము. నేనిదే వచ్చెదను. ఆహా! కల్పవృక్ష కామధేను చింతామణులుగల యీదేవేంద్రుఁడు, యజ్ఞముఖమున సర్వశుభముల నొసఁగఁగల యీయనలుఁడు, జీవరాశి శాసింప దక్షుండగు నీసమవర్తి, లోకజీవనదాతయగు నీవరుణుఁడు, నన్నర్థించువారఁట ఔరా! నాభాగ్యము !

సీ॥ నేఁడుగా బహుళ వర్ణితమనోభీష్టముల్
నయకూరె నెల్లమిమ్మై నమరులార
నేఁడుగా లోకవందిత తపోమహిమంబు
వెల యంగఁగనుఁగొంటి విబుధులార
నేఁడుగా నాపాప నిచయంబు లెల్లను
దీఱు భాగ్యముఁ గంటిఁ ద్రిదశులార
నేఁడుగా భువనమానితజన్మ వితతికి
వెలసె సాఫల్యంబు వేల్పులార

తే॥ గీ॥ నేఁడుగా మదిఁ దలపోసి చూడ నఖిల
బహుళకల్యాణములు గల్గి మహిత
భంగి ధన్యమానసభాగ్యంబుఁ దనరఁ
గంటిఁ గలుషపరిహారులారా దిక్పాలులార॥

దిక్పాలవరులార ! అకించనుఁడైన నన్నుఁ బెద్దఁజేసి లోకసంపూజ్యులైన మీర
ర్థింప వచ్చిన కార్య మెట్టిదయిన జేయఁగలవాఁడ.

ఇంద్ర—నీవు సత్యగుణైక భాగ్యుండవు. యోచించి వచన మిమ్ము.

నళ—అయ్యో! ఇదియే మిట్లానతిచ్చెదరు !

ఉ॥ సూనృత ధర్మమూఁది నుడిసుక్కక మీరలు కోరునట్టులన్
ప్రాణములైన నేను మఱి ప్రాణముకంటెను ప్రాణమైన నే
దేని యొసంగి నేను ఘటియించెద నెయ్యది సంశయింపకో
శ్రీనిధులార భవ్యసుర శేఖరులార యెఱుంగఁజేయరే ॥

ఇంద్ర—నళభూమీశా ! సత్యము కానిమ్ము. మేమందఱము మీదమయంతీ స్వయం
 వరమునకై వచ్చినవారము—ఏమట్లు యోచించెదవు !

నళ—దేవేంద్రా ! ఏమియులేదు. (స్వగతము) హృదయమా ! తొందరపడకుము.

ఇంద్ర—ఆదమయంతితో మాటలాడి మా నలువురిలో నాతన్వి యెవరినైన వరింపఁ
 జేయు భారమునీయది. నళ—(తిచ్చపడును).

యమ—నళరాజా ! ఇదేమి ? ఊరకున్నావు.

నళ—సురపుంగవులారా ! నన్ను మీరిట్లు పరీక్షింపవచ్చునా ? నేనును దమయంతీస్వయం
 వరాపేక్షచేఁగదా వచ్చియున్నాఁడ ? ఇది నాకు సాధ్యమగునా ?

యమ—దేవేంద్రా! సత్య వ్రతుఁడనెడు మానవుఁ డెవ్వఁడుకలఁడు! ఒక హరిశ్చంద్రు
 డుండెగాక. మిగిలిన యిట్టి మానవులెక్కడ? సత్యమెక్కడ? పోదమురండు.

నళ—నిర్జరనాయకులారా ! ప్రాణహానికైన నోర్తుఁగాని సత్యహాని నోర్వఁజాల.
 నన్నేటికిట్లు చెదరు ?

యమ—కుండలేతి కంఠగమున కర్దమేటికి? ఉబ్బి ముందు వెనుక లరయక మాకార్య
 మెట్టిదైనఁ జేయుదునని మాటయిచ్చి యిప్పుడు తిరుగఁబాటు చేసిన సత్య
 వ్రతము చాలదా ?

నళ—అయ్యో ! ఇటులగునా ! పురుషుఁడనైన నాకాతరుణీమణి యంతఃపురము
 ప్రవేశింప సాధ్యముకామి నట్లంటిఁగాక నేఁజేయనంటినా ?

ఇంద్ర—ఓహో ! ఇందునకా ? ఈ ఘుటికం గైకొనుము.

కం॥ ధరణీవర యీఘుటికయె
తిరస్కరణి మానవుఁడదృశ్యతం జెందున్
శిరమున దీనిధరించిన
సరగున మాయింటికేఁగు సమకూర్పుమికన్ ॥

(ఇచ్చును).

నళ—(కైకొని) భాగ్యము. (ఇంద్రాదులు నిష్క్రమింతురు.)

అహా! „తానొకటితలంప దైవము తానొకటితలంచు" ననుట తథ్యమాయె హా! దమయంతీ! నను వరించి నీజతఁగూడి యెంతో సమ్మోదమున నుండ వాంఛ చేసితిఁగదా పిట్టపిడుగున నాకిట్టిపాటు రాఁజెల్లునే!

అనుబంధము 5.

ఉ॥ మీఱఁగరానిబాళి నలమెచ్చులముద్దుల వన్నెలాఁడికై
తీఱని చిత్తకోరికలు దిట్టతనంబెడవోవఁగోరి యి
ట్లాఱడి యాట యెంచకకటా మిడిమేలపుటాసఁజేసి పెం
పేఱిడి నైతి వెగ్గలపు వింతలు వాటిలె నేమిచేయుదున్ ॥

అహా! ఎంతతప్పుచేసితిని! అనితరసులభులై గోత్రపవిత్రకరణ కరుణాభరణులైన దేవేంద్రాదులకు వచనమిచ్చి నే నీరీతిఁ జింతింపవచ్చునా? ఇంక నీవృత్తాంతము మాఱవవలయును! అయ్యో! ఎట్లు మఱతును! పిడియెట్టున్నను, ఈ సంధానకరణమునకు నేట్లు దొరఁగింతును.

శా॥ అంధప్రక్రియ సత్యనిష్ఠకయి యా యజ్ఞాక్షిపై మోహ సం
బంధం బీఁగఁగనోర్తుఁగాక బహుప్రేమంబాసి యీ కార్యధౌ
రంధర్యంబున నెట్లు నాయనుఁగు సారంగాక్షి నే నొక్కకై
సంధానం బొనరింపఁజాలుదును లజ్జాహీనతన్ దైవమా ॥

ఈ స్వయంవరభ్రాంతి నాకేటికిఁగలిగె? నే నేలయిక్కడికేతెంచితి? ఈదిక్పాలురీ కార్యమునకు నన్నేల నియమించిరి? నే నేల యియ్యకొంటిని? తప్పదు. ఎట్లును ధైర్యమూ వహించి కార్య మొనర్పవలయు. నాకర్ధాంగి గాఁగలదని యెంచిన దమయంతి దేవేంద్రు నర్ధాంగలక్ష్మియగుట భాగ్యమే కదా! ఈ పటమే నాకింక దమయంతి.

మ॥ అదిరా యింతులమేలుబంతి గొనబౌ నచ్చంపుఁబూబంతి యీ
పదియాఱ్వన్నెకడానిగొంతి ననుఁ జేపట్టంగ నా కోరికల్
వెదచల్లన్ సమకూఱుఁ జెన్నడవి యుల్లాసంబు నిండుఁగదా
యిదియే నా దమయంతి నాకతన మింకేలా తమింగుందఁగన్ ॥

(పటము నెదకొత్తుకొని)

ఈ రూపము చూచినప్పుడే యింత మనోహరముగా శోభిల్లుచుండ నాఁగి దేవతాతి యగుటకుఁ దగుంగాని తుచ్ఛమానవులకుఁ దగదని యనుకొంటిని. అందని మ్రానిపండ్లకే నేల యాశవహించితిని? ఎట్లయినను, ఈ రమణీమణి సందర్శన మొదవినందులకు సంతసిల్లెదను. కేవల చిత్రపటదర్శనమే కాక రాకాసుధాకర బింబములాగలె విలసిల్లు నా రాజనందన సందర్శన పుణ్యము నాకుఁ గలిగియుండఁగ నేకదా నన్ను వెదకి దేవతలీ కార్యమునకుఁ బంపిరి కానున్న వారికి దూతలు లేక యుండిరా! ఆహా! ఎంత సరిపుచ్చుకొన్నను మదినూఱట జనింపదుగదా! జనింపకున్న నెట్టు? దమయంతి యందలి ప్రేమమా! నన్నిట్లే వెడలిపొమ్ము. తిరస్కరిణీ! నీయందున్న యదృశ్యకరణ ప్రభావము లేక యుండరాదా! (అని ఘుటికఁ దలయందు ధరించును.)

(నిష్క్రమించును.)

తురీయరంగము—దమయంతి యంతఃపురము.

(ప్రవేశము : దమయంతి.)

దమ :—(స్వ)

ఉ॥ ఉల్లసమాడు నెచ్చెలుల నూరక గీటునఁబుచ్చి యున్ననా
కొల్లలుగా నటించి మదనోజ్జ్వలతాపము దాఁచికొంటి నా
వల్లభుఁడిచ్చ రాఁగలుగు వార్త యొకింత తలంచినంతనే
జల్లని మానసం బదురసాగెఁ దలంకెద నేమిచిత్రమో ॥

మ॥ యువతీమన్మథుఁ డిందువచ్చునొకొ రాఁడో వచ్చెనన్నింత గా
రవమింపారఁ దలంచునో తలఁపడో రక్షించునో కావఁడో
నవలావణ్య కరగ్రహంబుఁ గని నానాభంగులన్ సౌఖ్యమొం
దువిధిం గాంచెడిదాననో యకట కానో ప్రాప్తి యెట్లున్నదో ॥

(ప్రవేశము : భారతి, నర్మద.)

భార—ఏమి? దమయంతీ! ఇట్లు యోచించుచున్నావు? చెప్పుగదా నీ స్వయంవరము? నలరాజు రాఁగలఁడు వివాహమాడఁగలవు.

దమ—భారతీ! నాకేచింత యేమియు లేదు.

నర్మ—చింత లేకున్న నీముఖమేటికిట్లున్నది?

దమ—ఏకారణముచేతనో మనసున భయమగుచున్నది.

నర్మ—సంతోషము సంభ్రమమువలనే భయము.

దమ—నన్నేటికి హాస్యము చేసెదవే! నాశరీరమున రోమాంచము లెట్లెగయుచున్నవి చూడుఁడు నేనబద్ధమాడను.

భార—ఇది యబద్ధమేటికగును? ఈరోమాంచములు రేపు నళచక్రవర్తి కౌఁగిటికి లోనైనపుడు కలుగఁబోవు పులకాంకురముల సూచింపుచున్నదగదా?

దమ—చెలియా! నీయెగతాళిమాటలు చాలును. నేనెవరిపైనైనను పిచ్చిభ్రాంతి కలిగియున్నా ననుకొన్నారా?

భార—అది పిచ్చిభ్రాంతియెందుకగును! ఎవరిపైనైననేటికి? నలునిమీఁదిదొక్కటి చాలదా?

దమ—ప్రాణసఖులవలె మిమ్ము నమ్మియుంటిని. బాగాయె మీకుఁ బ్రొద్దుపోకున్న మీ పనులకుఁ బొండు.

నర్మ—దమయంతీ! ఎన్ని దినములాయెఁ జూడుము. నీవు నిండు నిద్దుర యెఱుఁగక! ఈ మూఁడు రాత్రులనుండి కంటిరెప్ప నొక్క నిమిషమైన మూయకున్నావే. మొన్నటియాఁకలి లేమికిని, నిన్నటి తలనొప్పికిని వేఱుకారణము వలయునా? నెచ్చెలీ! ఇంత భ్రాంతి నీకుఁ దగునా?

భార—నర్మదా! కన్నెల నెందఱనో చూచినారము కాని యిట్టిదానిఁ జూడము. అప్పుడుగా దిప్పుడు నలుఁడు తనయెదుటికి నిమికి రావలె ననుకొనుచున్నది.

దమ—(ఆయాసమున నిట్టూర్పు విడుచుచును).

నర్మ—భారతీ! నిక్కముగా నిసఖికి బాధయున్నట్లున్నదే.

భార—ఊఁ—నిజము బాధయే.

దమ—(తనయొక్క శరీరము జలదరించినభంగి వణఁకును).

నర్మ—గాఢమె వణఁకుచున్నది. (దమయంతి శరీరమును స్పృశించి) ఏటి జ్వరము వచ్చినట్లున్నది దీని చెక్కిళ్లయినఁ జూడవే.

భార—ఇదజేమి చూచెదవే? కదళులు, అతిరసాలు (శరీరముస్పృశించి) జ్వర మని యెంచి యుంటిని. ఎంత కాఁగుచున్నది

దమ(మూర్ఛిల్లిన చందముఁ గనబడును).

భార—దమయంతీ! దమయంతీ! అహా! ఇదేమి విపరీతమాయెను.

నర్మ— కాఁజెప్పలేనా ? నలరాజునలని యూశాభీతివలన నీచెలి కీ మన్మథావస్థ జనించినది.

(ఇరువురు దమయంతి కుపచారము లొనర్తురు)

దమ—(మెల్లగ లేచి) హా! ఇదేమే నాకింత తాపమయినది? భారతీ! నే మేలుకొని యున్నానా నిద్రించుచున్నానా ?

భార— ఇదేమో నాకుఁ దెలియదు. కలవరింపమాత్రము కలవరింపుచున్నావు.

దమ— సఖియా ! నే జీవింపఁగలనా ?

అనుబంధము 7.

చ॥ కటకట దాఁచనేల యిఁక గాదిలి నెచ్చెలులార యూరకే
తటతటయుచు నను డీయలు ఆశక క్రొత్తకొనంగసాగె మి
క్కుటమును నగదలలిగెఁ గూరిమితేఁ డిటువచ్చునాఁక బి
మ్మట ననజాల నెయ్యుఁడను మంచెదు దేసవిగాఁగఁదోఁచెదున్

సీ॥ వెలయునలావనీ విభుఁడితఁడు వచ్చెనఁ బెడఁగిమూతని మీరు గాంచరమ్మ
రాకున్న నైన మను రాజధానికిఁబోవ వేఁడి యూభూమిశుఁ జూడరమ్మ
"నినుఁగోరి దమయంతి మనసిజానలముఁ జెలిసె బాలిక" యంచు నుడువరమ్మ
"పరమేశు నినుభవాత్ర ... దవనాథ జేయవేఁడ" నటంచుఁ జెప్పరమ్మ
తే॥ గీ॥ కరుణవదలకు నరమ్మ కష్టనిదియె
మఱవియునరమ్మ పితరుల వ్రటఁగుంద
వలవనరమ్మ ... బలుకరమ్మ
మాటికి నమీదయంతి నుతినరమ్మ॥

భార— సఖీ నూ ! ఇట్టిజాలి నీకుఁ దగునా ?

శా॥ బాలా యేటికి లంతిఁజెడ నలభూపాలుండు ఏచ్చేసి ని
న్నాలాయంబు వరింప నమ్ముము శుభప్రారంభ కాలంబునన్
లీలన్ జేవు స్వయంవరంబున గ నశ్లీలోక్తులిట్లాడఁగా
నేలా ప్రాణము వాయునంత వగ నీ కేమున్నదే మానినీ॥

చ॥ కలఁగకుమమ్మ మా మనవిఁ గైకొనుమమ్మ తలంప వట్టిపే
రలఁతఁగదమ్మ యిట్లు తగునమ్మ యపుడు ... గీమపేరిఁకన్
దలఁపకుమమ్మ నీవు తలిదండ్రులు దీని వినంగ నెంతయున్
దుఃఖదురమ్మ సంతసము దప్పక పొందెదవమ్మ కోమలీ॥

దమ—(నిద్రవచ్చుట నభినయించి) చెలులారా? మీకు చెప్పుటకేమి? నాకేమో—
(నిద్రపోవును)

శర్మ—భారతీ! ఇకనిప్పుడు మనమింత మన్మథపూజ యొనర్చిన నీతాప ముపశమింపం గలదని తోంచుచున్నది.

భార—నిక్కము వచించితివి మనమిప్పుడేపోయి వలయుపదార్థముల సేకరించుకొని వత్తము రమ్ము

శర్మ—నీ ప్రతాపమ్ము తెలిసెం గొండెగ ఇంతె యాగను చేసిన వెల్లు ?

భార—ఏమిభయమే ? ఇందే దాపువనే యుండుముగద ? ఎల్లురు నిరమణికి నిద్రపట్టియున్నది.

శర్మ—అయినం బోదమురమ్ము (ముందటికివచ్చి) ఆహా! ఇదేమే భారతీ! నాకెవ్వరిదో శరీరము సోంకినట్లాయెను.

భార—నీవెవరిని దెచ్చుకొంటివే ?

శర్మ—అబద్ధముకాదు. ఎవరైన శీఘ్రగతిం బ్రక్కకుంబోయిన వీవంగలగాలి వీచెను.

భార—తీతినది ప్రత్యక్షమయినది.

శర్మ—ఏమయినది

భార—ఇంకేమికావలెను? దమయంతికి నళరాజభూతమాయెను. నిన్న భూతరాత్రి, పట్టెను.

శర్మ—హాస్యము వలదే అదిగో! యింకెక్కడో నడచిన శబ్దము వినుపించుచున్నది. కమ్మని సువాసనయు గంధపు వాసనయు వచ్చుచున్నది. కన్నులకెవ్వరుం గానరారు

భార—కాదే నర్మదా! నీవిరహమునకు నెవెక్కడో యుపచారము చేయుచున్నవే ?

శర్మ— ఇక్కడ చూడవే ? నేలపైనద్దిన కాలిగుఱుతులున్నవి. అందు శుభరేఖ లగపడుచున్నవి

మ॥ వివరంబారంగ నీ నిదర్శనములన్వీక్షింపంగాందోంచె నా
కెవండో యొక్క మహాత్ముండబ్బురముగా నిచ్చోటికేతెంచె నాం

భార—అవునే వచ్చి వాండు నిల్వలచి నేం జారాహాయనోకేతుటో
వివరింపంగ నదృశ్యరూపమున నా చేతాళుడో సుందరీ ॥

ఇంకేంజాలును రావే— (నిష్క్రమింతురు)

(వెంటనే ప్రవేశము : నలుండు)

నళ—(స్వగతము) వీరిరువురు దమయంతి సఖులు! వీరిమాటలవలన దమయంతికి నాయం దనురాగమున్నట్లు తెలిసె. ఆహా! ఏమి తెలిసి యేమిప్రయోజనము? నాకును దమయంతికిని స్వర్గమర్త్యలోకములకున్నంత దూరము. (పండుకొని యున్న దమయంతింజూచి) ఆహా! ఈ తరుణిశ్రేష్ఠ కదా దమయంతి ? ఈపటమున వ్రాసినంతకంటె నెక్కువగానున్నదే !

శా॥ ఔరా పెన్నెఱివేణిచంద మరరే యామోము నందంబు
దృష్టీకే కన్గవసోయగంబు బళిరే చన్దోయి బల్పొంకమ
య్యారే బంగరు మేనిముద్దువగ మేలాహా కళావిభ్రమం
బీరాజాన్నంబోలు సుందరులు లేరెందుం ధరామండలిన్

నలు — (కొంచెము దూరముగా నభినయించుచు)

నళ — ఓకోకిలరాజా! నీ వేమో మాటలాడుచున్నావు (కొంచెము దూరమునుండి) కాను కళవళించుచున్నది. మదనతాపమున నిక్కటిపై మోమెంత వాడియున్నది. కాను నెంత సొలియున్నది.

సీ॥ వాడియు నిండుకళల్ లేక గొఱలాడు నీమోము చెలువమింకెంత కలదొ
అరగమోడ్పుగ లిగియుంత రువారు బగునించు నీకన్నుఁగవయంద మెంత కలదొ
చెలఁగి నిట్టూర్పులోఁ జిఱువణ్వమానని యాపల్లవరుచ పొంక మెంత కలదొ
మొసఁగు జనుండియుంపుగనిక్కి వెలిఁబాఱు నీగుబ్బచవిబింక మెంత కలదొ॥

తే॥ గీ॥ కలఁచి రొప్పులశైనఁ గోయిలలఁ బిల్చు
నీవలకు కుమేలిముస్తులింకెంత కలదొ
సొలసియుఁ గడాని ప్పని యుపాలుతుమించు
నీతలిరుమేని చాయయింకెంత కలదొ॥

సీ॥ సొగసుగు బెక్కడునారి శుకవాణిఁ బికవాణి
నలయించు ముద్దుపల్కులమిటారి
బలువన్నె యలచామఁ బాన్ఁరికోకారి
వరవస్త్రనులఁ బోలెవజలు గామఁ
గులుకు ముస్తులబోటి చిలమి చునలయించు
బలుమించు నెమ్మి నివలపు జోటి
బొలుపు పుమిటా జుపడంతి వెలశేని వలజేని
జలిపేచిలుకవోలెఁ జెల గుని తిఁ

తే॥ గీ॥ జెలులు చేల్పంతి బెళుకుచూపుల పొలంతి
మురిపెము లదొంతిఁ జిన్నారి మురుని దంతి
జిగిబిగు వెలేవుఁ బ్రాయంపు నగలభామ
బాలముద్దిడ కేనింకఁ దాళఁ గలనె॥

(దమయంతి యొద్దకుఁ బోయి మూర్ఛాపనుంకించి తిరిగి)

ఆహా! నా కెంత బుద్ధిమాంద్యము! అవలరిభుఁడైన దేవేంద్రుఁడు వరియించి నను దూతఁగాఁ బంపి యున్నవాఁడు.

మ॥ ఆకటా దేవకిరీటకోటి తనపాదాబ్జ ములన్ బంభర
ప్రకటక్రీడఁ జెలంగ లోక విభుఁడై భాసిల్లు దేవేంద్రుఁ డ
త్యకలంకస్థితిఁ దా వరించి నను మాటాడంగఁ బంపంగ నే
నికల ప్రజ్ఞత మోహదృష్టుల సతిన్ వీక్షింపఁగాఁ జెల్లునే॥

దమ—(కదలుచున్నది).
నళ—ఆహా! లేవఁబోవుచున్నది. (ప్రక్కన నిలుచును).
దమ—నళసార్వభౌమా!
నళ—(ఆశ్చర్యమున) ఈతరుణి నన్నెట్లు గుఱుతించె? ఇంకను నాశరీరమున నదృశ్య ఘుటిక యుండ నెట్లు కనుఁగొన నగును? "నళసార్వభౌమా" యని నన్ను గలవరించుచున్నది కాఁబోలు అయ్యో! ఇంకెక్కడి నలుఁడు!
దమ—నీవు స్వయంవరమునకుఁ రాఁగలవో, రావో?
నళ—ఇంకెక్కడి స్వయంవరము! వచ్చిననేమి రాకున్ననేమి? రాకున్న నెంత ప్రయోజనమో వచ్చియు నంతయు ప్రయోజనము. వచ్చినందున నీ దూత్యసుఖ మొక్కటి లభించె.

(పునః ప్రవేశము : శీఘ్రగమనమున భారతి, నర్మద)

భార—మరల నేమి తెచ్చితివే? చెప్పనైనఁజెప్పక యిటకు నన్నిట్ల యీడుకొని వచ్చితివి?
నర్మ—ఇంకను దమయంతి నిద్రించుచున్నది. మేలుకొలుపుదునా?
భార—ఎంతయున్మాదమే నీకు? వృత్తాంతమైనఁ జెప్పవు. దమయంతి నేల మేలుకొల్పెదవు!
నర్మ—వచ్చియున్నాఁడు! వచ్చియున్నాఁడు!
భార—ఎవ్వఁడు?
నర్మ—నలుఁడు! నలుఁడు!
భార—ఎక్కడికి?
నర్మ—ఇక్కడికే.
భార—ఎట్లు తెలిసెను?
నర్మ—నేఁ జూచితిని.
నళ—(స్వ) తిరస్కరణీ! నీ ప్రభావ మేమయినఁ దక్కువాయెనా?
(ఇంకను ప్రక్కకొదుగును)
నర్మ—ఎట్లున్నాఁడు! ఎంత యందముగలవాఁడు!
భార—ఇంతవఱకుఁ బువ్వులేరుచుంటివే. నీ వట్లు పోయి కొన్ని క్షణములైనఁ గాలేదు నలురూపముఁ జూచితివి?
నర్మ—నలుని జూడలేదుగాని వాని సారథిని రథమును జూచితిని.
భార—(నవ్వి) వానినైన నెక్కడఁ జూచితివి?
నర్మ—అవిడిదియింటియొద్దఁ జూచినట్లు మనవార్తికులు చెప్పిరి.
భార—సరిపోయెను. ఆచెప్పినమాటకే నలుని యందమును వర్ణింపసాగితివా?
నర్మ—అదియు వారు చెప్పిన మాటయే.
భార—దమయంతి నేల మేలుకొలుప నెంచితివి?

నర్మ—ఈవృత్తాంతము చెప్పుటకే.

భార—మేలుకొనిన పిదప వచింపరాదో ? వస్త్రాల యిట్లేత్తుకొని వచ్చితివి ?

నర్మ—అటుకాదు. ఈ ముద్దుబాల కింతాయాసము కలిగించిన నలునియొద్దకునీవును నేనును బోయి వానిబుగ్గలు పులిమి యిక్కడికెత్తుకొని వచ్చుటకు దమయంతి యనుజ్ఞచేత నిన్ను దోడ్తెచ్చితిని.

నళ—(చిఱునవ్వు నవ్వును).

భార—నిక్కముగా నేనన్నట్లు నేడు నిన్ను భేతాళుఁడే పట్టియున్నాఁడు. నలుని కిఁ జేయ దలంచిన పనినీకే కాఁదగియున్నది. (అని బుగ్గలు పులుముచు నెత్తు కొనిపోవును)

దమ—(భయమున లేచి) (స్వ) అహో ! నాకేమి కలయా లేక నిక్కముగా నామనోవ ల్లభుఁజూచితినా !

నళ—(స్వ) మేలుకాంచె. ఇదేసమయము. (అని తలనున్నఘుటిక చేతంధరించి దమ యంతియొద్దకుఁబోయి) మానవతీమణీ !

దమ—(చీకాకుచెందును).

నళ—తిచ్చపడకుము.

దమ—మీరెవ్వరు ?

నళ—నేను దేవదూతను.

దమ—దుర్గరక్షణమున నెలసియున్న యీశుద్ధాంతమున కెట్లువచ్చితివి ?

నళ—దేవత లిచ్చిన యదృశ్యఘుటికా ప్రభావమున వచ్చితిని ?

దమ—ఎందుకై యిక్కడికి నీరాక ?

నళ—ఆ దేవతలగు నింద్రాగ్ని యమవరుణులు నీకీమందార కుసుమమాలఁ బంపియు న్నారు.

దమ—ఏటికి ?

అనుబంధము 10.

సీసమాలిక.

నళ— మందేభగామిని బృందారకులునిన్ను
వాంఛించి యిచటికివచ్చినారు
వారిలోనొక్కరి వరియించుటకునిన్ను
పంపొనర్పఁగ నన్ను బంపినారు

దమ— ఎందైనగలదె యీ మందెమేలములిల్ల
నరసతివరియింపసురలకగునె
యరుదయ్యెవారల తరుణులలోనెవ్వ
రినిబోలఁగల విచారింపఁడె

నళ— మందెమేలముగాదు మఱికల్ల గాదు బృం
దారకుల్నను మనసారఁగోరి
"యూశించెదము నీకటాక్షవైభవమబ్బు
భాగ్యా" యంచును ముట్టఁబల్కిరబల

దమ— అకటకటాయిట్టి దయాగడ మిూయుర్వి
వెలయునే యిదియెట్టివింతవారు
సకలజ్ఞులగుసురేనొకటియు నెఱుఁగని
దాసవారలకేను దగుదునొక్కొ

నళ— నీమాన వదియుంతు క్షమిమ్మనము మ్రాముచాన
యెంతటిభాగ్యమో యింతినీకు
సురనాథువర్ణింపఁ జరణదాసులుగాదె
సురలెల్ల నీకు భాసురలతాంగి

దమ— అనఘాత్మ యెట్టులాడినగాని సరివచ్చు
వారన్న మాత్రనే తారతమ్య
భంగిరోయాదింప కుష్టంగి వారివరింపఁ
గోరుదునే నేర నేరనుమ్మ

నళ— చంద్రబింబానన యింద్రునంతటివానిఁ
బరికింప కిట్లాడఁ బాడియగునె

దమ— ఇంద్రుఁడకాని మఱి చంద్రుఁడకాని సా
క్షాత్తు దాన మఱి త్రినేత్రుడాన

నళ— హీనముగాదిటులాడ నింద్రాగ్ని యమవరు
ణులస్వరరాజ్యమాక్రందించు
ఒకఁడుయజ్ఞాక్షి కుఁ డొకఁడుజీవవిభుం
డొకఁడు జీవనవిభుండునిదక ంటె

దమ— తే.గీ. వలఁదింద్రాగ్ని యమవరుణులనుతింప
మాకు వేంద్రుడు పరమతేజోనలుండు
వైరిసమవర్తి నాడు జీవనవిభుండు
గలఁడొకఁడతనిఁగాక యన్యులఁదలంప॥

నళ— అతివా! సర్వదిక్పాలురకు నాయకుఁడగువాఁడు ధరాధర భేదనచణ వజ్రాయుధధారియగువాఁడు—

దమ — అకటా! ఏ ప్రశంసమానవ్రతా! నేనేల దాఁపవలయు! నీకొకయర్థము చెప్పెదను గ్రహింపుము.

నిషధేశ్వర చక్రవర్తి నిషధ నలచక్రవర్తిం గాని యన్యుల వరింపఁజాలనని వారితో వచింపుము.

నల — (స్వ) ఏమి చేయుదునిఁక? [ప్ర] అలివేణీ! ఆ నలచక్రవర్తియే నిన్ను దేవతల వరింపుమన్న నేమి చేసెదవు?

దమ — అనుమానాస్పదమై చెప్పెదవు? తనకుఁ గాఁబట్టకున్న మానెఁగాక యితరుల వరింపుమనుట కతనికేమా వెఱ్ఱి?

నల — [స్వ] అహా! ఎంత చాఁచుదు? [ప్ర] అందుకుఁగాదు ఒకవేళ నతఁడు వచ్చి యటుచెప్పిన నేమనియెదవు.

దమ — మ॥ సురసందేశహరా యిదే నరసమా శుద్ధాంతకాంతాళితో

ధర నాదైవము గాఁగఁగొల్చు నలభూదారుఁడు నీవన్న యు

క్తిరలంగ్దోచినఁ గూపముల్గలుగవే యొక్కింత ద్రాడుండదే

గరళంబుల్ గలవయ్యె నేయకట ఖడ్గంబైనఁ జేఁజిక్కదే

తరఁగాత్మఘ్నయుఁడా? అంత పాపమతఁడేల యొడిగట్టికొనును?

నల — (స్వ) ఎంత కాఠిన్యము? (ప్రకాశము).

మ॥ అతివా దాఁపఁగనేల నిన్వలచి నీకత్యంతసంతాపదు

స్స్థితిం జేకూర్చి మీఱరాని సురసందేశంబున న్నేఁడు ని

న్నాతలం బెట్టఁగ నెంచిన మహా నిర్భాగ్యుఁడా పాపుఁడా

హిత దూరుఁడవివేకి యానలుఁడుఁ నేఁ డెన్నుము బింబాధరా!

దమ — (భయము నాశ్చర్యమును లజ్జయు నభినయించి) (స్వ) అహా! నేనూహించినట్లే యయినది. ఈ పటమునందలి రూపమే జాడియుండియుఁ జక్కఁగ గుర్తింపలేనైతినే! (అని పలికి నివ్వెఱపడుచుండును).

నల — తరుణీ! ఈ దేవకార్యమునకుఁ దుదకు నాకేమి ప్రత్యుత్తరమిచ్చెదవు!

(లోపల ధ్వని "నర్మదా! ఎంతసేపు" అని) సఖులం బిలుచుచున్నట్లున్నది. నేనిఁకఁబోవలెఁగాక నేనేమి చేయుదు? ఈ దమయంతి యిచ్చిన ప్రత్యుత్తరమే దేవ విభులకుఁ దెలియఁజేయుదుఁగాక—(నిష్క్రమించును).

పంచమరంగము-స్వయంవరగృహము.

ప్రవేశము : (ఉచితాసనములపై) భీమరాజు, మంత్రి, నలుఁడు, వార్ష్ణేయుఁడు, ఇంద్రుఁడు, అగ్ని, యముఁడు, వరుణుఁడు, (నలువురు నలరూపమున) శూరమాలి, జయసేనుఁడు, పుష్కరుఁడు, దేవలుఁడు, ప్రతివింధ్యుఁడు, సుదేవుఁడు.

భీమ — మంత్రీ! రాజులందఱు వచ్చియున్నారుగదా? ఇఁక నాలస్యమేల?

మంత్రి—స్వయంవర సన్నాహములన్నియు సిద్ధములైనవి.
సుదేవ—వచ్చినరాజుల లెల్ల దమయంతి కెఱింగించుట కెవ్వరేర్పడియున్నారు ?
మంత్రి—దమయంతి చెలికత్తియ యగు భారతి యాకార్యమున కేర్పడియె. ఇదిగో దమనుఁడును, దమయంతియు భారతియు వచ్చిరి

[ప్రవేశము. దమయంతి, దమనుడు, భారతి.]

సుదేవ—సుమంగలీరియం వధూరిమాగ్ంసమేవపశ్యతాం................
భీమ—(లేచి దమయంతిదగ్గఱకుఁబోవును)

ఉ॥ నారతనంపు బొమ్మ లలనామణి నాదమయంతి రావె—
(కౌఁగిలించి శిరమునుమూర్కొని)
భారమెఱుఁ క్షీర్వ. నీధరణిపాలురలో మది మెచ్చినట్టివా
భూరమణు న్వరించి తగఁబుట్టిన యింటికి మెట్టినింటికిన్
భూరియశంబు చేకుఱఁగఁ బూజ్యసతీమహిమంబుఁ బెంపవే॥

అనుబంధము 11.

దమయంతీ! ఈ రాజులందఱిని వేర్వేఱుగా నీ భారతి వర్ణింపఁగ విని యిచ్చ వచ్చిన వారి వరించి యీకుసుమమాల కంఠసీమ నునుపుము. (మాలయిచ్చును) దమనా! దమయంతితోఁ బూజ లొనరింపించితివా ?

దమ—అయినది.
సుదేవ—లగ్నముహూర్తమాసన్నమయ్యె ఇంకేటికిఁ దడవు ?
భారతి—(దమయంతిఁ జెట్టపట్టుకొని)

అనుబంధము 12.

కం॥ ఇవ్వని యిడె వర్ణించెద
నివ్వసుధేశ్వరుల నీకు నిష్టం బెవఁడో
యవ్విభుని కంఠసీమకు
బువ్వులహారంబునెత్తి పొలుపుగ నిడుమా ॥

మందతికిరమ్ము. ఇదే యాధరాధిపుఁడాడును.

అనుబంధము 12 ఏ.

ఉత్సాహవృత్తము.

మానసీయ భూపవంద్య మాళవాధినాథునిన్
శ్రీనిలాంతు నవఘుని జయసేను నిందుఁ గంటివే
యీనరేశమౌళిఁ గోరితేని రాజవంద్యవై
జానుమీఱ సుఖమునొంది సంతసిలుదు మానినీ ॥

దమ—(అష్టావధానమున కొక్కటి యారంభించును).

భారతి—అయిన సిందురమ్ము.

అనుబంధము 12 బి.

భుజంగప్రయాత వృత్తము.

అమందప్రభు న్గుంతలాధీశుఁ డిష్టా
రమాలిం గనుంగొంచు రాజాననా యీ
క్షమాధీశమౌళిం దగం గోరితేనిఁ
బ్రమోదంబు సత్కీర్తిభాగ్యంబుఁ గల్గుఁ ॥

దమ—(పూరకుండును)

భారతి—అయిన నిటురమ్ము.

అనుబంధము 12 సి.

మానినీవృత్తము.

సారసలోచన సింధుధరాధిపు శౌర్యదయానచరిత్రుఁ జగ
ద్వీరుని ధీరవిచారుని నీ వతివిందక మారుఁ గనుంగొను మీ
చారుశరీరు వరింపఁగఁ గల్గెడు స్వారసుఖంబులు దాగవిఁ
మారుతవేగతురంగము లబ్బెడు మత్తగజంబుల సంపదలున్ ॥

దమ—(ముందువైపునఁ జూచును).

భారతి—ఇతరుఁడేఁ జూపుము ?

అనుబంధము 12 డి:

పృథ్వీవృత్తము.

కరీంద్రనిభగామినీ కనుమితండు కందర్పసుం
దరుండు విదిశాపురీధవుఁడు భూరిసారుండు పు
ష్కరుండు ప్రసిద్ధుఁడౌ జగతినోపి నీవిభుఁ
వరించిన సమస్తసంపదలఁ బొల్తువబ్జాననా ॥

దమ—మౌనముఖము పెట్టును.

భారతి—అయిన సిరాజపురం జూతుము. (అని యింద్రమునిఁజూపి)

అ ను బ ం ధ ము 12యి

మత్తకోకిల

విక్రమక్రమచక్రబాంధవు వీరసేనకుమారు ని
ర్వక్రసత్యయశోవిరాజితుఁ బాలితాఖిలధారుణీ
చక్రు నాశ్రితపారిజాతుని జారురూపజితాంగజు
శక్రసన్నిభు నిప్పుడీనలచక్రవర్తిని జూచితే॥

దమ—(అజ్జచే పెండ్లిగఁ బూలహారము సేతుచున్నది)
భారతి—(దమయంతి యొత్తినహారము నట్టే తనచేతనిలిపి)

అ ను బ ం ద ము 12 ఎఫ్

తరల. అతివతాళుమితండు కాఁడతఁడు అతఁడుగా మతికాఁడితం
డు-ఇతఁడుకాడతఁడు-అతడుండునో యీతఁడో పరికింప న
ద్భుతముసంధిలె నేవుస న్నలభూమిపాలవరేణ్యునా
కృతులనుండఁగ నెవ్వరివ్వరియింతుపింకఁ దలోదరీ

దమ—(స్వ) ఇది దిక్పాలుర మాయకాని యితరముకాదు. (ప్ర) దిక్పాలవరులారా!
ఇంద్రాగ్ని యమవరుణులారా! మీరిటు విగ్రహము నేర్ప నేమెంతటి దానను ?

తే॥ గీ॥ అర్తనై మ్రొక్కి వేఁడెదనధికభక్తి
నలఘుకరుణ నాప్రార్థనమాదరించి
రాజసురభూజు మా నళరాజుఁ జూపి
నన్ను రక్షింపుఁడో సురనాథులార ॥

వరుణుఁడు—(శేచి)

ఉ॥ నాకనివాసులై తనరి నవ్వుమహామహిమాప్తు తాంచితా
నేకవిలాసము ల్వేలయ నింపువహింపుచుఁ గామచారులై
ప్రాకటధర్మరీతి బహుభంగుల లోకములెల్లఁ బ్రోచునో
శ్రీకరులార భవ్యసుర శేఖరులార యనుగ్రహింపరే

ఇంద్ర—(శేచి) కం॥ ఈవిధము మీకుఁదగునే
పావనదిగధీశులార పరికించి యిఁకన్

మీవిగ్రహములఁ జాలిచి
యీవనిత న్నాకుఁగూర్పు'డే బ్రాహ్మంతుర్ ॥

అగ్ని—(లేచి) క॥ నలుఁడను నేఁౌండుండఁగ
సులభత నను మఱఁగువఱచి సురవరులారా
బలువింతలాడ నేటికి
లలివేఁడెదఁ గూర్పరాదె లలన న్ననన్ ॥

యమ—(లేచి) క॥ ఇదిమంచివినోదముగా
నొదవె న్నిక్కంపునలుని కూరక సాకుం
గదిరించిరి సురనాథులు
మృదుపదనుఁ డెచ్చితనమునేమునవలయున్ ॥

వర్ణుడు—(లేచి) క॥ "ఏనళుఁడ నేనళుఁడ" యని
యీనిర్జరవక్షులుతామె యిటు వాదులిడన్
నానళత యెవ్వఁడొప్పాం
బూని యెవరిత్రోడ నింత మొఱయిడు వాఁడన్ ॥

దమయంతి—(ఆశ్చర్యమునభినయించి) ఏమీవేదుక ?
దమ—ఆయ్యో ? ఇంక నే నేమి చేయుదును. ఈ కొంౌలఁరకు నాపైఁ గరుణగలుగదా యె. ధూర్త పరీక్ష చేయుటకుగిరి వాణింకెవ్వారు శరణము. నేననవరతము పూజించుచుండిన బ్రాహ్మి సరస్వతియె దిక్కు. హా! వాణీ! కమలాసనమనోహారిణీ! రక్షింపుము,

అనుభందము 13

శా॥ వీణాంకోపమ గారవిగ్రహకళా పేశాళసంతృప్తగీ
ర్వాణీ వేదరహస్య పుస్తకమణీ రమ్యప్రభావల్లకీ
పాణీ భక్తసుధీప్రదాయిని సితాబ్జాత ప్రవీణాంచితా
వాణీ కంజజురాణి నన్నుఁగరుణన్ బాలింపు భాషాసతీ ॥

సరస్వతీ! నీను నిన్నెల్లప్పుడు నమ్మి భజించుదాన ననుట నిజమయ్యెనా, నలుఁడే నా జీవితేశుఁడని నిశ్చయమానసమున నుండుట నిజమయ్యెనా. నామనో బాధఁ దెలుపలంచి నాకుంగూర్పుము. అటులని సియమున నేత్రాణాపఠిత వెంటనర్చి యతఁడుపలం—

ఇంద్ర — (నలునిబట్టి కుండలికిఁ దెచ్చి)

మ॥ ఇదెనీమెచ్చిన సార్వభౌముఁడు నలుండీతండెనూ సోదరీ

అగ్ని — కదురా నీవగు శుద్ధమానసము మాకున్ మెప్పొనర్పించెఁగా

యమ — మదిరంజిల్లఁగఁ బెడ్లిం జూడుమిఁక భామా నీ మనోనాథునిన్

వరుణ — త్రిదశాధీశుల మే మొనర్చెదము నాందీవాదసందోహముల్

దమ — (దేవతలకు నమస్కరించి నలునిచేతఁ బూలహారము వేయును).

సుదే — దేవీం వాచ భాజనయుం తే జేనా ॥......................................

అనుబంధము 14

దేవలుఁడు — (పుష్కరునిచెవిలో నేదో చెప్పును.)

పుష్కరుఁడు — ఇప్పుడుపలదు. గుంటెము తడయుము. ఈ దేవనాథులు పోవనిమ్ము.

(యవనిక దిగజారును.)



చిత్రనళీయ నాటకము

ద్వితీయాంకము - ప్రథమరంగము

బయలుస్థలము.

[ప్రవేశము: కామదేవుఁడు]

కామదేవుఁడు —

సీ॥ అవ్వరతానంద ధనలాలనానేక
నరవారసిద్ధాంజనంబు చెలువ
మోహనస్పృహామయ మూర్ఛితజనబృంద
సురుచిరసంజీవకరణి తరుణి
స్వర్గప్రమోద వాంఛాభూతసంచయో
చ్చాటనమంత్రరాజంబు లలన
యైహికసుఖపయః ప్రాప్తికాపీన
మానితద్ధరధేను వబల

ఆ॥ వె॥ ఇష్టవాంఛితములు నిచ్చు కామినులుండ
వేదమేల శాస్త్రవాదమేల
యురుతపంబులేల గురుఁడేల హరుఁడేల
పూజలేల వట్టిపూజలేల ॥

అనుబంధము 15

బళిరే! లోక సమూహమునంతయు స్వాధీనమందుంచుకొని బొమ్మలాటవలె నాడించుచున్నాఁడు నాకంటె నితరుఁడెవఁడు? ఋషిజనమానసమునందలి ధైర్యసాలము నగలించు ధీరంగగుండుగదా నాకుసుమబాణము? నా సాక్షాత్కారము గలిగినా. వైరాగ్యమహిమమూనిన యొట్టియోగులును గాముకులు గాకుందురా? లోకమోహనమనోహరాపాంగ కామినీనిస్తుల స్తనయుగళ మధ్యసింహాసనమునఁ బట్టాభిషిక్తుఁడనై యున్న నన్ను—కామదేవుని—జూచి "దాసోఽహ" మనని ధీరుఁడెవఁడు? ఇంత తెలియక కలిరాజు తనపరివారములో మొదటివానిఁగాన స్మరించుచున్నాఁడా? (ప్రక్కన నిలుచును).

[ప్రవేశము : క్రోధదేవుఁడు]

అనుబంధము 16.

క్రోధ— మహాస్రగ్ధర.

ప్రధనోద్యచ్చాపలభ్రాన్త్వత్ప్రిచుతతరమహాభంగు ప్రౌఢబాహా
మధువిద్విష్టారిబాణామఖహరహుతభుగ్జ్వాలమవ్యఘాలాంబరాభ
ప్రదరోద్యద్ధర్మగర్వోద్ధతయమదమహాధ్వస్తధాత్ర్యుత్తమాంగా
బధిరీభూతాష్టకాష్ఠాభయదఘమఘమాభ్యాసఢక్కావిలాసా ॥

అహా! నిర్ఘోషభీషణమై యాక్రోశకఠోరమై కూక్షేక్షణతీక్ష్ణమైన నాముఖము వీక్షించిన మాత్రమున భీతిఁజెందని ప్రాణియెవఁడు! భృకుటి పదఘట్టన నిష్ఠురదంతఘర్షణ దీర్ఘాట్టహాసవక్రభ్రూభంగ ఘోరమైన నాయాకారమెవ్వరికి భయంకరముగాదు? భువనంబుల క్షణమాత్రమున నిర్జింతునని కామదేవుని యభిమానము. నేనుండఁగ నన్న వాఁడేమి చేయఁగలఁడు? నాప్రపంచమే యుండదని యెంచు మోహమునంతయు సహితము ప్రణయారాధనావలోకమైతే నేనుఁడఁగ నేకబాణమడగించుచును. ప్రళయకాల మధ్యందిన మార్తాండతీవ్రాతపముతోఁ గూడిన దావదహనజ్వాలలవలె మండిపడుచుండు నాకింక నితరస్థలములు దుర్గమములా? కలిరాజుసకల మనంబంతయు నిండియుండెడు ధీరుఁడీ క్రోధదేవుఁడే కదా?

(ప్రక్కన నిలుచును)

[ప్రవేశము: లోభదేవుఁడు ధనముమూటఁజేఁబట్టి.]

లోభ— అనుబంధము 17.

క॥ ఈధనమే యీధనమే
యీధనమే ముక్తియు ముక్తియు నీధనమే సుండీ
సాధన మిహపరములకున్
గాథల నితరమ్ముల నమ్మఁగాఁ దగ దెన్నఁడున్ ॥

క॥ మర్మజ్ఞులొకకొంద రిలన్
ధర్మాత్మత వీఁగెదరు వారల దు
ష్కర్మము గద ధననాశము
ధర్మమ్మనను మోక్షమొందఁ దనకు నెచెప్పుఁడీ ॥

క॥ జోగులు ధనికుల దూరుచుఁ
ద్యాగము లేదనుచు మరీర్ష్యఁ గనదుర్విధిహా
ద్రోగము నెఱుఁగఁజాలరు
త్యాగికి యాచకునకుఁ దు ధనము నిలుచునే ॥

క॥ నిద్రకు సెలవీవలయున్
భద్రముగాఁ బాతిపెట్టవలయును ధనమున్
సద్రుఁడు వేఁడిననైనన్
క్షుద్రము దానంబొనర్చు జోలియదేలా ॥

అయ్యో ! ధనము ! ధనము ! ధనమే ప్రాణము ! ప్రాణమే ధనము ! ప్రాణముపో యినను ధనము పోవచ్చునా ? ఈ జనులెంత యవివేకులు ! మంచి మంచి పిండి వంటలఁట ! మృష్టాన్నభోజనమఁట ! శేసిపభోజనములే యుండునా ? ఇంకి జరీ తారు దోవతులఁట ! పట్టుదుకూలములఁట ! ఎటికో ? అవి గాలికెగిరిపోవా ? అగ్ని తగిలినఁ గాలవా ?

క॥ "అంగీలు పచ్చడంబులు
సంగతిగా శాలుజోళ్ళు సరిగంచు మేల్
రంగుల చుప్పటులన్నియు
గొంగడి సరిపోలవన్న గువ్వలచెన్నా ॥"

అనుమాట యబద్ధమా ? పొట్టకు బట్టకు బెట్టినధన మెట్లువచ్చును ? వడ్డియెట్లువచ్చును ? వడ్డి ప్రాణమునకుఁ బ్రాణమే. (దూరమునఁజూచి) అహా ! ఎవరో వొంగ

లు వచ్చునట్లున్నది. ఊఁ—హూఁ— పాతాళమువఱకు గుంతచేసియయినఁ బూడ్చివఁగాని యితరులకీ సమునిత్తునా? ఎవరు లేరే ఊరక భయపడితిని. నిద్రలేమి నాకు కండ్లు చెడి యిట్లు కనుపించుచున్నది. ఎప్పటికిని బగలేయుండనివ్వక రాత్రియని యొకదాని సృజించిన బ్రహ్మకెంత యెంతకొవ్వినను దీఱునుగదా? అదిగో నీరవ్వరో యాచకులు వచ్చుచున్నట్లున్నది. ఇంకఁ బయిగత్తిపోయెదను,
(ప్రక్కకుఁబోవుగాన్నను)

[ప్రవేశము. కలి (అలంకృతుఁడై)]

రాజహంస వృత్తము.

కలి— ‡ అత్యుద్రకాక్షేయకాక్షీణ హాక్షేక్షు
శాక్యత్యతన్గ్రారికృత్యజ్ఞనానీకముల్
బ్రహ్మాంతిదీర్పంగ రుద్రుండొకో వీర
భద్రుండొకో యంచు నన్నెందు వీక్షింపరే ||
శక్రోభఁగల్గింప శ్రీకాంతుఁడుం భార
తీకాంతుఁడుం భార్వతీకాంతుఁడున్ సైతు నే
పక్షిశ్రేష్ఠముల్ జూప జంభాఁరియేశుష్క.
దంష్ట్రోళియై మత్తకుంభీంద్రుఁడై పాఱడే ||

ఔరా! దైవమనఁగ నాకంటె వేఱుదైవమా? లోకసమూహము నావలె శాసించు వాఁడెవఁడు? బ్రహ్మజగమును సృష్టిచేయునఁట? నాముఖ్యమంత్రులు కామ మోహములు లేకున్న వానిచే నేమగును? ఇంక నీశ్వరుఁడు సంహరించునఁట! క్రోధమాత్సర్యములనెడు మావారు లేకయున్నప్పుడుగదా వానిపని తెలియవచ్చును. విష్ణువు స్థితికర్తయఁట! మదలోభములు నాసచివులు లేకున్న వానిస్థితి యెం తనవకు? బుద్ధిలేనిజనులు నన్నుగాదని వారినగ్గింతురు. నేనొకచోట నుండు వాఁడఁగాను అయినను నాముఖ్యస్థలములనేమనను. ఎక్కడనెక్కడ స్త్రీజన మాగముననో యక్కడఁ గామమోహములనెడు నామిత్రులతోఁ దలయూఁచు కొనుచుందును. ఎగదెందముజూదమాడెదరో యందు లోభమాత్సర్యములను నా ప్రియులతోఁ బ్రత్యక్షము గానుందును. ఎచటనెచట సురాపానములుండునో యచట మదక్రోధములనెడు నాప్రియులతోఁ జాంగవమాడుచుందును. నేను లోకమేలుకొలుపున దేవపూజలు, దానధర్మములు. భక్త్యాచారములు వనుగుచ్ఛ

‡ పంచవింశతిచ్ఛందమునఁ బుట్టినది 8 తగణములు, 13—టింట యతి.

భూలోకములుండునా ! ఇంకను నిజనలకు యోగమార్గము, ధర్మవృత్తము, తపోనిష్ఠయు వలయునఁట ! యోగమార్గమునకు మాకామదేవుని బంపినఁజాలు. ధర్మవృత్తమునకు మాలోభదేవుఁడే వైరము. తపోనిష్ఠకు మాక్రోధదేవుఁడే సాక్షి. (కామక్రోధలోభులు ముందఱికివచ్చి) జగన్మండల చండశాసనోద్దండా ! కలి మహారాజా ! నమస్కారములు.

కలి—ఆహా ! కామక్రోధలోభదేవులారా ! కల్యాణమగుఁగాక భూలోకమున నిప్పడు జరుగఁగల దమయంతీ స్వయంవరమునకుఁ బోవుచు మిము వెంట రాఁజెప్పితి.

(లోపల ధ్వని)

కామ—ఎక్కడిదియీధ్వని ? (పైకంకజూచి) ఇది విమానధ్వని ఓహో ! దేవేంద్రుఁడు మొదలగు వారెక్కడికో పోవుచున్నారు.

కలి—(చూచి) దిక్పాలకులారా ! మీకుఁగుశలమా ?

[ప్రవేశము : దిక్పాలురుఁడు] .

దిక్పాల—కలిరాజ ! మీకుం గుశలమా.

కలి—ఇట్టిపరిహాసములాడఁగా నాకుశలమునకేమి తక్కువ ? మీరెక్కడికిఁబోవుదురు,

దిక్పాల—నీప్రయాణ మెక్కడికి ?

కలి—విదర్భపురికి

దిక్పాల—ఏటికి ?

కలి—ఇప్పుడక్కడ దమయంతీస్వయంవరము జరుగుచున్నదఁట. సేవింపఁబోయెదను.

దిక్పాల—హా—హా—హా—హా

కలి—ఏల యిట్లు నవ్వెదవు ?

దిక్పాల—మేము పోయియుండి మాకైనది. ఇంక నీవు కాని త్రిప్పఁజాలవు.

కలి—మీ కేమనది ?

దిక్పాల—అంత దేవేంద్రుఁడున్నాఁడు. రహస్య మొకనినంతరముఁ జెప్పఁగలఁడు.

(కలితో నిష్క్రమించును)

కామ—క్రోధలోభదేవులారా ! చూచితిరా నా సామర్థ్యము ? మనరాజు నయితము దమయంతి పై—ఆఁ—

క్రోధ—నీ ప్రతిష్ఠయేమి ? అదమయంతి మన రాజునకుఁ జిక్కకపోవని_ఆప్పుడు నేను—ఊఁ—

కామ—ఛిక్కీ నీ చిక్కీ కంటెను నేనుండఁజాలయుఁగాక నీవేమి చేయఁగలవు? ఇది ప
నికిరాని పౌరుష ప్రయము

లోభ—అయ్యో! అయ్యో! కామక్రోధదేవులారా! వ్యయమన్న మాట నా చెవిని వేసెదరే.

కామ—లోభదేవా! మాటలవ్యయమన్న నీవేమిపోయెను? అందుకు నవి మా మాటలు.

లోభ—మాటలవ్యయమో మాటలవ్యయమా? శివశివ! వ్యయమెన్నట్టు రమి కపటికి? ఊఁహూఁ——ఇతరులు వ్యయము చేయుట నేఁజూచి యోర్చి ప్రాణములఁ బట్టఁగలనా?

[పునః ప్రవేశము : కలి (ఆగ్రహమున)]

కలి—కామలోభదేవులారా! మీకు నెలవిచ్చియున్నాఁడ క్రోధమా? నీవు నావెను వెంట వచ్చుట కాయితమైరమ్ము. నేనొకపనిఁ గల్పించుకొంటిని.

క్రోధ—భాగ్యము. (అని మిగిలినవారిఁజూచి మీసములదువ్వుచుఁ గామలోభులతో విశ్రమించును.)

కలి—ఆహా! ఈదేవేంద్రాదు లెంతటిమూర్ఖులురా! దేవలోకమునుండి తామభిలాషమున వచ్చి వరించిన కాంత యొండొరుని వరించినది చూచి సిగ్గుపైగుడ్డవేసికొని వెనుకకువచ్చినారే! వీరికింతేఁ బుద్ధులుకేమేలు. స్వయంవరముయినపిదప నలునితో యుద్ధమాడెనఁట ఓడిపోయెనఁట. ఓడిననేమి? జయాపజయము లొకరిస్వాధీనములా? ఈపిచ్చిదేవతలు తాము హారతిచేయించుకొన్నది చాలక నలునికి వరములిచ్చి వచ్చిరఁట. కాని! ఆ నలుఁడింక బ్రదుకఁడు! వీరివరములు నాకెట్లడ్డము వచ్చునో చూచెదను.

ద్విపద.

నామప్రయత్నంబు నవ్విరి కాదె • యీదేవతలకింత యొగతాళితగున
కాని యానీయుంకఁ గడఁగియానలుని • నేనెటుచేయుట నే మెఱుంగుదురు
పుష్కరునాతని కింత జావరమె • తాన్నైదుఁ బోయెడు ధరణిపైనింత
శోకింపఁ జేఁగోరు సతి నిద్దాఁగొనియె • నింక నా క్రోధాగ్ని కింధనంబయ్యె
వాని రాజ్యముఁ బాపి పరిణతిఁ జూపి • కానలకంపించి కడగడ్డముంచి
కామినీమణిఁ బాపి కడకేఁగఁజేసి • భీమరూపముగట్టి పేరుపోఁగొట్టి
హీనసేవకుఁ బెట్టి యొఱుకపోఁదట్టి • దీనునిగావించి ధృతిఁ బోనడంచి
కడిమిఁ జూలించి దుఃఖములఁ సోలించి • యుడికించి యడఁగింపకున్న నేఁ గలినె

విప్ర, నలుడు నా కెట్టి ప్రకారము జేసినాఁడు ? (యోచించి) ఇందున కేమి వచ్చెను ? ఇట్టి యుక్తాకారణకలహము లెన్ని నాకు లేవు ? దేవేంద్రునిగాదని దమయంతిఁ బెండ్లి యాడిన కారణమే నాకుఁజాలదా ? ఎట్లును దేవేంద్రునితోఁ బంతములు పలికి తిని. ఇఁకఁదప్పను. వానికిఁ బుష్కరుఁడను జ్ఞాతి యొకఁడున్నాఁడు. వాని యొద్ద దేవలుఁడను నాకుఁదగిన బ్రాహ్మణుఁడొకఁడున్నాఁడు. ఇఁకఁ గార్యసాధనమునకు యోజనయేల ? (నిష్క్రమించును).

ద్వితీయరంగము_నిషధపురివీథి.

[ప్రవేశము : జాంఘికుఁ డొకఁడు]

జాంఘి— ఇదిగో జనులారా ! చెప్పలేదనేరు ! వినలేదనెదరు ! ఈదినము నలచక్రవర్తి కుమారుఁడైన యింద్రసేనుని పదవసంవత్సరము నిండిన పుట్టినదినము ఈచక్రవర్తి పట్టాభిషేకమును, వివాహమును నయిన దినములును నేఁడే. మొన్న మనరాజునకు వచ్చినదుస్స్వప్నదోషము హరించు కొఱకుఁ బెద్దలుచెప్పి నరీతిగా తిలదానములిచ్చుటకు నేఁడే యేర్పాటుచేయఁబడినది. బ్రాహ్మణోత్తములకు గోదాన, భూదాన, హిరణ్యదానాదు లనేకము లివ్వఁబడును. పురజనులందఱు నుత్సవము జరుపవలెను. ఈతీరున సార్వభౌముని యాజ్ఞయయి యున్నది సుండీ! (చాటి నిష్క్రమించును)

తృతీయరంగము-నిషధపురరాజోద్యానము.

[ప్రవేశము : నలుఁడు, దమయంతి.]

వృషభగతిరగడ.

నల— కాంతకాంతలతాంతములు వనిఁగాంచఁగాంచ వహించెమించఁగ
దమ— వంతవంతవసంతుఁడలరఁగ నంద మొందవె మదిఁదలంచఁగ
నల— నారనారదవేణియిప్పు డుద్యానయానమునించె మోదము
దమ— కోరఁగోరలభించెఁగాదిక్ కొంచెమొంచఁగనీవినోదము
నల— బాలనీలతమాలచయవిశాలభంగిమించి చెలంగె మెచ్చఁగ
దమ— రేలనీలలితావనీజము లేకచీఁకటిఁ జేయునెచ్చఁగ
నల— నారికేళరసాలభూజము నవ్యభవ్యరుచిం జెలంగెడుఁ
దమ— గోరుచారుఫలంబులీతరు కులనుబలముగ మనకొసంగెడు

నళ—హాళిబాలిక యింకుసలిల విహారమారయనింపొనర్పదె
దమ—చాలమేలగునిందునీజల జాతజాతము సొంపుగూర్పదె
నళ—నెలఁతయలఁతఁగలంగఁగానివి నీక రాకలనంబుమించదె
దమ—యలసిసొలసినజాడనిదె రాయంచమించుగసంచరించదె
నళ—చాన యానమునంచలకు నొజ్జజాణ రాణను నేర్పుమింతట
దమ—బీనగానము చేసె నీపికబృందమందము వెలయనంతటఁ
నళ—గావునీనరవాణి కేకలకంత కంఠరవంబులీడఁగఁ .
దమ—బోవుతావుల కెల్ల వేఱు పోకకోకము లలరెజోడుగఁ
నళ—జాలలీలలనీకుచంబుల చంద మొందఁగనివియుఁగోరవె
దమ—చాలుఁబ్రాలును జెల్ల నెల్లెడ సరసపరసములాడ నేరవె.

నళ—అలివేణీ! రమ్యమగు నీలతాభవనమునందింత విశ్రమించి పిదప నీకమలాకరమున విహార మొనర్తము, నీవలసినట్లులున్నావు.

దమ—అహా! ఇట్లనే కానిమ్ము. (కూర్చుండును.)

నళ—(కూరుచుండి) మంజుచరిత మనోహారిణీ! విన్న మఱియునాకలలోఁ గలిరాజట వికారవిగ్రహుఁడువచ్చి నన్ను రాజ్యభ్రష్టుని జేసెదనని బెదరించెను. ఈ పదిదినములనుండి యిట్టి దుస్స్వప్నములే వచ్చుచున్నవిగదా ?

దమ—నాకు నట్లే వచ్చుచున్నవి. అయిన మనమెవ్వరికే మపకార మొనర్చినారము ?

నళ—కాంతామణీ! ఒకవేళ నేను రాజ్యభ్రష్టుఁడనైన నీవెందుఁ బోయెదవు ?

దమ—అయ్యో ! ఈమాట లేటికి !

నళ—ఒకవేళ నట్లయిన నెట్లని యడిగితిని.

దమ—ఉ॥ ఆడెద వేల భీషణము లాకులభావముతోడ నాథ యే
కీడును నేలకల్గుఁ బరికింపఁగ నెవ్వరి నెగ్గులాడ వే
పాడియువీడ వింతకును బ్రాప్తముదప్పునె యెందు నాకునీ
తోడిదెలోకమై వెలయఁ దొందర పాటు వహింప నేటికిన్॥

నళ—మ॥ పరితాపంబాదవ్యర్తంబెఱుఁగఁదీవ్రభ్రాంతి నిట్లాడెద
న్నరసీజేక్షణనించె నీపలుకు లానందంబు నాకింకదె
వ్వరవు లల్గిన గల్గనిమ్ము సుఖమింపంగాంత నింతేని దు
స్తరదుఃఖంబుల నప్పుడైవడఁగద నీసాన్నిధ్యమింపారఁగన్॥

[ప్రవేశము : (దూరమున) వార్ష్ణేయుఁడు (ఇంద్రసేను నెత్తికొని)]

నల—(ముందటికివచ్చి) ఇంద్రసేనా! రమ్ము (ఎత్తికొని ముద్దాడి దమయంతియొద్దకుఁ దెచ్చి) దమయంతీ ! ఎట్టిసంకటము లెట్టియవక్లేశములున్నను బిడ్డలఁ జూచిన నట్టియన్నియు నంత మొందుఁగదా ! సంతతిలేనివారి బ్రదుకేటికి.

సీ॥ నానాసుఖవ్రాత నక్షత్రమితిని
దనయుఁడే కుముదబాంధవసముఁడు
సంసారనామక సరసిలోపలనాత్మ
జాతుఁడే ధర్మకంజాతనిభుఁడు
ఐహికామోద ముక్తాహారమునను గు
మారుఁడే పద్మరాగోరుపదక
మలఘుమనోదుఃఖ జలరాశి దరియింపఁ
బట్టియే మందము చూపట్టునావ

ఆ॥ వె॥ భవమహాంధకార భానుండు సూనుండు
వితత సర్వకాలహితుఁడు సుతుఁడు
విపదుదలయతాలవి తుండుపుత్త్రుండు
ఉభయకులపుపుడుకుఁదోడుకొడుకు॥

నల—(ముందటికివచ్చి) వార్ష్ణేయా ! నీవేటికివచ్చితివి.

వార్ష్ణే—మహారాజా ! ఆస్థానమునందు పుష్కరరాజువచ్చి కాచియున్నాడు.

నల—ఏపుష్కరరాజు !

వార్ష్ణే—దేవర పిన్నతండ్రి కొమారుఁడు.

నల—వార్ష్ణేయా ! ఇప్పుడ వచ్చెదనని వచింపుము.

వార్ష్ణే—(నిష్క్రమించును)

దమ—ప్రాణేశా ! ఇదేమియుండును ? నాస్వయంవరమునాఁడు నీతో యుద్ధమాడి రూడిపోయిన వాఁడు రావలయునన్న—అహో ! నాదక్షిణనేత్రమేటికో యిట్లదరుచున్నది ?

నల—దమయంతీ ! వాఁడు నాతమ్ముఁడుగదా ? వానికాతిథ్యమీవలయు నేఁబో యివచ్చెదను. (నిష్క్రమించును)

దమ—కేశవా ! ఇంక మన దౌర్భాగ్యమునకుఁబోయెమురమ్ము (నిష్క్రమించును)

తురీయరంగము-నలునియాస్థానము

[ప్రవేశము : పుష్కరుఁడు (ధ్వజముతో) దేవలుఁడు సేవకుడు.]

దేవ—సేవకా ! మీ రాజేమి రాఁడో ?

సేవ—అయ్యా ! ఇదిగో విచ్చేసెను

[ప్రవేశము : నలుఁడు.]

నళ—తమ్ముఁడా ! కుశలమా ? అహా ! ఎన్నిదినములకు నిన్ను జూడఁగంటిని. (అలింగనమొనర్చఁబోవ)

దేవ—(నడుమదూఱి) రాజా ! మేము వచ్చియుండు కార్యమున కీమంగళాలింగనము సరిపడదు.

నళ—శా॥ మోదంబారఁగ నాకనుంగయిన తమ్ముండిందు విచ్చేసె మ
ర్యాదస్సంగళభంగి మాకొదవు ప్రేమాలింగనక్రీడకు
న్నాదేవోత్తమ యడ్డమై నిలిచి యన్యాయంబేయుదే సోదరున్

దేవ—సోదర్యంబిపుడింపుగాదు మఱి నీతిజ్ఞాతిత్వమే మేలగున్।

నళ—సోదరా ! ఇదేమి దేవలుఁడిట్లనుచున్నాఁడు ?

పుష్క—దేవలుఁడెట్లన్ననేమి? నేను కార్యార్థినై వచ్చితి.

నళ—పుష్కరా! అదియేమి కార్యము ? ఈధ్వజమేమిటిది

దేవ—శా॥ నానాభంగులఁ బెంపుమైఁ గితవభూనాథావళీ ద్రవ్యసం
తానంబుల్ హరియించి వారియభిమానంబీడ్చునద్యూత వి
ద్యానైపుణ్యముఁజాటనెత్తిన ధ్వజోత్తంసంబుసుమ్మిద్ది

పుష్క— సీ
తో నుల్లాసము జూదమాడుమది నేఁదోతెంచితినో సోదరా...

నళ—చ॥ కలుషపథక్రమంబు గద గాదిలితమ్ముఁడ యీదురోదరం
బలవడనెందు దుర్వ్యసనమాటఁ ద్యజించెద రార్యులు—

దేవ— అంతయున్
దెలియును నీహితంపుటుపదేశము సూఁకొనరాము జూదమున్
వెలయఁగ నాడుదేని పదివేలహితంబులు మాకుముట్టెడున్

పుష్క— తే॥గీ॥ ఎనసియాడంగ భీతిగల్గిన "జితోస్మి"
యనుము మాకంత యేచాలు—

— నారసీవు
చెడుదువని బుద్ధిగఱపంగ నెడదభీతి
యడరెననియెంతె రమ్ము రమ్మాడరమ్ము ॥

(నిష్క్రమించుదురు)

పఞ్చమరంగము. నలునికొలువు ముందటిభాగము.

(ప్రవేశము: వార్ష్ణేయుఁడు).

వార్ష్ణే—ఆహా! ఎంతటి కాలమువచ్చెను! ఈ నలచక్రవర్తి కిట్టి మూర్ఖతదగునా ? ఆహా రాత్రములు విడువక జూదమాడి యోడుచున్నాఁడే.

అనుబంధము 19.

చ॥ అమలపునీమఁతాసి యభిమానతియమర్చిన యట్టిమాయజూ
దమున కుఁ జిక్కిక్రీడుతనుఁదాకొ నుటారయలేక ధారుణీ
రమణుఁడు మానసంబునఁ దిరంబగు నీసుజనించ మిత్రవా
క్యముల నుపేక్షచేసి యకటా తలపోయఁడెకష్టకాలముఁ॥

ఉ॥ పోలెఁ దురంగవారణ వసుప్రకరంబుల నోడెరాజ్యముఁ
గోలుపడెన్విభూషలను గోశధనంబునుసీగె నంతకుఁ ।
జాలమికిం గిరీటకవచంబుల నోటువడె స్సదలంపఁ డీ
లీల నొకింతయుఁ రిపుకులీమసవృత్తము మానసంబుననఁ ॥

దుర్మార్గుఁడగు దేవలుని యుపదేశమున నతిదుష్టుఁడగు నీ పుష్కరుఁడాడు మాయజూదమున నోడినకొలఁది రోషమెక్కువకాఁగా నెంతియోడినను మానకున్నాఁడే. ఈ ద్రోహిపుష్కరుండింక మారాజును రాజ్యమున నుండనిచ్చునా ! అతఁడు లేకున్న మాగతియేమి !. హా ! దైవమా ! (నిష్క్రమించును)

షష్ఠరంగము - ద్యూతగృహము

[ప్రవేశము : నలుఁడు (విగతభూషణుఁడై)]

పుష్కరుఁడు, దేవలుఁడు. (పాచికలుముందుంచుకొని)

దేవ—చ॥ భళిభళి పుష్కరేశ రిపుభంజనసార యశఃప్రకాశ నం
ధిల నభయంబు జూదమున నిన్నుజయించెడు వాఁడుండునే

(నలునివైపు చూచి)

తొలుతన యాడఁజాలనని తుండమువంచి వచించియున్న నీ
యలమట కల్గనేరదుగదా పరికింపఁగ నీకు నో నళా...

పుష్క—అన్నియు నాయెఁగదా ? ఇంక నొడ్డుటకేమైన నున్నదా ?

నళ—పుష్కరా ! ఇంక నేమున్నది ?

దేవ—రాజా ! హా ! ఏమిది? తెలివితప్పి „ రాజా" యని పిలుచుచున్నాను—నళా వుతేదియు నొడ్డవలెనన్న బదార్థము లేకయున్నదా ?

నళ—సామ్రాజ్యమంతయు నోడినది చాలక నా కవచకిరీటాదులను నోడితిన్నే ఇంకేమున్నది !

దేవ—కొంచెము ఆలోచించుకొనుము.

నళ—దేవలా ! ఏల నన్ను నొప్పించెదవు ?

దేవ—నేను చెప్పుదునా ?

నళ—ఏది ?

దేవ—ఉండలేదా సీ—దమయంతి !

నళ—(కోపముతో) ఓరి మాతృద్రోహీ ! దురాత్మా !

ఉ|| ఓరిమహోగ్రకల్మషుఁడ యోఁదురాత్ముఁడ యోరిద్రోహియో
రీబుజుమార్గ సద్గతివిహీనుఁడ యెంతటి మాటలాడితి
దారిఁదలంప నీదు వితథంబగు బ్రాహ్మణనామమొక్కటె
కారణమయ్యె నిన్ను గడికండలుగా నొనరింపకుంటకుఁ ॥

దేవ—ఉ|| చాలునుజాలు మాయమికఁజయ్యన నీదగునోరు మానుమీ
కూళతనంబు జూదమునఁ గోల్పడినంతటినుండి నీవు నీ
యాలును మాకు లెంకలగు టారయనే యర కాను గాని య
య్యాలరికై మదించి యిటులాడఁగ నీకును సిగ్గు గల్గదే ॥

స్వయంవరమునాఁడు మమ్మెట్లు పఱచితివో జ్ఞాపకమున్నదా ?

నళ—దుష్టాత్మా ! చండాలా ! నీకింత కావరమా ?

పుష్క—నళా ఇంకఁజాలు మూరకుండుము.

అనుబంధము 20.

కం|| రాజ్యము నంతయు నోడితి
విజ్యనిభుని నాదు సఖునిఁ గృతలక్షణునిం
బూజ్యుని దూషింపుచు నిటు
వ్యాజ్యములాడఁగ నీకుఁబాడియె కితవా ॥

మఱియును,

ఉ|| మాధతచేకుటి స్వైనుక ముందుదలంపక తొల్లి రాజ్యమా
లీథతఁదక్కెనంచు వెడలింపవె నన్ను బురంబుఁ నట్టి యా
రూథిఁజలంబుదీఱ ననిరుద్ధత నిన్ను బురంబుఁబాపు నీ
గాథముదంబుఁజెందునవకాశముగల్గుట యెంతభాగ్యమో ॥

దేవ—పుష్కరసార్వభౌమా! మనకు వీనితో నేమిమాటలు? నళా! నీవీ రాత్రియే పురము విడిచి పోవలె సుమా

పుష్క—అవును ఈ రాత్రియే పోవలయు.

నళ—పుష్కరా! పోయివచ్చెదను నేనెందునకును దుఃఖింపను.

తే॥ గీ॥ ప్రజల బిడ్డలఁబోలెఁ గాపాడుచుంటిఁ
దమ్ముఁడా యెట్లు ప్రోచెదో తనరవారి
పుష్క.— నీ యుపన్యాస మిఁకఁజాలు నీదుగతికి
సంతసింపుము ప్రజలపైఁ జింతయేల॥

దేవ—ఔరా! ఇంకను నీకుఁ బ్రజలఁ గాపాడు చింతయా? చాలునుపొమ్ము. పుష్కరచక్రవర్తి! కలిరాజు ననుగ్రహమున మనకు వచ్చిన యీరాజ్య మతని యాజ్ఞానుసారముగనే పాలింపుచు రావలయు. ఎప్పుడూ కాని ఖడ్గము చూపి ప్రజల నేలవలయుఁగాక తీపుమాటలు సరిపడవు. ఈ రాజనీతి నేనంతయుఁ జెప్పెద నగరునకుఁ బోదమురమ్ము. (నిష్క్రమింతురు)

సప్తమరంగము-నళాంతఃపురము.

దమ— [ప్రవేశము : దమయంతి]

సీ॥ కన్నఁడాయెనే నేఁడు తనుడాయు నెడరురా
ననఁడాయెనే జూద మ్మాడఁబిలువ
దాయాదుఁ డడరించు మాయా దురోదరం
బేయాదుకోనుభంగి యేలకలిగెఁ
గాదంచు నిటులాడ రాదంచు నిదిపాడి
గాదంచుఁ దొలఁగించు ఘనులులేరె
కితవారచితమహాద్భుత వాక్కుహలఁజిక్కి
హితవాక్యములఁ గొన్నఁడే విభుండు
తే॥ గీ॥ బేలుపడి పందెములనొడ్డి సోలుకొలఁది
నూలుకొని మఱిమఱియాడి సోలుగాని
డీలుపడఁ డింతయైనఁ గగ్గోలుగనఁడు
మేలుకొనఁ డీనువిడఁ డెట్టికాలమహిమొ॥

అనుబంధము. 21

[ప్రవేశము : వార్ష్ణేయుఁడు]

వార్ష్ణే—అమ్మా ! (అని దుఃఖించుచు) ఏమనివచింతును ? రాజ్యసర్వస్వమును రాజేంద్రుఁడోడెను. పుష్కరుఁడును దేవలుఁడును, మనరాజును సూర్యోదయములోపల నగరము విడిచి పొమ్మని చెప్పియున్నారు.

దమ—హా ! నాథా ! (మూర్ఛిల్లును)

[ప్రవేశము : నలుఁడు (దుఃఖమున)]

నల—దమయంతీ ! (అని సమీపించి) వార్ష్ణేయా ! అంతయుఁ జెప్పితివా ?

వార్ష్ణే—రాజేంద్రా ! చెప్పఁదగినదేమున్నది ?

నల—హా ! దైవమా ! దమయంతీ ! మనకు నేఁడీశ్వరుఁడు లేఁడుసుమా —

† ద్వి ప ద.

దమ—(లేచి) ప్రాణేశ మనకిట్టి భంగముకలిగె
క్షీణత చేకూరె దీని కేగతియో
నల— అక్కటకటయెంత లాపదలయ్యెఁ
బాక్కిసంకటములఁ బొందఁగవలసె
దమ— దాయాదుఁడడరి నీధనమెల్ల గెలువ
మాయజూదమటంచు మదిఁదోఁచలేదె
నల— చీఁకటిమూసె హెచ్చినబుద్ధిమాసె
నాకర్మగతియిట్లు నన్నిడ్చెఁదరుణి
దమ— మనవిధి యీభంగి మమ్మువంచింప
ననుకొన్న ఫలమేమి యనుభవించెదము
నల— విలసిల్లు రాజ్యంబు విడనయ్యెనాకు
నెలనాగనీవింక నెందుఁబోయెదవు
దమ— హానాథయిటుల నన్నడిగెద వేమి
నేనెందుఁబోయెద నినువిడనాడి
నల— పరరాష్ట్రములఁ బాధ పడఁజాలవకట
కరుణించి నీతండ్రికడకుఁబొమ్మబల

† ఇది బ్యాగురాగము ఆటతాళము గలయొక పాటగా రచింపఁబడినది ద్విపదలక్షణమునకు సరిపోవునందున ద్విపదగా నిందు వ్రాయఁబడినది

దమ — ప్రాణేశ నినుఁబాసి యెటుఁబోవఁగలనె
మానకపోదము మనమిద్దఱమును
నళ — నాఁడునీ పెండ్లి కున్నత రీతివచ్చి
నేఁడిట్లు వెతలిడినై నేను గాఁగలనె।
దమ — అట్టయినవలదు పాయక నిన్ను గూడి
యెట్టిచోటికినైన నే వచ్చుదాన
నళ — కలవాణి నీకడగండ్ల కేకోర్వ
వలదువలదు నాదుపలుకు గైకొనుము
దమ — భూపాల యీమాటపొసఁగనెయెందు
నీపాదములగూన నినుఁబాయఁజాల
నళ — వనజాక్షి నీవిట్లు పట్టుపట్టినను
మన చిన్నకొమరెంద్రు మనియుండువాఁడు
దమ — ఇంతటిపనికైన యేలచింతింపఁ
గాంతా సుతునిఁ దండ్రికడకుఁబంపెదను
నళ — పిడుగుఁ బోల్చినమాట వినవయ్యె నాకుఁ
గొడుకితరుల యిండ్లఁ గుంపఁగవలెనె
వార్ష్ణే — ఓ రాజరాజేంద్ర యోసార్వభౌమ
యీరీతిశోకించె దేమైనఫలమె
నళ — అలివేణిదమయంతి హాయింద్రసేన
నలఁగించె మిమ్ముఁనీనలుఁడెంతఖలుఁడొ
ఇంద్ర — ఏమయ్యెయిది యిట్టు లేలచున్నావు
నామీఁద నెట్టిచందము కోపమయ్యె
నళ — హా యింద్రసేన యహా సుకుమార
దాయాదుఁడనునీకుఁదగునయ్యెఁగాను
ఇంద్ర — అమ్మా యిదేల మాయయ్య యిట్లనియె
నిమ్మెయిఁబలుక నే నేమంటినమ్మ
దమ — మాయన్న యిటురార మారశరీర
మాయయ్య యనకింత మాయమ్మ యనకు

ఇంద్ర—(ఏడ్చును)

వార్ష్ణేయ— పసిబాలునిటు భయపడఁ జేయువారె
వెనఁజందమామను వీక్షింతురమ్మ

అనుబంధము 22

(ఇంద్రసేన నెత్తికొనిపోవును)

[ప్రవేశము: (దేవలుఁడు)].

దేవ—నళా! నీవింకను పురము విడువలేదా ?

దమ—(ప్రక్కకుఁబోవును).

నళ—అగ్రజన్మా ! రాజాంతఃపురానికిట్లు రాఁదగునా నీకు ?

దేవ—ఓకింకరుఁడ రాజనామమా ? అంతఃపురము పేరేయున్నదా !

నళ—భూసురా ! ఈనిష్ఠురోక్తులేల ?

దేవ—నీ కంతఃపురమన్నందుకు నవ్వువచ్చుచున్నది. పురమే లేదు, అంతఃపురమఁట

నళ—భూసురా ! ఈపరిహాసోక్తులేటికి ? నీవిం దేలవచ్చితివి ?

దేవ—ఏలవచ్చితినా ? నీవు తెలిసికొనఁజాలవా ? నిన్ను వెడలించుటకంటెఁ గార్యమేమి?

నళ—ఇదే తొలిజామున నే వెడలెదము శంకింపకపొమ్ము.

దేవ—పొమ్ము. నేను లోకవృత్తమెఱుఁగనివాఁడ ననుకొంటివా ? ఇందున్న పదార్థములన్నియు దొంగిలించుకొని పోవుటకా నన్నుబొమ్మనెదు ? నాకన్నుల యెదుటనే మీరు వెడలిపోవలయు

నళ—దేవలా ? ఇట్లునోరాడవలయునా ? నేము దొంగిలించుకొనిపోవుదునని నమ్మితివా ?

దేవ—కం॥ చోరుఁడవు నేఁ జోరుఁడనను
ఈ రాజ్యమునందుఁగంటి మీవేళకుఁదా
నేరీతిబుద్ధిపోదమునో
దారిద్ర్యముగలఁప నమ్మఁగదదొక్కరిని॥

నళ—అయిన నిప్పుడే వెడలెదము.

దేవ—మొట్టమొదట నాపని కానీ (నిష్క్రమించును).

—(ద్వితీయాఙ్కము సమాప్తము.)—

చిత్రనళీయనాటకము

తృతీయాంకము

ప్రథమరంగము-అరణ్యము.

(ప్రవేశము - కలి)

కలి—బళీ దేవలా ! బళీ ! నీవుగదా నామనసునకువచ్చువాఁడవు ? ఇప్పుడు నేను నిష్ప్రతిజ్ఞుఁడనైతిని నామిత్రుఁడగు ద్వాపరముని బంపి పాచికలలో నుండునట్లు చేసి నలునోడించితిని ఇంతతో విడిచితినా ? ఎటుచేయ నెంచియున్నానో యటుచేయుదును. ఇదిగో, అనలదమయంతులిక్కడికే వచ్చుచున్నారు ఇప్పుడుగదా నిశ్చయమయిన దమయంతీ స్వయంవరము. (నిష్క్రమించును.)

(ప్రవేశము: నలుఁడు-దమయంతి)

† సురానంద వృత్తములు

దమ— మనోనాథ యిటులైన మనఃక్లేశాలన్నీ
ఘనాయాస మడఁగించి కరుణింపవే

నళ— జనావాసములఁ బాసి చపలాక్షి యీ
ఘనారణ్యమునఁ జిక్కు గతిగల్గెఁగా

దమ— ధరాధీశ యెటుతాళఁదగు నెండకు
న్శరీరంబు దహియింప నడుకానలో

నళ— సరోజాక్షి ఫలవృక్షసముదాయమీ
యరణ్యంబునఁ జూచుటరుదాయెఁగా

దమ— అహా క్షుత్తృడతిబాధకయి జీవిత
స్పృహాల్దిఁ జెనసుపాళి వెలిఁబాటెదుగా

నళ— మహారణ్యమునఁ దూలి మడియంగనా
కహా ధాతయిటుఁ వ్రాయనగుఁ గామినీ||

† అపూర్వవృత్తము-త్రయోదశఛందమున 3002వ సమవృత్తము-అక్షరములు త-న భ జ-గ 9వింటయతి ఇదిహిందుస్థానిరాగము-ఆటతాళము ఛాపుగ అధికపాటగా రచియింపఁబడెను. ఛందోబద్ధమగు వృత్తముగా సంయితమున్నందున సురానందమను నపూర్వవృత్తముగా నిందు వ్రాయఁబడెను.

దమ—హా! నాథా! ఈ యాఁకలిదప్పులకే నోర్వఁజాలను మాటలాడుటకునైనను శక్తి లేకయున్నాను.

నళ—జీవితేశ్వరీ! కాలవశమున దారితప్పి యీఘోరారణ్యముం బ్రవేశించితిమి. ఇందుఁ గందమూలములైనను గానరావుకదా?

దమ—ప్రాణేశా! కన్నులు మూసికొనివచ్చుచున్నవి. కొంచెమడుగైనను బెట్టఁజాలను.

(కూర్చుండును)

నళ—దమయంతీ! నావెంటరావలదని నిను వేఁడికొనలేదా? నీపుట్టినింటనున్న నీకీదుఃఖము లేదుగా?

దమ—(లేచి) ప్రాణకాంతా! ఏమోయంటిఁగాని నాకేమియు నాయాసము లేదు నడచివత్తును.

నళ—నావెంట వెలవచ్చితివన్నందుకా యిట్లుమాటలాడెదవు? నీముఖకమలము చూడఁజాలకట్లుంటిఁగాని పూర్ణిమాపూర్ణచంద్రునిబోలి శృంగారామృతము గురియుచున్న నీముద్దుమోమును జూచి యున్న యాపదలన్నియు మఱచుచున్న నేను నిన్ను విడిచి యుండఁగలనా? ఆదవ్వున నేమో వృక్షమగపడుచున్నది. పోయి దానినీడనింత విశ్రమింత మెల్లనరమ్ము.

(ఇరువురునుబోయి యొక మామిడిచెట్టునీడం గూరుచుందురు)

దమ—హా! ఈయాఁకలిబాధ నిప్పుడుగదా తెలిసితి?

నళ—సత్యము. మనవలెకదా యాఁకలిగొన్నవారుందురు? ఆశ్చర్యమాశ్చర్యము!

తే॥ గీ॥ ఏనరాధీశు సీమలోఁగానియిట్లు
కడుపుమండించు నాఁకట మడియుచుండు
వారలుందురే మండనే వానివైభ
వంబుప్రోయినిడికాల్పనే వానిపదవి॥

(పైనుండి యొకఫలము పడును)

దమ—ప్రణేశా! ఈఫలము పైనుండి పడియెను.

నళ—నీపుణ్యవశమున నిది చిక్కెను. భక్షింపుము.

దమ—అయ్యో! నీవుభుజింపక నేభుజింపఁగలనా? నీవేభక్షింపుము.

నళ—తే॥ గీ॥ ఆఁకఁట గృశించి యెంతయు నలసితీవు
లేమ నాకింతయాఁకలిలేదు పూర్వ
భావమున దీని నేనిచ్చువాఁడ నింకఁ
బూర్వభోజన దోషంబు వొడమఁగలదె॥

దమ—కం॥ ధీకాంతి నిట్టులాడెదు
నీక్షుధ నేనెఱుఁగఁజాలనే నగమైనన్
భక్షించి నాకొసంగిన
భక్షించెదఁగాని పూర్ణ ఫల మేనొల్లన్॥

నళ—తరుణీ! ఏలయిట్లు సంకోచించెదు? ఇది మిక్కిలి చిన్నది. సగమున్న నెంత
దమ—అట్లయిన నీవేయంతయుభుజింపుము తరువాతనీచెట్టునన్నే నింకొకపండున్నఁ జూతము.

నళ—(చెట్టుపైపునజూచి) జలజాక్షీ! ఈచెట్టుననొక్కపండైనలేదే యిదియెట్లువచ్చె?
మ॥ సుదతీ యీవిటపంబు శూన్యఫలమై చూపట్టె నిచ్చోట ని
య్యది యేమాయయొ పాపభిద్విషఫలంబా నేమొ—
దమ— అట్లయిన న
య్యది నాకిమ్ము భుజించిచూచెదను—
నళ— చానానన్ను బాధించెఁదం
గద నేనే భుజియింతు—
దమ— వల్లదు మనఃకాంతా నిను న్వేఁడెదన్॥
అయ్యో! ఇందువలన నీకేమైన నాపదగలిగిన నేనోర్వఁగలనా! నాకేయుండనిమ్ము.
(అని ఫలము నిరువురుఁ గ్రహింపఁజూచెదరు)

[ప్రవేశము:(పస్తున్న యొక బ్రాహ్మణుఁడు)
బ్రా—ఎవరయ్యా మీరు? బాటసారులుగానున్నారు. (కూలఁబడును)
నళ—అయ్యా! శ్రవఁజాలము.
ఉ॥ సారథరామచంద్ర కులసంభవ యిక్కడికుండియే నమ
స్కారము లాచరించెదము కైకొను
బ్రా— నాలుగునాళ్ళనుండి యి
య్యాకటిచిచ్చుచే నొక్క కడియన్న మెఱుంగనివానికిన్నమ
స్కారములేల వట్టియుపచారము లేటికిఁ గుక్షినిండునే
నళ—! బ్రాహ్మణోత్తమా! మా యవస్థయు నీకుఁగలిగెనా?
బ్రాహ్మ—అయ్యో? దారివెంటఁ బ్రాణములువిడుదు బ్రాహ్మణున కాహారమిప్పఁ జాలక యీమాటలాడెదరా?

దమ—అగ్రజన్మా! అబద్ధముకాదు.

కం॥ విమలాత్మ యెట్టికాలము
హిమరో తలపోయనరిది యీపాటు యశం
బమరారఁగ సప్తద్వీ
పములేలినయట్టి సార్వభౌముఁడనుమీ॥

బ్రాహ్మ—అట్లనా? అతనిచేతి యందుండునది యేమి?

నళ—భూదేవశిరోమణీ! ఇదిఇచ్చటనే యాకస్మికముగాఁబడినపండు. మామిడిపండు పోలిక యున్నది.

కం॥ భూదేవశిరోమణియీ
పాదపమునఁ గలుగదొక్క పండును నిది యిం
దే గుప్పఁబడియెఁగననీ
మాదిరి విషఫలమొ కాక మాయాఫలమో॥

బ్రాహ్మ—ఏదీ! చూతమిట్లిమ్ము.

(నలుఁడు పండివ్వ బ్రాహ్మణుఁడు తినఁదొడఁగును)

నళ—హా! హా! భూసురా! మాకు బ్రహ్మహత్య తెచ్చెదవుసుమా!

బ్రా—(తినుచు) బ్రహ్మహత్యయా? ఉండనీ! ఏమి విషఫలమిది! ఏమిబొంకుబొంకితివి? ఎంతతియ్యఁగనున్నది. ఇట్టిదింక రెండున్ననివ్వరాదా? మామిడిపండు విషఫలమా? "పిల్లికిజ్వరమువచ్చె"ననుమాట లెక్కడ నేర్చుకొంటివి? అహా! కడుపు నిండుమనచ్చె. ఏలదుఃఖపడెదవు? నీవు చక్రవర్తివయినఁగాని, ఇట్టియబద్ధములింక నాడకుము. ఇట్టివాఁడవుగనకనే యీవనమునఁనివసించు విడాలచక్రవర్తివయితివి.

నళ—బ్రాహ్మణోత్తమా! ఏటులయినను నీవు తృప్తిపొందినదియే నాకుసంతోషము.

బ్రా—కాక దుఃఖపడితివి పండేమయినను వెనుకకువచ్చునా?

నళ—అయ్యా! పండెవరికిఁ గావలయు?

బ్రా—మరేమికావలయు?

నళ—ఈయరణ్యమునుండి నిర్గమించుదారి—

బ్రా—ఆహా! దారియా? నీకా? ఆఁకలితోఁ బ్రాణమాత్రావశిష్టుఁడయి తపించు బ్రాహ్మణునకొక్కపండివ్వ నేరక బొంకులుబొంకి విషమువ్రమామిడిపండును సృష్టిచేసిన చండాలుఁడవు—

ఉ॥ చాలబుభుక్షు డస్సిన ద్విజన్మని యాఁకటి కొక్కపండిడ
న్జాలక "బ్రాహ్మణాః భర?" యనందగు వాక్యము వీటిఁబోవఁగా
నాలరివై సృజించితి విషాద్రమఫలంబని రాజరూప చం
డాలుఁడ వీవు నిన్ను గనినఁగలుషంబగు మానవాధమా॥

స్త్రీ—(నిష్క్రమించుచు)

నళ—హా! లోకేశ్వరీ! చూచితివా?

క॥ ఉపకారమునకుఁ గలిగెడు
నపకారము లేనినింద లగుసుడు లనఁగా
నపరాధములగుఁ గాలము
విపరీతంబైనఁ గర్మవిధిబల మతివా॥

ఆహా? ఏది యెట్లున్నను నీయాఁకలికేమి చేయుదము?

ఉ॥ భూరితరోపతాపమునఁ బొక్కఁగఁగాల్చుచు దేహమెల్ల నం
గారకయోగమైనగతిఁ గన్నులుగానమి ప్రజ్ఞలేమి
నిస్సారత మాటరామియును నెసంగఁగఁ బ్రాణముఁ బాపజాలనా
కౌర దురంతదుఃఖకరమాఁకలిబాధ భరింపశక్యమే॥

(రెండు పక్షులు పైనుండివచ్చును).

తరళాక్షీ! ఈపక్షులీ చెట్టుక్రిందికి వచ్చుచున్నవి. వీనిఁబట్టి పచ్చిమాంసమునైన భుజించి క్షుద్బాధఁ దీర్చికొందము

(పక్షులఁబట్టఁబోవ నవిచిక్కకున్న తనవసనమువానిపైవైచును. అవి వసనముహరించును)

ఆ॥వె॥ అకటకట దహించు నాఁకలిచేఁ బ్రాణ
భంగమునకు నోడి పక్షిఁబట్టఁ
బోవ మీఁదివలువపోవుచందముగల్గె
నింతపాపకాల మెందుఁ గలదు॥

దమ—ప్రాణకాంతా! దుష్కాలమునకేమి చేయవచ్చును? ఈదాహబాధకుఁ దాళఁజాలకున్నాము. ఎందైననొక జలాశయము వెదకుదము. వస్త్రమునకై చింతింప నేల నాయంబరమున్నదిగదా?

(నిష్క్రమించు నలునితో).

(పునః ప్రవేశము: కలి)

కలి—ఔరా! ఈదేవేంద్రుఁ డెంతటిమర్మజ్ఞుఁడు! ఇట్లానర్ప వచ్చునా? ఇదివఱకు భుజించియుంటిరా నాప్రయాసమంతయు వ్యర్థమయి యుండును. ఇంక నింద్రునిపని తీర్చెదను. నాతెరవున కేలరావలయు?

కం॥ నామహిమంబున నాపా
లోమీసతితోడ నాకలోకచ్యుతుఁడై
భూమీధరములఁ డాఁగిన
యామఘవానుండు మఱువనగు నేనన్నుఁ గా॥

(నిష్క్రమించును).

ద్వితీయరంగము. అదే అరణ్యము.

[ప్రవేశము: నళదమయంతులు (ఏకవసనముధరించి)

నళ—తే॥ గీ॥ ఎండమావుల వెనువెంట నెల్లకడలఁ
బారువిధమయ్యెఁ గన్నులు పచ్చనయ్యె
నోటఁదడియారె నడయాడు పాటిదీఱెఁ
బ్రాణములనైన సలిలమిక్కానలేదె—

దమ—తే॥ గీ॥ అక్కటాదప్పిగలిగె ధైర్యంబువదలెఁ
బ్రాణములు దమస్థానములొయ్యఁదోఁడగె
దరమె యోర్వంగ నాథ ముందడుగిడనింక
నొక్కయడుగైన నిడనోప నోపనోప—

నళ—అహా! కాంతామణీ ఈసమీపముననే జలాశయమున్నట్లున్నది ఎట్లయినఁ బోదమురమ్ము.

దమ—అయ్యో! లేదుగాఁగదా? జలాశయము అని యిట్లే యున్నచోట్లనే తిరిగి తిరిగి వేసరితిమి. నాప్రాణములున్నవో లేవో నే నెఱుంగను.

నళ—ప్రాణసఖి! నిన్నెత్తికొనియైనఁ బోయెదరమ్ము.

దమ—(లేచి) నాథా! ఎట్లయిన నేనే వచ్చెద (ఇరువురు నొకచోయ సమీపమునఁ గాన్పించుచున్న కాసారమున పెద్రావి కూరుచుందురు).

నళ—జీవితేశ్వరి! మనకు నేఁడీకాసారజలమేయమృతమాయెఁ గదా?

దమ—ప్రాణేశా ! నాకున్నిద్రవచ్చుచున్నది.

నల—అయిన నింకేకొంచము విశ్రమింపుము.

దమ—(నలుని తొడపైఁ దలనిడి నిద్రించును)

నల—హా ! దైవమా ! నే ఘోరపాపుఁడఁగదా ? నా కీమరవస్థ రాఁదగినదే. నాతోఁ గూడి యీయబల యీఘోరాటవులలో మ్రగ్గుచున్నదే. పుట్టినింటికి బొమ్మని యెంత చెప్పినను వినదయ్యె. అమాటయు నన్నాడనిచ్చదు. నాప్రాప్తికి దుఃఖింతునా ? నన్నుఁగూడి యీయబలపడు పాటునకు దుఃఖింతునా ? అహా ! చతుస్సముద్రముద్రితాఖండమహీమండల మేలెడు చక్రవర్తి యొకనాఁడు తనభార్యయాఁకలిఁదీర్పఁజాలకున్నాఁడుకదా? ఓరా ! కోమలహృమ

దమయంతి ! నానావిధ భక్ష్యభోజ్యములు రుచిమాఁది చూడక పారవైచుచున్న నీవు నేఁడీక్షారోదకము లభించుటయే కష్టమయ్యెనె ? నేనెంతయని దుఃఖింతును.

సీ॥ కడఁ జూడరాని యీ కాననసంతతు
లుద్యానవనములే యువిదనీకుఁ
గడు భయంకరములౌ గహనమృగావళు
లాళీజనంబులే యతివనీకు
నోగిరఁ జేయు నీక్షారజలంబులు
శుభరసాయనములే కాంత నీకుఁ
గదియంగఁ గాని యీకఠినంపు రానేల
హంసతూలికపాన్పు యభల నీకుఁ

ఆ॥ వె॥ నింత దుఃఖమింక నేఁజూడఁగలనె యో
భీమరాజపుత్రి హేమగాత్రి
జలజపాణి కీరకలవాణి నామెచ్చు
లాఁడి ముద్దులాఁడి యక్కటకట ॥

ఈ దుఃఖమున కెట్లోర్తును? న్నేఁటిక్షీజలాహారమాయె. నింక నేన్నాళ్లో యీయరణ్యరోదనము. నే నెందులకైనను బోయెదను అహా ! నాకెట్టిబుద్ధిపుట్టెను ! ఎంతబాధలకైనఁ దాళుకొని చిన్నికుమారుని సైతము పుట్టినింటికిఁ బంపి నావెంటవచ్చిన యీశశాంకవదన నీకీకారణ్యమున నిటుడించి పోవనెంచితినే ఈపంకజాక్షినిఁ జూచిన ప్వడంతయు మనసునఁ బట్టజాలక నిండి యుబికి పొంగి పొరలి వెల్లివిరిసి

తెరలు తెరలై దుఃఖపరంపరలు జనింపగా నే నేమి చేయఁగలను? అహో! చూడఁ జాల! చూడఁజాల (సగము చీరఁ జించి) అయ్యో! నా పాడు చేతులీనా డెంత సాహసము చేయనోర్చెను? దమయంతీ! నిన్నుఁ విడచి పోవఁజాల, విడువకయుండి నీ దుఃఖము చూడనుజాల, ఏ మొనర్తును. ఎట్లును దెగువ వహింపనేవలయు, (పూర్తిగాఁ జీరజించి కదలకుండ దమయంతి శిరమును దనతొడనుండి వదలించి ముందటికి రెండడుగులు పోయి) హా! కఠినకర్మా! శీలాపణ్యపతి ఏబంగారుబొమ్మ నీ మనోహారిణి నీ దమయంతిని విడిచిపోవ నీకు మనసెట్లు పుట్టెను? (వచ్చి) దమయంతి యొద్దఁ గూరుచుండి.

సీ॥ చెలినీదు మోముగాంచి యుదంబుఁ జెందుఁగాని
 చూడఁగ రోయుటే నెఱుఁగ
నీ మిషంబు కనకున్నఁ దమి బెగ్గిలుదుఁగాని
 నారి నిన్నడబాయఁ గోరు టెఱుఁగఁ
పులకించి హర్షాశ్రువుల వహింపుదుఁగాని
 యిట్టి దుఃఖాశ్రులే నెందు నెఱుఁగ
మదిధన్యతకు రంజిలుదుఁగాని క్రూరక
 ర్ముఁడ నాదునంచు నెన్నఁడు నెఱుఁగఁ
తే॥ గీ॥ యంచలాక్షిరో నీవు నిద్రించువేళ
 నీ వెఱుఁగకుండ నెలమి మై నెన్నియేని
ముద్దులిడుచుంటిఁగాని నీయొద్ద నిలిచి
 వేడి కన్నీరు నించుటే నాఁడు నెఱుఁగ॥

అనుబంధము 23

దమ—(ఇంచుక కదలును).

నల—అయ్యో! కదలుచున్నది. ఏమొనర్చిన నీతరుణి మేలుకొనుటకు ముందే యొనర్ప వలయు. అయ్యో! మేల్కాంచిన నీ దమయంతి లేచి నన్నెంత క్రూరకర్ముఁడని నిందింపదో? అకటా! ఉండి యీ దుఃఖము చూడఁజాల నిక్కముగాఁ బోవఁజాల. పోవక తీరదు. (ముందటికివచ్చి) అకట! కలిబాధచే దుర్బలమైతి, ఆఁకలిబాధచే దుర్బల తరమైతి, ఆశల వియోగబాధచే దుర్బలతమమైతి, బట్టపులికకువలెఁ దూఁగాడు చుండు నీ కాళ్ళతో నాయర్ధాంగలక్ష్మి నిమహాగహనమునవిడిచి నే నెట్లు పోవుదును? ఈతన్వి, ఈ బంగారుబొమ్మ, ఈ రమణీలలామ, కడముద్దయిన నొకటి కైకొని పోయెదఁగాక (మరలవచ్చి)

సీ॥ కలవాణి వాణికోకిలవాణి నిరసింపఁ
గడుమోహమున మెచ్చి యిడినముద్దు
ననబోణి మాట జాణతనంబున కెలర్చి
ప్రేమఁబెట్టిన మురిపెంపుముద్దు
కమలాక్షి ప్రణయకోపమునఁ జూడనివేళ
గడకేగి బలిమిమై నిడినముద్దు
ఘనవేణి మరులేచి ననుముద్దులాడంగ
మదిఁబొంగి యిడిన యమ్మార్మురుముద్దు
తే॥ గీ॥ ఎల్లముద్దుల రుచుల నే నెఱిఁగినాఁడఁ
గాని యీవారినిఘురింపఁ గనులునీకు
మునుఁగ నెడఁబాయువగ నిమముద్దునందుఁ
దనరు రుచిఁగాన దాని నింతనుభవింతు ॥ (ముద్దుపె)

ఆహా! సత్యసంధసజ్జనుని మానసమువలె స్వచ్ఛమై, హిమానీసమయ రాకాశీతకర శీతలకిరణ సలిలీభూత చంద్రకాంతోపల తుషారవారి పూర సంక్షాళితకరకా సముద యమువోలెఁ జల్లనై, ద్రాక్షాఖర్జూరేక్షురస ఖండశర్కరాదులమించి తియ్యనై యీముద్దు నాకిప్పుడింత హృద్యమగునె?

(దమయంతి మరలఁ గదలును)

దైవమా! నే నేమిసేయుదును? దుష్కృత్యుఁడనగు నన్నుఁగూడిన కతన నీలతాంగి కింత దుఃఖ మబ్బవలెల్ల. నాదుఃఖమెంతటిదైన భరియింతుఁగాని యీ రమణి సంతాపము చూడఁజాల. నేఁబాసిపోయిన నీబిడకు క్షేమము గలుగఁగలదు. పోయెదఁగాక.

సీ॥ విమలోజ్జ్వలాంగి నీ దమయంతిఁ బ్రోవరే
నరణిఁదప్పని సూర్యచంద్రులార
భీమతనూజ నీ వెలఁది రక్షింపరే
కరుణాతివేల దిక్పాలులార!
వీరసేనునికోడ లీ రామఁగావరే
వనదేవతా సార్వభౌములార!
నలురాణి నీదీన లలనఁబోషింపరే
వనవాస తాపసవర్యులార!

ఆ॥ వె॥ జగము లీలమోచు నగములార! యరణ్య
మృగములార భూరిఖగములార
యురగులార! భిల్లవరులార తరులార
యీఁడులేని కరుణఁ జూడరయ్య!

(నిష్క్రమింతురు)

దమ— (లేచిప్రక్కలఁజూచి "నాథా" యని పలుమారుపిలిచి, సంభ్రమమునలేచి చీరఁజూచుకొని. దిక్కులు వెదకి, కన్నీరుఁగార్చి "ప్రాణేశా" యని—మూర్ఛిల్లి లేచి) హా! ప్రాణకాంతా! ఈ నట్టడవిని నను డించిపోవ నేనేమితప్పుచేసితిని? ఈ వియోగబాధ నే నెట్లు సహింతును? భూవరుణా! "నన్ను విడవఁజాలెనని యీ కాంత వలదన్నను వెంటవచ్చె, విడిచిన నేమి చేయునో చూతమని" నను బరీక్షించుటకై యేయొందైనను డాఁగియున్నావా? ప్రాణేశా! ఈ విషమపరీక్షమాని నీ సుందర ముఖారవింద దర్శనమీకున్న నే నెట్లు జీవింతును? ఇదేమి నా మొఱాలింపవు? ఏలపలుకకున్నావు? ఏల తాక యున్నావు?

అనుబంధము 24.

సీ॥ విడనాడనంచు బల్విడిబాసచేసిన
నెన్నడఁబాయుబుద్ధి నీకేలగలిగె?
నినునెందుఁ బాయకుండినవయొక్క చెలిఁబ్రోవ
బరువయ్యెనేనికుఁ బ్రాణనాథ
వలదన్న వెంటవచ్చెలతాంగి యనినీకు
వినుకుజన్యించెనే వసుమతీంద్ర
నీబాధ లరయక నిదురించినందునఁ
గోపమా నీకు నో భూపవంద్య
తే॥ గీ॥ నేరమా నాయెడల నీకు వైరమావి
చారమా యిదినేనెంత భారమాయు
దారమానస బీరమా దారమాన
ధీరమాధార యీకాన ఘోరమాయె॥

అక్కటా! మనోనాథా! నను నిక్కముగాఁ బాసితివే?
అయ్యో! మదిమది నివ్వనస్నేదఁబాసి పోవఁగలవే?

పోవునప్పుడు నన్నొక్కమాట పలుకరించకుంటివా ? నాకేల మెలకువ కాదయ్యె ? ఈ పాపినిద్ర నాకేలవచ్చె ? అక్కటా ! ఎంతతెంపువహించితివి ? ఒక్కనాఁడైన నీవు నట్టడవిని నను మానిపోవఁగలనని యూహింపఁగా ? అటు పోవునపుడెంత యలసితివో ? ఎంత దుఃఖించితివో ! ఆదుఃఖమున నాకుఁ బాలికయీ వియోగదుఃఖము ఘటించితివే ? నను మేలుకొలిపి నే నిదం బోవుచుం డనన్న నే నేమొనర్చియుందును ? అంతవలననిదానైన నన్నెంతైన జనావాసమునకుఁ బోఁదోలియుండఁగరాదా ? అక్కటా ! తప్పాడితి ? కారణములేక నీవీ కార్యమొనర్చియుందువా ? అనవరతము కంటికిఱెప్పవలెఁ బోషించుచున్నవాఁడవు నిష్కారణముగ నన్నుఁదెగడుదువా ? నే మహాపరాధ మొనర్చినదానను ఆ యపరాధము దెలియఁజాలక యిట్లాడెదఁగాని నీకుఁ బరాకు కలదా ? అయ్యయ్యో ! మోహావశమున నిన్నుఁ బాయఁజాలనంటిఁగాని నావలన నీకుఁ గలుగఁగల దుఃఖము లారయనైతినే? ఎంతయునిక్కచ్చిచేసి నన్నింతపఱచితినే. హా! దైవమా నన్నేలయింక జీవింపఁ జేసెదవు? ఓ వటవృక్షమా ! నేనును నాథుఁడును నొక్క చీరఁగట్టి నీ నీడయందు విశ్రమించి యుండినందుకు నీవె సాక్షివిగదా ? నాచీరఁ జించి నాజీవితేశు వేఱుపఱచినదినీవో నీయందుండు నేదైనభూతమో యుండవలయు. మా నలుఁడు తన చేతఁ నిట్టికార్య మొనర్చునా? ఇప్పుడావిభుఁడెచ్చట నున్నాఁడో చూపుమా, ఓ శకటమా. నీకోనేమైన నలుని డాఁచియున్నఁజూపి పుణ్యముగట్టుకోరాదా? నన్నైన మ్రింగరాదా ?

నాథా ! ఇంక నే నెందుఁ బోదును ! ఏది మార్గము ? అయ్యో ! ఇట్టిపాటు నాకుఁ గలుగునని యొకనాఁడుం దలంప.

అనుబంధము 25.

సీ॥ ననువీడిపోవంగ నానేరమేమి నా
కీప్రాప్తి గలుగుటం చెఱుఁగనైతి
నానాథ నీవుండ నాకేకొఱఁతయంటి
నీవిధివిపరీత మెఱుఁగనైతి
నీదండ విడకుండ నీసేవ లొనరించు
కడిఁది భాగ్యము నాకుఁ గలుగదయ్యె
నింక నీవదనమ్ము వీక్షించుభాగ్యంబు
నాకున్నదో లేదొ నాథ యెఱుఁగ

తే॥ గీ॥ నామనోనాథ నాప్రాణనాథ నాయ
నంగసుందర నాకూర్మి సంగడీఁడ
నాయనుఁగు తోడ నానిధానంబ నాగ
ణించుదైవంబ నన్ను మన్నించుప్రోడ ॥

యవనిక జారును (మూర్ఛిల్లును)

తృతీయరంగము-అదేయడవి

[ప్రవేశము : నలుఁడు

సీ॥ పొడగాన కడలూన నడుకాసఁ గడుదీన
గతిమీఱి యెంత బల్వెతలఁ బడితొ,
వెఱపింప కనుకంప జనియింప కసలంప
నను నెంతదూరితో వనటఁదూలి,
వనసీమ నినులేమ కనుఁబ్రామ ఘనభీమ
మృగపాళిఁగని యెంత బెగడువడితొ,
బెగడొందినఁగడింది వగఁజెంది సెగఁగుంది
యలివేణియెంత హా యాసపడితొ,
తే॥ గీ॥ అకటదమయంతి రతిచేతిచాలరుబంతి
మురిపుములదొంతి వెలలేనిమరునిదంతి
నెలకొనుకడాని బలుకాంతి కలుగునింతి
బాల యీలీలఁ దలపోసి తాళఁజాల॥

అనుబంధము 26

హా! కాంతామణీ! నిన్ను మరల నేనెన్నడు చూడఁగలను! అయ్యో! పిట్టపిడుగున నిన్ను బాయుదుర్బుద్ధి నాకుఁబుట్టి విడిచివచ్చితిని. అక్కటా! ఒకనాఁడుగులు వచ్చి నాఘోరకృత్యమునకు దుఃఖించి వెనుక దిరిగి నినుఁ జూడవలయునన్న నేనెందు వెదకినను జిక్కకున్నావుగదా! నా ప్రవృత్తికేమందును వరించిన నాఁట నుండి నినుఁ బాయఁజాలని కారణమునఁ జిన్నికుమారుని నైతము పుట్టినింటికిఁబంపి యడవులకు వెంటవచ్చిన మనోహారిణి నిద్రపోవుచుండఁగాఁ జీరఁజించుకొని దొంగవలె నట్టడవి విడిచివచ్చిన క్రూరకర్ముఁడు కృతఘ్నుఁడెందైనఁగలఁడా? దమయంతీ! దమయంతీ! అయ్యో! యింకెక్కడి దమయంతినాకు?

(లోపలనగ్ని కనిపించును)

అహా! ఈ దావాగ్ని యీ యరణ్యమునంతయు దహింపఁజొచ్చె. నేనింకేయుండ దను. దమయంతీ వియోగజ్వరార్తిఁబడుచున్న కడఁగానని నాయిడుములఁగడఁ జేయ నీ దావాగ్నిరయే భీజమంత్రమగుఁగాక (లోపలధ్వని).

హా! దీనబంధో! మాంపాహి-మాంపాహి-మాంరక్ష-మాంరక్ష. . (అని).

నళ—అహా! ఎక్కడిదీయార్తధ్వని? నన్ను బోలిన నిర్భాగ్యుఁడెవఁడిందుఁబ్రవేశించెనో? "మాంరక్ష మాంరక్ష" యని యాక్రందనము చేసెడునో దేహీ! భయపడకుము. ఎంత దీనుఁడై యున్నను, ఈ నలుఁడు తనచేతనైన సాహాయ్య మొనర్పఁబ్రయత్నించును. .

ధ్వని—విజయీభవ -నళరాజా! విజయీభవ - నేనొక వృద్ధసర్పమను. వేయేండ్లు మునివంశమున మానవ భాషనయితేము నేర్చి మానవియుఁడనైతి. ఇప్పుడీ యగ్నిలో దహింపఁబడుచున్నాను. రక్షింపుము.

నళ—(పోయి యగ్నినున్న సర్పమును వెలికిఁదెచ్చి) సర్పరాజా! ఇఁక నిర్భయుఁడవై యుండుము (అని పామును విడువ నది కఱచును.) హా! హా! హతోఽస్మి. (అనుచు వివర్ణుఁడగును) తుదకు నాయవస్థ యింతకువచ్చెనా? అయ్యో! ఈసర్పము నన్నింతగాఁ గఱచె. సర్పదష్టుఁడనై యంతరింపవలసివచ్చె. హా! జీవితేశ్వరీ దమయంతీ!

ఉ॥ చండమహాలతాళికేళ్లకును సాటియనందగు వేళ్ళవహ్ని యీ
కుండలి నన్నుఁ దాఁ గఱచెఁ గ్రూరత నింక మనంగఁజాల నో
యండజయాన యిట్టియెడ నాదట నూఱడఁబల్కు నీవునా
దండ వసించు భాగ్యము విధంబలరారఁగ నోఁచనైతినే॥

అనుబంధము 27.

హా! కుమారా! ఇంద్రసేనా! ఏవేటివేళ మాతృగర్భమున జనించితివి

చ॥ మనసిజరూప చారుసుకుమార తనూభవ యింద్రసేన నీ
జననము తండ్రికి న్మిగుల సౌఖ్యదమంచని రింతెకాని యో
తనయ యొకండుగాని యలుదై వవిదుల్గడుదిక్కు లేక యీ
వనమున నంత మొందు పరిపాటియొనంగఁగఁ బల్కరైరిగా॥

అయ్యో! విధిబలవంతమైనప్పుడెక్కడి జ్యోతిషము ఎక్కడి గ్రహబలము? అహా ఇప్పుడు నా కాఁకలి యెక్కడికో పోయినది. ఇంకెక్కడియాఁకలి! అన్ని విషయములఁ గడుపునిండియున్నది. ;, పెక్కుచింతలతో నేమి? ఇట్టికాలమున హరిభజనమే తారకము.

కవిరాజ విరాజితము.

వనజవిలోచన పాపవిమోచన భక్తవిసేచన వైభవ గా
వనధివివేశన భవ్యసుధాశన వైరివినాశన భద్రయుతా
జనపతివిక్రమ దివ్యపదక్రమ ధీర పరాక్రమ దేవనుతా
మునివినుతావన ముఖ్యవిభావన మూర్తిసుపావన మోక్షపదా ॥

అనుబంధము 28.

వృద్ధసర్పమా ! నిన్నేమందును? కాలముకాని కాన్పు డుపకారమొనరింప నపకారము వెంటవచ్చును. అదిగాక క్రూరకర్ముండనై యాయాసమున శ్రాంతిఁజెందిన నన్నే దైవముగా నమ్మియుండిన మాన ప్రియాణిని నట్టడవిం గట్టుచీరఁజించి గుట్టుగవిడిచిపెట్టిన నాయుక్తి కట్టడి కిట్టిపట్టుగాక యింకెట్టిపాటు రాఁగలను.

[ప్రవేశము : కర్కోటకుఁడు]

కర్కో—మ॥ నళభూమీధవ యీయాజన్మిల్లు మతిదీనభ్రాంతి నీకేటికి
న్నలమై యచ్యుతమై యతిప్రతివిధానంబై యనుల్లంఘ్యమై
వెలయుంగాదె విధిక్రమంబు సుఖమే వీక్షించు భూమీజను
ల్గలరే యెప్పటి కేదిరావలయు వాలాయంబు వచ్చుఁగదా ? ॥

అనుబంధము 29.

నేను గర్కోటకుఁడను నాగరాజును. కలిప్రేరణచే నిన్నుఁ గఱవవచ్చితి. అతనియాజ్ఞ నిర్వహింపకున్న విధిలేదు. దారిలో దేవేంద్రుని దర్శించితి. నీవును దమయంతియు నరణ్యమున రసాలవృక్షము నీడ నాఁకలిచే దుఃఖించుచున్నపుడొక ఫలము మీరొసఁగఁబడ్డచెనఁట. దానిభుజించియున్న మీకొక నాఁడెన్నఁడు బాధలం దీఱుచుండెను. దాని నాఱగించి కలిరాజు బ్రాహ్మణవేషమున హరించెనఁట. అయినను దేవేంద్రుఁడు నీపై ననుగ్రహమున నావిషమున నమృతగుణమించుక కలిగించియున్నాడు. విషయోగమున నీవు రూపము మాఱియున్నను నీకాఁకలి దప్పి యిచ్ఛాధీనము లయ్యెడును. నీకు శుభమగును. పోయివచ్చెద.

నళ—కర్కోటకా ! కలిరాజున కేనేమపకారము చేసియున్నాను?

కర్కో—చెప్పఁదగిన విషయములఁ జెప్పితి. ఇతరముల నన్నడుగకుము.

నళ—అయ్యా ! నాదమయంతి యిప్పుడెచ్చటనున్నదో చెప్పఁగలవా ?

కర్కో—అది నేను జెప్పరాదు.

నళ—పోసి! నాదమయంతి మంగళాంగము నేసిజన్మమున మరలఁ జూడఁగలనా?
కర్కో—నన్నేలడిగెదవు? నాకుఁ దడవయ్యె. పోయివచ్చెద. (నిష్క్రమించును)
నళ—ఆహా! ఈకర్కోటకుఁడుపకారివలెవచ్చి క్షుద్బాధచే నెన్నఁడో సమయనున్న నాకాఁకలిదప్పులడఁగించి దుఃఖభాజనమగు నాజన్మము మఱింతదీర్ఘముగా నొనరించె, (కర్కోటకుఁడు మరలఁ బ్రవేశించి)
కర్కో—నళరాజా! మఱియొకమాట. నీరూపము కావలసినపుడు నన్ను దలఁపుము. ఈ యంబరము నీకుఁబంపెద. దీనిధరించిన నెప్పటిరూపముకలుగు. పోయి వచ్చెద. (నిష్క్రమించును)
నళ—అయ్యో! నారూపము నాకేల? ఏవిభవము నాకేల? దమయంతీ! నిన్నింకెన్నఁడు చూడఁగలను? ప్రియదుఃఖ్యగములు నిన్నేమి చేసెనోకదా? తరులారా! మృగాదులారా! మా దమయంతింగానరాదా!

సీ॥ అరయరే తరుణి నిర్ఝరిణులార ప్రమత్త
కరిణులార విభీత హరిణులార?
పగలాఁడిఁగనరె పన్నగములార సువర్ణ
ఖగములార యరణ్యమృగములార?
భామఁగానరె సరోవరములార లతావి
సరములార మహోర్వీధరములార?
చూడరే కలికిఁ గింశుకములార విమత్త
పికములార సువర్ణశుకములార?
తే॥ గీ॥ బకములార రథాంగ డింభకములార
భిల్లులార వనతరుమతల్లులార?
మానులార మహాటవీస్థానులార
కానరే మందయాన నిక్కానలోన



తురీయరంగము-అరణ్యము.

(ప్రవేశము: వీరనాయకుఁడు మొదలగు నెఱుకువారు)

ఎఱుక—పాలమునకెల్ల నేలికయగు గండరగండా! వీరనాయకా! జోహారులు,
వీర—ఓరీ! ఎఱుకులారా! మీరు నేఁడేమి చేసితిరి?

1వ ఎఱుక — ఏలికా! అంవంయఁ జీవులు ద్రొక్కుచు సందడి సేయుచుండిన పంది గున్నను నేఁడు క్రిందఁగడపి ద్రుంచియున్నాను.

2వ ఎఱు — సామీ! అత్తమిల్లు సత్తువగలకత్తి మెకము హత్తి కత్తిఁ గత్తిరించియున్నాను

3వ ఎఱు — ఱేఁడా! గోమమీఱిన యేనుఁగుతో సాముచేసి మోము ఱించి గీమునకుం దెచ్చియున్నాను.

4వ ఎఱు — ఒడయఁడా! సంగడికార్లతోఁ బొంగిపోవంగ నా దొంగవలె లోఁగియుండిన సింగము మోముపై గొంగడిఁగప్పి చెంగించియున్నాను.

5వ ఎఱు — ఏకిపుఁడా; త్రుళ్ళిపడుచుఁ గేళ్ళుఱుకు లేళ్ళగమి కాళ్ళుపట్టి ప్రేళ్ళుతెలికి త్రాళ్ళఁగట్టియున్నాను.

అనుబంధము 30

వీర — సెభాస్-ఱెంకలారా! మీరు నేఁడు దక్కినపుఁజక్కిఁ గుక్కలఁగైకొని యెక్కుడగు మక్కువ నేఁటకుఁ నిక్కవలయు. నేనిచ్చటనే కాచియుందును.

ఎఱుకులు — (నిష్క్రమింతురు)

(ప్రవేశము : దమయంతి)

దమ — సీ॥ మఱచితే నాథ నీ తెఱవపై నేవేళఁ
జెన్నారనిం చుచు నున్న కూర్మి
విడిచి నే ప్రాణేశ యెడపక నీకుర్వి
నురుకీర్తి గలిగించి యున్న కరుణ
యుడఁచితే కాంతనీయెడఁద నెల్లందులఁ
బాయకుండిన మోహాబంధనంబు
నిరసించితే మనోహర యెన్నఁడైన మా
నని నీదు దీనావన ప్రతిజ్ఞ

తే॥ గీ॥ సొంపు మాటాడవేల తలంపవేల
పెంపలరఁ జూడవేల మన్నింపవేల
తెంపుఁ దలఁగింపవేల యూలింపవేల
పెంపవేల నీచానఁ బాలింపవేల ॥

అనుబంధము 31.

హా! నాథా! ఇంకను నీసంగతి గానఁగలేదా? నిత్యసత్య వ్రతుఁడవైతివనీవే సత్యభంగమును జేసికొన్న నేనేమి చేయుదానను? భూదేవీ! నీవైన నన్ను మింగి నాదుఃఖమును కొంత మాన్పరాదా? గహన మృగములారా! ననుఁ జెఁగఁజూడరాదా? ఇంద్రాది దేవతలారా! స్వయంవరమునాఁడు కరుణించి నాకు వరములొసఁగితిరే మీరైన మా నళుని జూపరాదా?

(ఒకపాము దమయంతిం బట్టును)

హా! ప్రాణేశా! మహాకాళసర్పము నన్ను మ్రింగఁజొచ్చెను. నీకు రక్షింపుట కిదిగదా సమయము,

వీర—(ఇంతలోపలఁ బ్రక్కనుండి దమయంతిఁ జూచి సమీపించుచుండి) ఆహా! ఈ కలికిని పాము పట్టియున్నది. దీని కాపాడవలెను (అని ఖడ్గమునఁ బాముం జంపును).

దమ—అయ్యా! నా పాలిదైవమువలె వచ్చి నన్ను రక్షించిన దెవ్వఁడవు?

వీర—అమ్మ మిన్నా! ఈ పాలెమునకెల్ల నేలికను నాపేరు వీరనాయకుఁడు.

దమ—వీరనాయకా! నేను నలుని భార్యను. దమయంతి యనుదానను. నా నాథుఁడు నన్ను విడిచిపోయి కానరాకున్నాఁడు. పాముచేఁ బట్టుపడి ప్రాణములు విడువనున్న నన్ను రక్షించి పుణ్యముగట్టుకొంటివి. నీకు నేనేమి యుపకారము చేయఁగలను?

వీర—దమయంతీ! నేనేమి చేసియున్నాను! నన్ను ప్రశంసించెదవు? నా యింటికిఁ బోదము రమ్ము.

దమ—అయ్యా! నా ప్రాణవిభుని యునికి తెలియువఱకు నేనొకచోట నిలుచుదానఁగాను. నన్ను క్షమింపుము.

వీర—కలికీ! కనికరమింతయులేక నడివీథిలోన నిను వెడలఁద్రోచిన కటికవాఁడేటికిఁ గాని వెదకుచు నెందుఁ బోయెదవు?

దమ—అయ్యా! నీ జ్ఞానశూన్యమున నిట్లు తలంచిన వాడినమాటలు నే నెన్నఁ గోనను. ఇట్టి మాట లిఁక నాడకుము

వీర—చిలుకపలుకులకలికీ! నీ వెంతన్నను గావనము దాఁచనేటికి? నీయందు నాకుఁ జెలిమి వలపు మిక్కిలి పొడమినది.

దమ—(చెవులుమూసికొని) హరి హరీ తండ్రీ! ఈమాటలు నీకుఁ దగునా?

ఉ॥ కొండలపాటుఁ దెచ్చు కడుఁగొంటుతనంబుగ నన్ను యున్న యెం
దెందుఁ దలంపఁగూడునొకొ యిట్టిదె కోరిక ప్రాణదాతవై
నందునఁ దండ్రివీవగుదు వారయ నాకటు రాజపత్నినై
నందున నీకుఁ దల్లివిగదా తలపోయఁగ నింత ద్రోహమే ॥

నీవు నాకుఁదండ్రివి నేను నీకుఁదల్లిని ఈ మర్మరతము చెల్లునా.

పి—దమయంతీ! నీమాటలు నాకుఁ దెలియవు. నీవు నాకుఁదల్లివైన నేను నీకుఁ దండ్రిని గాఁజాలను. నే నీకుఁదండ్రినైన నీవు నాకుఁ దల్లివి కాఁజాలవు. ఇది యెన్నటికిని సరిపడనివాఁ. తొలుత నీపై మరులు గొలిగిరే నిన్ను బాహుపలనఁ దప్పించితి. ఊరక నీకౌఁగిలియివ్వు

దమ—తండ్రీ! నిన్ను వేఁడికొందును. చెనక యూరకపొమ్ము.

రాగము-నవరోజు తాళము-ఆది

పి—మొగంబులను త్రే-వగల్బిరిగి కడు-దిగుల్బడఁగ నేలా
యిటువలె-వగంగుంద నేలా
బలానన్ను నిటు వెలార్చ్బద పేయీ-పాలాన కేమీయఁడ
క్కై కొనుమలాము చెలి ప్రోడ
కటాక్షత్రో చెదవె-తటాలు మనిన న్ని టులదమయంతి
సొగసుల-మిటారి మేల్బంతి
జోహారనినుబొఁ-దిహాళిఁ దేలక-యహావిభువంశాల
మరువు-నీకిహా వడికెఁ దాళ॥

(అని చెయిపట్టఁబోవును).

దమ—(దూరముపోయి) మహాత్మా! నీయుపకారముఁదలఁచి యింత క్షమించితిని నీమనుష్యత్వమవా ?

పి—దమయంతీ! నీ పొందిన నన్ను మించిన యోగ్యుఁడుగలఁడా. నీకు మదిగలిగినపుడెట్లు యింతితనని నిను మోక్షతిరాఁక కొవలెనన్న నిప్పుడే నిన్నెత్తికొనిపోయిన నాకొకఁడడ్డము రాఁగలఁడా? నలుడు గిలుఁడు నాతో రూపమున సరిరాఁగలఁడా.

ఉ॥ ఎంచఁగరాని చక్కఁదన మేచిన నేడుక కాఁడటంచు నా
చెంచుపలంతి చేడియలు చెచ్చెర నాదినమ్మనొందఁగా
లంచము లిచ్చి పైబడి సలామొలొనర్చెద రట్టివాని ప్రే
మ్క్కించితె కట్టివాయి కలికీ నిను నేమనువాఁడఁ జెప్పుమా॥

నీకొక్కరగడియు తడవిచ్చెదను నీ వాక్షనికరించి కౌఁగిలింతువో నన్నే పైఁబడు నంతపనికి తేఁపుదువో యోచింపుకొనుము

(కూరుచుండును),

దమ—హా! హరీ! మహాత్మా!—

ఉ॥ ఓ నలసార్వభౌమ మహితోన్నత చారుశరీర కామ యీ
కాననసీమ నీ తరుణిఁ గాచియుఁ బ్రోవఁగ నీకు రాదొకో డ
య్యోన్యుఁడు కానడించిచని యీరక యుండఁగఁ బాడియౌనె రా
వే సనుగావవే పరమభీతను దీనఁ దలంచి ప్రోవవే ॥

సీ॥ ఇదిగదా సమయ మార్తదశావగాహిత
ప్రాణసతీ పరిత్రాణమునకు
నిదిగదా తతి దురాకృతఘూర్ణిత పతివ్ర
తారక్షణ మహోపకారమునకు
నిదిగదా వేళ కీరదయాభిరంజిత
శరణాగతత్రాస హరణమునకు
నిదిగదా యదను దుర్మదకంపితకిరాత
పరిపంథినిర్యాణ కరణమునకు

తే॥ గీ॥ హా కృపాలోక మోహక ప్రాణనాథ
హా సదాధర్మ పాలనాత్యంతలోక
హా నిరంతర శరణాగతావనాఢ్య
హా శరకృపాణ ధూపాయితారినిచయ ॥

వీర—దమయంతీ! అరఁగడియలో సగము ప్రొద్దయినది. చెప్పినమాట తప్పవాఁడఁగాను.

దమ—(కోపమున) దురాత్మా! అయిన నీ దుశ్చరితము మానవా? నా యత్నము లేమి. నీ కాలము సమీపించినట్లున్నది.

తే॥ గీ॥ మానకేవేళ నాదగు ప్రాణవిభుని
నలుని దైవంబుగా నాత్మఁ దలఁతునేని
యచలభక్తిఁ బతివ్రత నగుదునేని—

వీర—గడియయునాయె ఇంకమానను (అనిపైఁబడును)

దమ—యీ కిరాతుఁడు దగ్ధుఁడౌఁగాక యిందు!

(వీరనాయకుఁడు దగ్ధుఁడగును — యవనిక పడును)



పంచమరంగము-అయోధ్యలో ఋతుపర్ణునాస్థానము.

[ప్రవేశము : ఋతుపర్ణుఁడు, మంత్రి, వార్ష్ణేయుఁడు]

ఋతు—మంత్రీ! ఱేపు రానున్న యతులకుఁ జక్కని విడిదిచేయించి యున్నావా?

మంత్రి—ఆజ్ఞాప్రకారము చేయించియున్నాను.

ఋతు—బ్రాహ్మణ సంతర్పణమున కెట్టియేర్పాటు లొనర్పఁబడినవి ?

మంత్రి—నిన్నటికే పదివేల బ్రాహ్మణ్యమయినది. నేఁడింకను నెక్కువగా రావచ్చును. అన్ని యేర్పాటులను జేసియున్నాను.

ఋతు—వార్ష్ణేయా! నీముఖమున నింకను దీనభావము వదల లేదు. ఎన్నాళ్ళు దుఃఖించిన నేమిఫలము ? నళరాజునకు నీవంతరంగమిత్రుఁడవై సారథివై యుండినవాఁడవగుట నాకులపడుట స్వాభావికమే కాని నలుఁడయొద్ద నెట్లో నీకెక్కడను నక్లేమని యూఱుంగుము.

వార్ష్ణే—అయ్యా! ఆ నళరాజు వేఱు యీ ఋతుపర్ణరాజు వేఱు యని యెంచినవాఁడఁగాను. అక్కడికంటె నాకిక్కడనే యాదరణ నెక్కువ అయిన—

శా॥ ఆ రాజన్యుఁడు జూదమాడి తనరాజ్యం బోడిపోవంగఁ ద
న్నారీరత్నము పుట్టినింటికి సుతుల్ నావెంటఁ బంపంగ న
మ్మా రాకారుఁడుదారినంతయు నయోమాయమ్మరాదంచుఁ దాఁ
గారుణ్యం బొదవంగ నేడ్చువగ యింక న్మానసంబేర్చెదున్ ।

ఇది నే నెట్లు మఱవఁగలను ?

ఋతు—వార్ష్ణేయా! ఊఱడిల్లుము ఇది యంతయు దైవకృతము.

మ॥ అతిమాత్రంబుగ దుఃఖముల్ సుఖము దై వాధీనతం గన్మనం
గతిమైఁ బ్రాణికిఁ గల్గుఁగా యిపుడు దుఃఖప్రాప్తి మల్లాడ శ్రీ
యుతుఁడా భూరమణుండు వెంటియును నేఁడో తేపో యాకాలదు
స్థితిదీఱంగను సర్వసౌఖ్యముల నిశ్చింతాత్మతం జెందఁడే ॥

అనుబంధము 32.

దీనికై చింతింపఁ దొడఁగిన ఫేరగలదా ?

[ప్రవేశము : సేవకుఁడు]

సేవ—ప్రభుచంద్రమా! ద్వారమున నెవరోవచ్చి కాఁచియున్నారు.

ఋతు—రానిమ్ము.

[ప్రవేశము : నలుడు (వికృతవేషముతో)].

నళ—ఋతుపర్ణ రాజ్యకంఠీరవా! అభివాదనము.

ఋతు—(స్వగతము)

కం॥ భూరియశుండుగ నా కీ
వీరుఁడు కనిపించె నెందు వెలయునె యిట్టి లా
కారము ఘోరము తేజ మ
పారమితం డెవ్వఁడో నా పరికింపంగన్ ॥

(ప్ర:) మానవ శ్రేష్ఠా! నీ వెవ్వరవు ?

నళ—రాజమార్తాండా! నేను పాచకవిద్యలో నైపుణ్యము గలవాఁడను, అశ్వశిక్ష సయితము కొంతయెఱుఁగుదును. ఏరాజువద్దనున్నను మనసునకెక్కునట్లు వంటచేయనేరుదు.

ఋతు—అయ్యా ? నీవే రాజునొద్దనుండినవాఁడవు! నిక్కము వచింపుము.

నళ—రాజేంద్రా! నిక్కమే వచించు మానవుఁ డెవ్వఁడు కలఁడు? అదిగాక కాలము చాలనివేళ సత్యమాడినను వికటితమై దోఁచును—నలరాజునొద్ద—

ఋతు—ఆహా! నలరాజునొద్ద నున్నవారందఱు నాకుఁబరమాప్తులు. అయ్యా! నీ పేరేమి ?

నళ—దేవా! నా యిప్పటిపేరు బాహుకుఁడందురు.

ఋతు—" ఇప్పటిపేర " నెదవేల ?

బాహు—ఆ రాజన్యుఁడు నాయెడ నభేద సతిప్రత్తిగలవాఁడై తనకోరిన పేరు నాకిచ్చియుండెను. ఇప్పుడు దానిఁ దలంప నేటికి ?

ఋతు—బాహుకా! నీవాతని యాడిగ మెప్పుడు విడిచితివి ?

బాహు—ఆరాజునకు రాజ్యచ్యుతియను దుష్ప్రాప్తికలిమి నాకు నష్టిప్రాప్తియే లభించుటఁ జేసివచ్చితి. బహుదినములందువాఁడఁగాను కొన్ని నాళ్ళలోనే దాస్యముక్తుఁడనైనను దేహముక్తుఁడనైనను గావలయు.

ఉ॥ సంతతసత్కృపాగుణ విశాలుఁడు శ్రీఋతుపర్ణ మేదినీ
కాంతుఁడు సాశ్రితవ్రజవికారవిదూరుఁడు నాదిగంత వి
శ్రాంతముగాఁగ నీయశము చాలమికల్గినయట్టివేళ నీ
చెంతవసించి యూడిగము సేయఁగవచ్చితి నాదరింపవే ॥

ఋతు — హా హా! [illegible] వార్ష్ణేయా! [illegible] (బాహుకుడు వార్ష్ణేయుని [illegible] వార్ష్ణేయుడు బాహుకుని [illegible])

బాహు — వార్ష్ణేయా! [illegible]

ఉ॥ ఆకులపాటుతో దురపిలుచు [illegible] విప్ర [illegible]
[illegible] సిరిగాదె నీసతి క్షమంగా [illegible] చేనాబిడా
దమయంతి సతిగూర్చి గాదె యెప్పుడున్నన్ని లోకించవో
భ్రమనా [illegible] మాటిచితో వార్ష్ణేయచోద్యంబగున్ ॥

వార్ష్ణే — రాజేంద్రా! నే బాహుకని [illegible] పకము లేదు. ఆయన ధ్వనిమాత్ర [illegible] వినుచున్నది. [illegible] అందులో వంటల [illegible]

బాహు — ఇదేల వార్ష్ణేయా? దమయంతి [illegible] చెప్పుడు వృత్తాంతము చెప్పుము గదె లేదా?

వార్ష్ణే — బాహుకా! [illegible] ఇన్నిదినములు రాజ నివాసమున [illegible] లిగియున్నను [illegible] పతివ్రతాతిలకమై రాజాధీశ్వరియైయున్న [illegible] దమయంతి [illegible] పిలిచెదవు. దమయంతీ జీవియాసకలయా.

బాహు — వార్ష్ణేయా! క్షమింపుము. వంటలవానికి నాకేటి నాగరికము? అదిగాక యానలరాజునకు నాయొద్దనున్న యశేషగుణములను [illegible] దేవిని నేనప్పుడు పలుచుచుంటి. [illegible]

ఋతు — బాహుకా! నీవు నలరాజునొద్ద నెన్నాళ్ళుంటివి?

బాహు — రాజేంద్రా! పుట్టినది మొదలు [illegible] ని యా రాజమ్ము [illegible] కొలుచుచుంటి అది యిప్పుడు తలపోయ నేల?

క॥ అస్పృశ్యంబు గాని [illegible] నాడు సేవ ప్రియమైనను న
న్నునిచికొనుము నీ [illegible] బున ననుమానించితేని పోయెద నధిపా ॥

ఋతు.—[illegible] ? [illegible] రాజ
[illegible]
[illegible]
ఋతు.—[illegible] (నిష్క్రమింతురు).

—(ద్వితీయాంకము సమాప్తము.)—

శ్రీ

చిత్రనళీయనాటకము.

తృతీయాంకము.

ప్రథమరంగము.—అడవిలో ఋషులయాశ్రమము.

[ప్రవేశము : బృహదశ్వుడను ఋషియు మఱికొందఱును]

(ఋషులు మంత్రపఠనము చేయుచు, అగ్నిహోత్రములు వేల్చుచుండ)

అనుబంధము ?

తెరవెలుపలి ప్రవేశము : దమయంతి (దూరమున)

వసుధావృత్తము.

దమ.—† కరుణాభరణా ధరణీరమణా తరమే విడువం బరమాదరణా
మృగపాళులలో దిగులొందఁగ నీ వగఁ జేయఁగ నీ వగునే సుగుణా
అటవీస్థలిలో నిటు పాసిన నంగన కా దిక్కెవ్వరు నెట కేఁగుదునో॥

(ఋషులను జూచి) ఆహా! ఇందెవ్వరో తపోధనులగు ఋషిసత్తము లున్నట్లున్నది. పోయి దర్శించి కొనియెదను (పోయి)

కం॥ ఓ ఋషి చంద్రవతంసములారా సదశాంతగుణులారా నియమా
చారుల రగుమీకు నమస్కారము లొనరించెదం దగం గైకొనుఁడీ॥

ఋషులు.—దీర్ఘసుమంగళీభవ (అని యాశీర్వదింతురు)

1-ఋ.—అమ్మా! నీ వెవ్వరి దానవు ఎక్కడికేఁగుచుంటివి ?

2-ఋ.—అమ్మా! నీవు రాజాధిరాజపుత్రివలె నున్నావే— ఏ కారణమున వచ్చితివి ?

3-ఋ.—అమ్మాయీ! నిర్మానుష్యమైన యీ యరణ్యమున కెట్లు ప్రవేశించితివి ?

---

† ఇది కోలాట, తోడి రాగము, ఆదితాళముగా పాటగా రచియింపఁబడెను.

బృహ— క౦॥ లలనామణి నీచరితము తెలియుంగాని సూక్ష్మదృష్టిన్ వా
నలుని రాణివి దమయంతివి యీపోలు పారంగ భీమరాజ పుత్రివి కావే!
క॥ ఘనవేణి కల్కి ప్రేరణఁ బ్రసూనవిభుండు జ్ఞాతిరచిత మాయాద్యూతం
బున రాజ్యము నోడి కానలకు నిను బో చనంగ నలుని నెరుగవు కాదే!

దమ.— [illegible]

చ॥ కుటిలకిరాతకామిభుని కుంజర మించుక తపోబలంబునన్
కరుబరిరాక్షసు తనవుఁగాల్చఁగ భూతభవిష్యదర్థముల్
ధరణిని గాంచుయుంటి యుదంతములన్నవి మిమ్ముఁజూడ దు
స్తరదుఃఖమాంబులోతెఁ గడుధన్యతమీ తెనర్చి పస్సిద్ధిగా।

అమ్మ గ్రహించి వానిన్ [illegible]

మ॥ ఒకనాఁడున్నను బాయఁడెన్నఁడును గోపోద్యోగముం గానఁడ
త్యకలంకంబగు కూరిమిన్నలుచు నా ప్రాణేశుఁడేమాయెనో
వృకశార్దూల ఘనాటవిన్విడిచి తానెచ్చోటికిం బోయెనో
యకటా నావిభునిక్కువ న్దెలిపి యత్యంతంబు రక్షింపరే ॥

బృహ— క౦॥ ద్వైపాక్షజనుల సుల్లంఘ్యము
దౌర్వార్తల నెంత తెలిసియున్న నెరుకగా
భావము ప్రవర్తింపఁగా
దీవిధిమానవమయ మొనరు నెఱుఁగవెతనయా ॥

దమ— తాపసోత్తమా ! నేనాయనుము నెఱుఁగవిద్యాఁగాను విరాగదుఃఖము
సహింపఁజాలక యడిగితిని అయిన మతిరోయుక్తి చెప్పవచ్చునా ?

బృహ— అడిగెదవా ?

దమ— ఉ॥ అంకముఁజావనుంటిని ఘనాటవినయ్యెడనన్ను బట్టి దు
ర్వికరముఁ దనుఁడిచెను పెంపవిధంబుగనంత నొండెనా
యాఁకలియింకఁజచ్చు తెఱఁ గారయమీర తెఱుంగుమందులన్
బ్రహ్మాండమున సజావ నొకమందు రక్షింపనాకొనంగరే ॥

బృహ— [illegible] ॥ హరిహరి ! [illegible]
యెంతమాటలాడితివి కనుగొంటిమి నీచరిత్రము
యుగ్రగుణములో నమృతరూపముగల్గి సురేంద్రునాజ్ఞ నీ
నిరవధికత్వదర్పము నీకునధీనముగానొనర్చె నీ
వరుఁడు నునిల్లు పాముగ నవరా దనరావకుమాటి

నల — అయ్యో దైవా

(అని మూర్ఛిల్లును)

1 బుడు.—[illegible] బృహస్పతీ !!

[illegible] కల్పించితి.

([illegible] యనిశిలుచును)

నల—(లేచి) హా [illegible] !

[illegible]

[illegible]

ద్వితీయరంగము—అడవి.

[ప్రవేశము : కిరాతులు-సార్థవాహులు]

అనుబంధము 31

1 సార్థ—భాగసురా ! [illegible] ?

భాగే—[illegible].

1 సార్థ—[illegible] ! [illegible].

కుచి—[illegible] ?

1 సార్థ—[illegible] ?

కుచి—[illegible].

[ప్రవేశము : దమయంతి—(దూరముగ)]

దమ.—సీ॥ నలువారువంచకోయ్యలులారా
యలులారపులులారహూడసేవలనుహీంశుఁ
దతగాత్రశేబర సుందరులార
దరులార తరులార చూడరే ధరణివిభునిఁ
దనరారుచిలుక జవ్వనులార వసులార
మునులార కానరే దినపతేజు
ఘనబలోద్దామసూకరులార కరులార
హరులార కానరే యవనిధవుని
ఆ॥ వె॥ సురుచిరాంగునెందుఁ జూడరే యలఘుభృం
గారులారదారులార శారు
లార కీరులార భీరులార చలన్న
మూరులార వనమయూరులార ॥

అనుబంధము ౩౫.

సార్థవాహులు (అంతట దమయంతిం జూచి భయమొందెదరు)

పాట-నాథనామక్రియ, రాగము ఆటతాళము.

అందఱు—అబ్బబ్బాయిదియేమోరావు మమ్ము
తబ్బిబ్బుపడఁజేసి ధైర్యముఁబాపు

1సార్థ-నగ్నచీరఁగట్టిచేయుబూచి గుండెదిగులుపుట్టించెడు గొప్పపిశాచి
2సార్థ-అక్షవిదయ్యో మెయుండవచ్చు దీనిబడియచేఁగొట్టినఁ బలుకకచచ్చు
3సార్థ-చాలురమీరాయిల్లుగాల ఇదిపోలేరమ్మకుఁ బుట్టిన బాల
4సార్థ-ఈ దురవిాపనికూల వట్టినాదు లేటికినిదివనలక్ష్మిచాల

అందఱు—అక్కా! అవ్వా! తల్లీ! అమ్మా! మాదిక్కురాకుమునీకు
మ్రొక్కు మాయమ్మా!

శుచి—ఏటికిలా మీరిట్లుచేసెదరు? అవ్వా! నీవెవ్వరవు? ఈయరణ్యమున నొంటిగా నేలయున్నావు?

దమ—అయ్యా! నేను నలునిభార్యను. దమయంతియను దానను. పతి నన్ను బాసి పోయిన నీయరణ్యమున గత్యంతరముగానక తిరుగుచున్నాను.

శుచి—అమ్మా! నలుఁడెవరు? నిషధదేశపురాజా?

దమ—అతఁడే

శుచి—అయ్యో! అతఁడు రాజ్యచ్యుతుఁడైనాఁడని విని మిక్కిలిదుఃఖపడితిని. నేను వ్యాపారార్థినై నిషధకువచ్చియున్నపుడాతని గుణములు వినియుంటిని. నీవు మాతల్లివి సుమా.

దమ—మీరెక్కడికి బోయెదరు?

శుచి—ఈరాత్రియిందేయుండి యుదయమునఁ జేదిపురమునకుఁ బోయెదము.

దమ—నేనును మీతో రావచ్చునా?

శుచి—అడుగవలెనా? భాలేసురా! ఈయమ్మగారికి ప్రదేశమునఁ బడక వేసియుమ్ము.

దమ—అయ్యా! నాకుఁ బడకయేమియు వలదు—ఈ నేలపైననే శయనించెదను.

శుచి—నీ యిష్టము.

(సార్థవాహులు శయనింతురు)

దమ—హా! దైవమా! నేనేమిచేయుదును. ఎంతమనమునకు ధైర్యము తెచ్చుకొన్నను నూరట కలుగదు.

మ॥ యతిచూడామణి నాకొగిం దెలిపె ఘోరారణ్యమందుండ మ
త్పతి కాకోదరదష్టుఁడై తొలఁగె రూపంబంచు నావార్తకు
ద్ధతిమూర్ఛిల్లితి నంతలోన ఋషి యంతర్ధానముం జెందె సం
గతియామీఁద మతేమటంచు నడుగంగా లేదె హా దైవమా—

శా॥ మన్నాథుండు భుజంగమంబడవిలో మాకొన్న కాలంబునన్
నన్నేలాగునఁ జీఱెనో విసికెనో నట్టాడెనో దూఱెనో
యెన్నాళ్ళయెనో యేమిపాటువడెనో యేమాయెనో యాతఁడిం
దున్నాఁడో యటు కాకయియ్యవనిలేఁడో ప్రాప్తి యెట్లున్నదో ॥

తే॥ గీ॥ ఐననూ ఆటగలిగెన వాక్యములనినఁ బలుకుచందము దలఁప "రూపంబుమాత్ర
మహిగిలెవ" నంచువచియించి రంతెకాదె యెంత విధమైన
నదిచెప్పకుండవారె ॥

ఆ॥ వె॥ తెలియునదియుఁగాక "దీర్ఘసుమంగలీ
భవ" యటంచునన్ను బలుక లేదె
ఋషులు పలుకుదప్పునే ప్రాణవంతుఁడై
యున్నవాఁడటంచు నెన్నుదాన ॥

ఉ॥ ఎక్కడనున్నవాఁడొ హృదయేశుఁడు దానసయంబుఁ దాల్చునా
నిక్కపురూపమున్న నవనీస్థలినంతటఁ గ్రుమ్మరింపఁగా
నిక్కువచిక్కఁగాని యిటు లెవ్వరుగానని రూపమున్న నే
దిక్కున నావిభున్నెమకఁ దీటెదునో గుఱుతింపఁగూడునో ॥

తే॥ గీ॥ మాయురే నాదుపూర్వజన్మమున నెట్టి
దంపతులఁ బాపి వారు దుఃఖింపుచుండ
నవ్వుచుంటినో యాపాప మివ్విధమున
నడరిపొక్కింపఁజాలదే విడువఁగలదె ॥

[ఏనుఁగులు ప్రవేశించి సార్థవాహులఁ ద్రొక్కను
వారఱచి నీల్గుదురు కొందఱు పఱువెత్తుదురు]

దమ—(ఏనుఁగుల కెదురుపోయి)

ఉ॥ వావిరిమందభాగ్యులకుఁ బ్రాపగువారికిఁ జేటువప్పదగ్
భావముదప్పకుండఁగఁ గృపాగుణమొంచక సార్థవాహులం
బావనభంగినన్ను గరిమంబునఁ గావఁగనున్నవారి నే
లావధియింపఁగుంజరములార ననుంగరుణించి చంపరే ॥

[పునః ప్రవేశము : శుచి]

శుచి—అమ్మా! నీవు బ్రతికియున్నావా ?

దమ—కం॥ మానకవిధి సంకటములఁ
బూనియనుభవింప బ్రదుకుపొమ్మంచురహిన్
నానొసట వ్రాసియుండఁగ
నేనెట్లుఁజావఁగల వణిగ్వరవింటె ॥

శుచి—అమ్మా! దుఃఖపడకుము. జలాపేక్షచే నేనుఁగులేతెంచి పిఱిఁద్రొక్కి చంపె మనయత్నమేమున్నది? కొంచెము దూరముపోయియుండి తెల్లవారిన పిదపఁ బోవుదము. (నిష్క్రమింతురు.)

తృతీయరంగము-చేదిపురమున విపులాదేవి యంతిపురము.

[ప్రవేశము : విపుల, దాసి (గవాక్షమునొద్ద)]

విపుల—దాసీ! ఇదేమి? మనపౌరులందఱు మిద్దెలెక్కి మేడలెక్కి యిట్లు గుంపులై చూచుచున్నారు.

దాసి—అమ్మా! మనమృగశాలలోనున్న గంధగజము తప్పించుకొని మదమెత్తి కట్టువడకున్నది. దాని జూచుచున్నారు.

విపుల—అవునే ఎట్లు పోవుచున్నది యామృగముఁజూచితివా ?

దాసి—అయ్యో! చచ్చె! చచ్చె! చచ్చె!

విపుల—ఎవ్వరి వనితయో రమ్మనఁబిలిచినను వినక ఖడ్గమృగమున కెదురుగాఁ బోవుచున్నది. అయ్యో! అయ్యో!

దాసి—ఆమెకుఁ జెవుడేమో ?

విపుల—అహో! ఏమాశ్చర్యము! ఆమెను జూచి యామృగమే తొలఁగిపోయెను. ఇది దేవవనిత కాఁబోలు. ఆమెనిక్కడికిఁ బిలిచికొనిరమ్మా.

(కిటికీమూయఁబడి యవనిక యెత్తఁబడును. విపుల కూర్చుండియుండును)

[ప్రవేశము : దాసి, దమయంతి]

దాసి—విపులాదేవీ! నీయాజ్ఞ నీమెను బిలిచికొనివచ్చితి

విపుల — తరుణీ! ఏతెన్నఁ తెలుపు మదమెత్తి యెట్టివారికైనఁ జీల్చివైచు వాఖడ్గి నిన్నుగని యాలింగిస్తోవుట చిత్రముగదా!

దమ — తే॥ గీ॥ అమ్మరో దైవవిధియలంఘ్యమ్మనుమ్మ
కాలము దరింపరాదు నిక్కంబునుమ్మ
చావువలెనన్న వచ్చునే గావలదన
విడుచునే కాలగతిఁ జేసిపోదముచుండు ॥

విపు — ఆ॥ వె॥ మగువయిప్పుడేల మాటలాడెదవు నీ
చరిత్రమేమి నాకువెలుఁగునించె
మనుపపేక్షమాని మరణమునను నీవు
కడఁగికోరునంత కార్యమేమి ॥

దమ — ఆ॥ వె॥ భాగధేయమగుచుఁ బ్రాణమైదైవమై
పరఁగియున్న విభుఁడువాసిపోవ
వగలమిగులఁ బొగిలి మగనిఁ గానకయున్న
పడఁతికునికి యేల ప్రాణమేల ॥

విపుల — ఆర్యా! అట్లనా! వనితా నిరుపమ నాకు మిక్కిలి కరుణగలిగినది. నీవిచ్చటనే యుండుము. నీపతిని నే వెదకెదను.

దమ — చ॥ ఇరవుగగట్టువాలుపనియింత యెఱుంగుదుఁ జంద్రనాదులం
బరఁగనలందఁజాలుదు సుమంబులఁగట్టుదుగానియొందు నేఁ
బురుషులఁ జూడనోప వెలిఁబోవఁగఁజాల వ్రతంబునల్పుదుకా
నిరతమునమ్మయేకరణినీమది కెక్కమెలంగఁజాలుదుకా ॥

విపుల — తెలిసెనా? నీయిష్టమునకు వచ్చినపని చేయుదువఁట లెమ్ము. నీవుపని చేయకున్న సరేనే. నాయొద్దనే యుండుము. (నిష్క్రమింతురు)

తురీయరంగము-అడవిలోనొక సత్రము

వర్ణాదుఁడను బ్రాహ్మణుఁడందు శయనించియుండును.

[ప్రవేశము : సుదేవుఁడు.]

అనుబంధము 36.

సుదే—ఉ॥ క్రమ్మరిపల్లటిల్లితిని ప్రొద్దుననుండియుభోజనంబు లే
కిమ్మహితాటవిన్వలికి నేగెదుదాటియెటుంగఁగందమూ
లమ్ములుగాని యుంచిత ఫలమ్ములుగాని తుదకు విశుద్ధనీ
రమ్ములుగానిలేవె తిరుగమ్ములు నీడఁగఁబాఱెన్నఁడకు ॥

ఇదిగో యేమో గృహమున్నట్లున్నది. పోయి మాచెదఁగాక. (తట్టి) అయ్యా! చీఁకటియయి నందున గన్నులు తెలియవు ఎవ్వరిచ్చోటఁ బండుకొనియుండునది?

పర్ణా—ఇక్కడఁ జోటుదొరకదు.

సుదే—అయ్యా! దినమంతయు నాహారము లేక నడవఁజాలకున్నాను. పండుకొనను జోటుమాత్రమిచ్చినఁ జాలును.

పర్ణా—లేదు-లేదు-ఇంకొకచోటికిఁ బొమ్ము.

సుదే—క్రొత్తవాఁడైన బ్రాహ్మణున కింతచోటిచ్చినఁ బాపమువచ్చునా?

పర్ణా—పాపము రాదు-పుణ్యము రాదు-చోటు లేదు.

సుదే—ఇంతచోటున్నట్లున్నదే వెంటఁగట్టుకొని పోయెదవా?

పర్ణా—అవును-వెంటనే కట్టుకొనిపోయెదను.

సుదే—అయ్యా! బ్రాహ్మణుఁడనే.

పర్ణా—ఇక్కడ బ్రాహ్మణుఁడు కానివాఁడెవఁడు?

సుదే—నీవును బ్రాహ్మణుఁడవా? అట్లుండి యాఁకలిచే నలసియున్న బ్రాహ్మణున కీమాట చెప్పుదువా?

పర్ణా—ఇక్కడ నాఁకలిచేఁ జావనివాఁడెవ్వఁడు: నీకుదయమునుండియు బువ్వ లేకున్న నాకు నిన్నరాత్రి నుండి లేదు

సుదే—అయ్యా! నీకేటికి భోజనము లేదు? నీవెవరవు?

పర్ణా—ఆకథ నీకేటికి? నాతో సంబంధము చేసెదవా? పొమ్ము

సుదే—అయ్యా! ఈయంధకారమున నెచ్చటికిఁ బోవఁగలను? నాప్రాణములు నిలుచునట్లు లేదు.

పర్ణా—ఆ! హా! నిలువకుండిన నిచ్చటమాత్రము వానివిడువకుము. పనివారెవ్వరు లేరు.

సుదే—ఉ॥ కూళవు దుర్మదాంధుఁడవు క్రూరుఁడ వజ్ఞుఁడ వాత్మకర్మచం
డాలుఁడ వీవు పాపుఁడవె డక్కితివిందునలాఁతిచోటనో
బాలిశ నేఁడు భీమనరపాలకుఁ డేలువిదర్భయైన నీ
నాలుక ప్రీలకున్నె పరిణామము గలునె పేరునిల్చునే ॥

పర్ణా—(స్వ) భీమరాజా! విదర్భ! (తేరి) (ప్ర) అయ్యా! రమ్ము కూర్చుండుము. నాదియు విదర్భనే.

సుదే—ఏల్ల. మా విదర్భలో నీయట్టి బ్రాహ్మణ చండాలుఁడుండునా ?
పర్ణా—(స్వ) స్వయముట్లే యున్నది (ప్ర) సుదేవా !
సుదే—(మోదించుచు)
పర్ణా—సుదేవా !
సుదే—పర్ణాదా !
పర్ణా—అయ్యో ! ఎంతతప్పు చేసితిని. (ఆలింగన మొనర్చుకొనును).

పంచచామరము

ప్రదాత్రుణత్క్షుధామహోగ్రభావమేచిసారధీ
విదారణంబొనర్పఁగా వివేకమెంచలేక ని
న్నుదేవనిష్ఠురోక్తులాడి నొవ్వఁజేయు టెంతయు
న్నదిందలంపకోర్చియుందు నన్ను నాదరింపవే ॥

సుదే—పర్ణాదా ! నీటడుగుకొనవలెనా ! నిన్నుజూచినంతనే నాయాయాసమంతయుఁ దీఱె. క్షమాపణములెట్లు—చెప్పి—నీకథయేమి ? నలదమయంతులలో నొకరైనఁ జిక్కిరా ?
పర్ణా—సుదేవా ! దక్షిణదేశమంతయుఁ జుట్టివచ్చితి—ఎందును గానరైరి.
సుదే—అయ్యో ! ఇంక భీమరాజెట్లు బ్రతుకఁగలఁడు ?
పర్ణా—అయిన నీ యాన్వేషణ కార్యమును నిష్ఫలమేయాయెనా ? ఇంక మనమెట్లు భీమరాజునకు మోముఁజూపఁగలము ?
సుదే—పర్ణాదా ! పశ్చిమదేశమంతయుఁ నే వెదకివచ్చితి—ఇఁక చేదిపురమునకుఁ బోవలెనని యున్నాను. మనమిరువురమును బోదము. ఇచ్చెంతనైనఁ బానీయము దొఱకునా ?
పర్ణా—సమీపముననే తటాకమున్నది పోదము రమ్ము. (నిష్క్రమింతురు)

పంచమరంగము—విపులాంతఃపురము.

[ప్రవేశము : సైరంధ్రి (గంధము తీయుచు)]

అనుబంధము 37

సీ॥ ఎన్నఁడు నా దండఁ గన్నులారముదంబు
తోడ నా ప్రాణేశుఁ జూడఁగలుగు
నెన్నఁడు నా ముద్దు చిన్నారి సుతుఁగాంచి
యుంపు మీఱఁగఁ గౌఁగిలింపఁగలుగు.

ఎన్నఁడునాకూర్పు మన్నించుపితరుల
  నిండారుమదిఁజేరి యుండఁగలుగు
ఎన్నఁడునామది నెరియించిపొగిలించు
  నీ నీచతరసేవ మానఁగలుగు
తే॥ గీ॥ ఎన్నఁడిఁక దైవంబు నన్నేఁచుటుడిగి
  ప్రాపుగనుపించి బలుదయచూపఁగలుగు
నన్నియునుఁజిత్తకోరికలాయెఁగాక
  ఫలితమగునంచు ధైర్యంబెగలుగదకట !

ఒక్కటా! ఎందఱితోడనో యూడిగము సేయించి యెఱుఁగుదుఁగాని యొకరి కూడిగము జేసియెఱుఁగ. నాచేతులు బలు కాయలుగా చెక్కుదిచూచిన నానాథుఁడెట్లు సైరించుకొనును.

ఉ॥ నక్కొనుమోహమోహమున నేనిటునాథుఁడునాథుఁడంచునే
దిక్కునఁగల్వరించెదను దీటెఱుఁగంబిఁక నేటికూస నా
కెక్కడినాథుఁడేటిమరు లెన్నఁడువచ్చునదెట్లు చూచువాఁ
డక్కట బానిసంబెడయు నావిధిఁతప్పక వ్రాసియుండఁగా ॥

[ప్రవేశము : దాసి.]

దాసి—సైరంధ్రీ! రాజమాత విపులాదేవియెక్కడ ? నీవేమిచేయుచున్నావు ?
  ఇంతేనా నీవు గంధము తీసినది ?

సైర—చేతనైనంత తీసియున్నాను.

దాసి—పనివేళలోఁ జేతనయినంత యనఁగా నర్థమేమి? ఈ దినము మూర్గురు ముత్తైదువలకు గంధము కావలయునే నీవుగఁడెవ్వఁడు తీయవలయు ?

సైర—దాసీ! యజమానురాలైవ నన్నువదు. నీపనినిష్ఠురోక్తులేమిటికాడెదవు ?
  ఉదయమునుండి పుష్పమాలికలుగట్టియున్నాను. నాసుఖమున నేనుండఁగా నీవిటేల చేసెదవు?

దాసి—"దుఃఖమా" విపులాదేవికుమారునికి శుభావహమగు మహోత్సవమై యింటిలో పచ్చతోరణమైయుండ "దుఃఖమా" నీకు ?

[ప్రవేశము : విపుల]

విపు—దాసీ! ఏమిచేసెదవు ?

దాసి—విపులాదేవీ! ఈ సైరంధ్రికిఁ గావరమెచ్చైనది. నీవేమైన ననుము నీ వభయమిచ్చియున్నావు. దీనికిఁ బొగరెక్కినది.

విప్ర—ఏమి చేసినది ?

దాసి—సార్వభౌమ చక్రవర్తి పుత్రికి గంధము కావలెనన్న నిచ్చిన దీసి యున్నది గాదు. «అంతటిదానికి దివ్యరాజు పనికిపోవుచుండఁగా ఏ కుమారునికిఁ బ్రియమైయుండ దీనికి మోక్షమఁటఁ !

విప్ర—దాసీ ! నీ వెక్కడికేల వచ్చితివి ?

దాసి—ఏమెంత కాలమైనను నే నోర్వను ఈనాఁడిది గంధమంతయుఁ దీయక పోయిన నీయింటనుండఁ బనిలేదు. దీని బిగలఁగొట్టుకున్న నే నీయొద్దనుండను.

విప్ర—ఛీ ! నీ వెక్కడికేలవచ్చితివి ? తొలుతఁజెప్పుము.

దాసి—మంచిది. మనయింట నేఁడు జరిగిన పుణ్యాహవాచనమునకు, సర్వ శాస్త్రములైన యిద్దఱు వృద్ధబ్రాహ్మణులు వచ్చియుండిరి. మీయక్క గారియూరివారఁట. భీమరాజుగారొద్దనుండియు వచ్చియున్నారఁట. నీతో మాటలాడను నిలువఁబడి యున్నారు, పిలుపుమనుచున్నారు.

విప్ర—అయినఁ బోవుదము. (దాసితో నిష్క్రమించును).

సైరం—తే॥ గీ॥ మెలఁగి దేవులకెంతయు మెప్పుగాఁగ
పగిదినూడిగ మొనరింప వచ్చుఁగాని
ద్రోహ్యదాసుల మంచితనమ్ము నవడయు
నెంతయున సాధ్యమనుట నాకిపుడు తెలిసె ॥

ఆ॥ వె॥ వృజినభాషణముల నీదాసినన్నందుఁ
బలుకఁచుండఁ దిరుగఁబల్కితినేని
రాణిగటనెట్లుతోఁచునో దేవికనియింత
తలఁకుఁదాన నోర్వవలయుఁదాన ॥

ఇది యట్లుండ నీదాసి «భీమరాజ» నియె. ఏభీమరాజో ! «అక్కగారియూరు» నియె. ఈ దేవియక్కగారియూరేది ? నాకు మాతృష్వసగలదని వినఁగాని యాయమ నెఱుఁగను. ఊరు చేసినదిచటి. భీమరాజు మా తండ్రియేయుండునా ? అయ్యో ! నాకేలయీకట్టియాశ ? అహో ! నాయెడమకన్నేటికదరుచున్నది ? నాకు నేత్రమదరిన శుభముగాఁనియు నొక్కసాంధ్ర ప్రయాణము కలుగునియుఁ బెద్దలు చెప్పుదురు. శుభమామాట దూరమాయెగదా ? ఇంకఁ బ్రయాణము—

తే॥ గీ॥ «దేవివలసిన గంధంబు దీయకున్నఁ
బురము వెడలింపుము» నిపల్కెనరసి దాసి
కోరికలఁబొంగి పనిసేయకూరకున్నఁ
గలుగనియ్యెడని ప్రయాణకారణంబు ॥

(అని గంధము తీయుచుండ యవనిక పడును.)

షష్ఠరంగము-విపులాంతఃపురమున వాటికయొక ప్రదేశము,
విపుల-సుదేవుఁడు-పర్ణాదుఁడు-కూర్చుండి యున్నారు.

ప్రక్కన దాసి యుండును.

విపు—ఇట్లయిన నింకేమి చేయవచ్చును ? మాయక్కయు బావయు నెట్లు జీవింపఁ గలరు ? అంచిత భాగ్యలక్షణధన్యయగు దమయంతికిట్టి పాటువచ్చెను ! ఆ కిన్నియను నేనాఱు నెలలయీడుగల చిన్నదానిఁ జూచియుంటిని. విధాతా కాలమంతయైనను వచ్చుటకు నాపతి మిక్కిలి జాడ్యగ్రస్తుఁడైయుండి తరువాత, శోకమానసమున నె—

సుదే- అట్లుగాకున్న నీపనిమిత్తి వీరబాహుఁడు రాకుండునా? నీవు రాకయుందువా?

విప్ర—ఇప్పుడేమి సార్థకము? వారి వృత్తాంత మించుకైనఁ దెలియదా ?

సుదే—భీమరాజుచేఁ బంపఁబడి నేఁ బశ్చిమసీమయంతయు వెదకివచ్చితి. ఈ పర్ణాదుఁడు దక్షిణ మంతయుఁ జుట్టివచ్చెను ఎందును వారు చూడఁబడరు.

విపు—అయ్యో !

[ప్రవేశము : దూరమున సైరంధ్రి, గంధపుగిన్నెతో]

విపు—(సైరంధ్రి వెనుకకు జరుగుచున్నది చూచి) సైరంధ్రీ ! సంశయింపకుము. వీరు మాయక్కగారి యూరి వృద్ధ బ్రాహ్మణులు రమ్మ.

సైర—(సమీపించి) అమ్మా ! చందనము సిద్ధముచేసియున్నాను, ముత్తైదువలు వచ్చుచున్నారు.

(బ్రాహ్మణులఁజూచి) వారందఱు—

సుదే—(చక్కఁగ సైరంధ్రిఁజూచి) ఆహా దమయంతి! దమయంతి! ఏమి మాపుణ్యము

దమ—(తలవంచి కన్నీరునించును.)

విపు—దమయంతి? సుదేవా ! ఈబిడ దమయంతియా? మాయమ్మా! (అని కౌఁగిలించి దుఃఖించును)

పర్ణా—సుదేవా ! నీ వెట్లుగుఱుతించితివి ?

సుదే—అయిన నొసటనున్న చిహ్నము నెఱుఁగవా? ఆహా ! ఎంత సంతోషమాయె

అనుబంధము 38.

కం॥ పురములలో నడవులలోఁ దిరుగాడిన బాధ లెల్లఁ దీఱె బ్రమోదం
బరుదారెనేఁ డుకంటిమీ సురుచిరగతి నబలనిదె సుతీవంబుగఁదా ॥

ఆమెను మాటలాడింపుము. (దమయంతితో)

సీ|| నిషధపురంబు మానినదాదిగా నెట్టి పడరాని యిడుములఁబడితివమ్మ
నిరతంబుఁ బాయని నీమనోహరుఁ బాసి యిటులొంటిమైనుండ నేట్రికమ్మ
నళినాయతాక్షి నీనాథుండు నళరాజపురుహూతుఁ డతఁడెందుఁ బోయెనమ్మ
చక్రవర్తిలతాంగి సైరంధ్రివై యొర్లకడ నూడిగము సేయఁగంటివమ్మ
తే|| గీ|| ఉవిదయెచ్చోట నిన్నినాళ్ళుంటివమ్మ
చేదినగరంబు నీ వెట్లు చేరితమ్మ
నీచరిత మొక్కటియుమాకు దాఁచకమ్మ
యెలమి మైఁబూర్ణముగ వచియింపుమమ్మ ||

విపుల—(కౌఁగిటనున్న దమయంతిం జూచి) అయ్యో! మూర్ఛిల్లియున్నది. దాసీ! రావే సైరంధ్రి— కాదు దమయంతి—మూర్ఛిల్లియున్నది.

అనుబంధము 39

(దాసియు విపులయు దమయంతి నెత్తుకొని పోదురు)

(సుదేవుఁడు, పర్ణాదుఁడు నిష్క్రమింతురు)

సప్తమరంగము ఋతుపర్ణునాస్థానము.

ఋతుపర్ణుఁడు-మంత్రి-వార్ష్ణేయుఁడుఁ సుదేవుఁడు కూర్చుండియుందురు-ప్రక్కన సేవకుఁడు.

మంత్రి—రాజచంద్రా! ఈ వార్ష్ణేయుఁడడిగిన ప్రశ్నమునకు సకలతత్త్వవిదితుఁడగు బాహుకుఁడే ప్రత్యుత్తరమీవలయు.

ఋతు—ఔను. మంచిది. బాహుకుఁడేఁడీ?

మంత్రి—సేవకా! బాహుకుని బిలుచుకొనిరమ్ము. (సేవకుఁడు నిష్క్రి).

సుదే—బాహుకుఁడెవరు?

ఋతు—సుదేవా! నీవాతనిఁ జూడలేదు, నాయొద్ద బానసీఁడుగానున్నాఁడు. గుణమునందు యోగ్యతయందు నసమానుఁడు, అద్దేమివ్యక్తిరా.

వార్ష్ణే—సుదేవా! దమయంతీదేవి యిప్పుడెచ్చట నున్నదంటివి?

సుదే—చేదిపురమునుండి పర్ణాదునివెంట నామెను భీమపురికిఁ బంపితిని. ఇప్పటికిఁ జేరియుండును.

[ప్రవేశము : బాహుకుఁడు]

బాహు—రాజర్షిచంద్రా! నమస్కరించెదను.

ఋతు— బాహుకా కూర్చుండుము. ఇచ్చట నొకప్రశ్న గలిగె. బంధువియోగము గలిగినపుడు, ఏయాలోచనచే జీవులు దుఃఖమును వాయఁగలరనిచెప్పుము ?

ఉత్సాహావృత్తము

బాహు— ఎనసిసుఖమెఱుఁగనుభవించు నేనరుండుదుఃఖమే
యనుభవించువాఁడుగలఁడెయవనినేదివచ్చినన్
మనసులోనఁబ్రాప్తమనియు మఱియుదైవకృతమటం
చునుదలంచి శాంతిబొందఁజూడవలయుభూవరా॥

(సుదేవుఁడు బాహుకు నూరక చూచును-బాహుకుఁడు సుదేవుని నప్పుడప్పుడుచూచును)

† మత్తకోకిల వృత్తములు.

ఋతు— పోలఁజూడఁగనిట్టియుత్తమ బుద్ధికల్గునె యేరికిన్
మేలుమేలగునంతసించితి మెచ్చితిన్నిను బాహుకా

సుదే— ఏలమెచ్చెదవిట్టినిశ్చయమేరికైనజనించునే
కాలవేదినలావనీకుఁడె కామినీమణిఁబాయఁడే

బాహు— ప్రదనజ్ఞుఁడటంచుఁబల్కితి చాలునింతతలంపుమా
భద్రకారణముండకుండనభామనాగతిఁబాయునే

సుదే— క్షుద్రబుద్ధియె కాకయారసి చూడఁగారణముండునే
నిద్రవోయెడుకాంతఁగానల స్రుగెనెంతటిద్రోహియో

వార్ష్ణే— కానకీగతినానలావని కాంతునేటికి దూరెదో
యానరేంద్రుని నెఱుఁగుకవాఁడదయావిలాసుఁడు భూసురా

సుదే— అనితంబినియానతీమణి యక్కటా వివరింపఁగా
వీనులారఁగ నామె బాధల విన్న నేమనుచుంటివో—

బాహు— అలుకింపుము నాథుఁడొంత మహాపరాధ మొనర్చినన్
నీలవేణికిఁగాంతుచర్య గణించి దూఱుట చెల్లునే

సుదే— చాలుఁజాలుసఖేమి కావలె శాస్త్రిమిట్టిదికల్గునే
యాలినర్ధయఁబాసిపోయిన యాతనిన్ మఱిమెత్తురే

---

† ఇది హిందూస్తాని కాపీరాగము చాపుతాళముగల పాటగాఁ దొలుత రచింపఁబడినది

ఋతు.—మిన్న కేటికిఁ గోప మొందఁగ మేదినీసురపుంగవా
సన్నుతించఁ బధర్మసూక్ష్మము జాడ నతఁడు చెప్పఁగా
సుదే.—ఎన్నఁ గోపము లేదు భూవర యింతయుండిన మాటయే
(బాహుకునిఁ జూచి)
కన్నగాసతిఁ జూదమాడి యఖండరాజ్యమునోడిపోఁ
దన్ను బాయక వెంటవచ్చిన తన్విఁ గానలమానివేఁ
జన్న వాని సెబాసటంచుఁ బ్రశంససేయుదె బాహుకా
బాహు.—చిన్నవాఁడగు నున్నవాఁడగుఁ జాల నాకుఁ బ్రశంసయే
మున్న దూరకథగ్మభంగుల నుగ్గడించితి భూసురా.
రాజచంద్రా! ప్రొద్దుపోయె. నాపనికిఁ బోవలయు సెలవా?
మంత్రి.—మనకును వేళ యైనది.
ఋతు.—పోవుదము. (మంత్రితో బాహుకునితో నిష్క్రమించును).
సుదే.—వార్ష్ణేయా! ఈబాహుకుఁ డెవఁడు?
వార్ష్ణే.—నలునియొద్ద వంటలవాఁడై యుండెనఁట నేనేమో యెఱుఁగను.
సుదే.—ఇతఁ డెచ్చటఁ బండుకొనును?
వార్ష్ణే.—అచ్చోట-ఇదేలడిగెదవు?
సుదే.—ఇతఁడు మిక్కిలి విద్వాంసుఁడుగా నున్నాఁడు సంభాషింపఁగోరెదను
(లోపల „వార్ష్ణేయా” అని ధ్వని)
వార్ష్ణే.—ఎవరో నన్ను బిలుచుచున్నారు పోయెద (నిష్క్రమించును)
సుదే.—ఇతఁడే నలుఁడు కానోపునని తోఁచుచున్నది. అతఁడు విరూపుఁడై యున్నాఁ డని ఋషులు చెప్పినట్లు దమయంతి వచించె. నలుఁడు కాకున్న నామాటల కితఁ డిట్లు నలునిపక్షమున మాటలాడునా? ధ్వనిస్వ్వడియు నలునిదే యయి యున్నది. ఇంకనుఁ బరీక్షించి చూచెదను. (నిష్క్రమించును)

అష్టమరంగము—మహానసగృహము.

[బాహుకుఁడు, జీవలుఁడు నందు పండియుందురు]

బాహు.—జీవలా! నిద్రరాలేదా?
జీవ.—(నిద్రతో) వచ్చుచున్నది. ప్రొద్దెంతైనది?
బాహు.—అర్ధరాత్రము విశాతియుండలేదా?—జీవలా!
జీవ.—(గుఱ్ఱుపెట్టి నిద్రించును).

[ప్రవేశము: సుదేవుడు దూరమున]

సుదే—(స్వ)—అయ్యెడనె పండుకొని యున్నట్లున్నవి నేనింకే యుండెదను. (పండు కొనును.)

బాహు—ఈజీవలున కెంత వేగముగ నిద్రవచ్చెను! వానికేమి నాయట్టి వియోగ బాధ గలదా? సౌఖ్యముగ నిద్రించె. నాకు రాకున్నదిక దా? చంద్రోదయము కాకుం డియుం శిశిరరాత్రి యెట్లు రాజిల్లు చున్నది. అదే యాకాశమం దెల్లెడ మౌక్తి యములు చెక్కినట్లు నక్షత్రము లలరుచున్నవి.

సీ॥ సమయసంత్రివిక్రమా శాహారపరికలి
తాకాశపదక హీరాళులనఁగ
బ్రహ్మాదిదుర్జ్ఞేయ పరమేశమాహాత్మ్య
సానూచివిస్ఫుటాక్షరములనఁగ
ప్రచలదన్నాతుర వనజారివరసుధా
దానాగతామర సేనలనఁగ
ఘనరాజదర్శనాగతనిర్జరీకరో
చ్చలితముక్తామయాక్షతలనఁగ

తే॥ గీ॥ యామినీశీతకిరణోప యామమునకె
సంగఁజేకూటిచిన బాణసంచునందుఁ
కాల్చుబిరుసుల యంగారకణములనఁగ
గగనభాగంబునను దారకలు రహించె॥

సీ॥ మీపేరులడుగదే మెలఁతతారకలార
ఘనమధుమాస యామినులయందు
మిముఁగాంచిపొగడదే రమణిఋక్షములార
ప్రబలనిదాఘ శర్వరులయందు
మిముఁజూడఁగోరదే కోమచుక్కలారమే
లరసిప్రావృడ్విభావరులయందు
మిముఁగాంచియరలదే కమలాక్షియుడులార
విమలశరత్తమస్వినులయందు

తే. గీ. సుదతి నీగోళ్ళ కెనయె యీచుక్కలంచుఁ
బలుకమాచెలి నవ్వుఁగాభంబులార
యిన్నియును నాతలంపున కెగచి తెచ్చి
తాపమడరింపఁగతమేమి తారలార॥

కం॥ ఇన్నక్షత్రంబులెతా
పోన్నతిఁగలిగించెనన్న నోపుదునే "ముం
దున్నది మునళ్ళపండుగ"
యన్నట్లె దెపూర్వశిఖరి నబ్జుఁడుదోఁచెన్॥

సీ॥ అతనువిలాస రామానంతయోగవి
హ్వాలురైన విప్రయోగులుదలంకఁ
దవిలియథాశక్తిఁ దమమువారించుస
త్సంతతుల్చెలియించి కాంతిఁదోలఁగఁ
చటులారి నామనిశ్చలవిభాకరమాన్య
చక్రసంతతులు తేజంబుడింద
దీనమమృతాసక్తి నినుసేవ రాజిల్లు
కమలాళి విమల భావముఁదొఱంగఁ

తే.గీ॥ కుజనసంతానములకును కుముదతతికిఁ
బంకజాతమార్గణక ప్రభంజనులకు
మధుప పరిపుష్టచయములమనుచు మధున
కరుముదమునిండ నీనిశాచరుఁడు వెడలె॥

తే.గీ॥ నేను మిత్రుఁడననివచ్చి పూనియొకఁడు
పగలుఘటియించి మిమ్ముఁజేష్పఱచునొకఁడు
రాజునని తారలార పోరాయుఁగళలఁ
దనరదెందును సుఖము సత్సంతతులకు॥

ఉ॥ ఆద్రిరచందమామ బహుళాష్టమినాఁడె నగంబుమీఁదనే
యుద్ధవిడింగలంచితి వియోగులసత్తతి కాంతిఁబ్రుంగఁగా
నద్దితినై జదుర్గుణమయారె యడంగునె యెంతచిక్కిన
న్దద్దతిఁద్రాఁచు చావనయినన్విషభావము మాననేర్చునే॥

చ॥ ప్రవిమలశీతలత్వమది పైనని లోన నస్ద్రవాగ్నల
చ్ఛవిఁగనికాల్చుక్రూరుఁడవు చక్కెరపూఁతవిసంబ వెంతయు
న్నివురునడాఁగు వేడిగలనిప్పుకవబ్రము చక్రవైరివా
కువలయమిత్ర నీకుఁదడిగుడ్డల గొంతులుగోయు చందముల్॥

ఉ॥ క్రించుఁదనంబునగ్గలుమరీతి వియోగుల కెల్లపాట్లుగ
ల్పించితి వెందఱెందఱో శపించిరి చావవదేమిచిత్రమో
ప్రాంచితనిర్జరాళికమృతాన్న మొసంగెదు నింతపుణ్యమా
ర్జించుటఁజేసికాదె తెలిసెన్ గడిగండముఁగాచు చందముల్

మ॥ నిరతంబున్ గృశుడై వియోగిజనముల్ నిందింపఁగాఁ గల్మష
స్థిరతన్ దిట్టఁగఁజత్తురే సుదుఁడురే దీపింపఁగానన్నధి
ర్యరతింబాంథులోనర్చు శాపఃతతిన్ హాస్యంబు గావించెదే
మిరనేనింతయొఱుంగఁజాలనొకో నీమిాసాలలోనవ్వులన్॥

తే॥గీ॥ ఏలగంతులువైచెద వేఘనుండు
కలుగునో నినుముంచి నీకాంతి యడఁప
నెట్టిపెనుబాము మ్రింగునో యెవ్వఁడెఱుఁగుఁ
గడచిబ్రతికినవారలు పుడమిఁగలరె॥

తే॥గీ॥ వేఁడుకొనఁగక్షమించిన విధముఁజూపి
మదనుఁజేసస్త్రలను బిలిచెదవెక్రూర
దొంగలకుఁదల్పునదీసి దొరనులేపు
చందముఁలునీవెకావె యోచందమామ॥

కం॥ పోరాములు తగ వేరా
షరాపలదిటకు నేఁచ విధుసుకుమారా
మారా మముషననీరా
నీరాయిసిమాని కరుణ నెక్కొనిపోరా

కం॥ వరమానుతయాదరమా
దరమారఁజెలంగివచ్చెదవు పోత్రరమా
తరమా యిది సుఖకరమా
కరమాఱడియడర నేఁపఁగాఁగావరమా॥

సీ॥ పలుఁగాకిఱేయి వెన్నెలలుగాచి నీతల్లి
యలుఁగాల్చి బలుకంపనిడఁగ లేదె
కనుగాలి నిచ్చెలి నినుగాల్చినవిరోధి
కనుఁగాంచుఁదలనెక్కి యాడలేదె
లలిఁబాపఁబు లవేఁడివెలిఁబారఁగా
నీమతొలిబాణమును మంటఁగలుపలేదె
తలదిమ్ముగ్రఘటియింప బలుదోమ్ముగ్రనీనారి
వెలఁదమ్మి చెఱసాల నిలుపలేదె
తే॥గీ॥ యేమిచుట్టముశశినీకు మామయంచు
సంతసించెదు నీవైరి సద్దకుండు
ప్రేవుచుట్టమొ కాకున్నఁ బెట్టుచుట్ట
మో మమ్మంబార నారసి తేమనోజ॥

శా॥ వీరశ్రీలయకాలభీముఁడు హారాభిఖ్యుండునీవైరి బల్
క్రూరుండాతఁడోసర్పవచ్చుఁగఁకఁ జాకుంతుండు విశ్వంభరుం
డై రాజిల్లెడు తండ్రికిన్ సుతుఁడవై యాత్మైక జాతుండవా
మారా నీకగునే విరోధిజన సంహారంబు గావింపఁగన్॥
తే॥గీ॥ హరుఁడనీవాడిజడిసి ఫాలాగ్నిఁగాల్చి
తెగువనీసతి మెడత్రాడు త్రెంపఁజూచెఁ
జననిమారతిమంగళ సూత్రమహిమ
తెగియుఁదెగదయ్యె మా దురదృష్టమకట॥
తే॥గీ॥ నీవు నీమేనమామ చూఁ – రవము న
నిచ్చబాధలు చాలవే యేల నీదు
మలయభూధర పవమాను మఱియునీదు
బలఁగమును దాడివిడిచితి పంచబాణ॥
కం॥ చలమూని ప్రభంజనగతిఁ
గలకాలము కనుల నెందుఁగనఁబడకుండన్
మలయానిలపాంథుల నా
విలయానలుఁగతి దహించివిడిచెదనకటా॥

తే॥గీ॥ ఆశ్రియాశ్రమందు నెచ్చెలియగును మొదట
నాశుగుఁడవు సదాగతివబ్బిరింక
మారుఁడవు గృహీతజాతుండవు ధీరహితులు
కడఁగి పాంథుల మొదలంటఁగాల్పలేవ

ఆ॥వె॥ సాధనములులే వచంచలగతిలేదు
దృశ్యరూపమెఱుఁగ విట్టులయ్యు
భువనహింసచేసెదవు నీకెతగుఁగోల
లేనిపెట్టు త్రాడులేనికట్టు

చ॥ అనయములోనివాఁడవని ప్రాణపదంబుగ నెంచియుండుటం
బెనుపడనేఁచ రాకుమని వేడితినిన్ను సమీర నీప్రకం
పనగుణమేల మానెదవు పైపయినేఁచఁగసాగి తక్కటా
మనుకొని యింటిదీపమని ముద్దిడమీసలుకాలకుండునే॥

చ॥ కాముఁడు కామరూపుఁడు పికంబులు క్రోధగుణారుణాత్మము
లోనిముఁడు హల్లకప్రచయలోభుఁడు మోహాకరుండువాయువు
ద్రామదంబులంచలళితండము మత్సరభావమిట్టిచో
క్షేమమె విప్రయోగులు వసింపఁగభంగము గల్గకుండునే॥

సీ॥ ముదపూర నావిధుంతుదవేణిలేకున్న
నీచంద్రపరితాప మెట్టులడఁగు
సకలంక నాగిరీశకుచఁ గానకయున్న
నీయనంగవిదాహ మెట్టులడఁగు
దేవి నాభుజగరోమావళిఁగనకున్న
నీపవనునిథాక యెట్టులడఁగు
సకట నామృదులచంపక నాసరాకున్న
నియ్యళిభ్రమం బెట్టులడఁగుఁ.

తే॥గీ॥ బ్రావృడ్డంబుదకచ సాంకవప్రభూత
గంధి రామాంగిశరదిందు కాంతవదన
యెలమినాడండ లేకున్న నీమరాళ
శుకపిక మయూరములబాధ సుక్కఁగలదె॥

శా॥ నీరంధ్రద్రుమజాల శీకరమ్ముగోన్ని ద్రావక ప్రస్ఫుర
ద్ఘోరారణ్యమునన్ గలంగి తనవాఘుంగానలేకెంతయుం
గ్రూరాత్మ్యుండనిద్ధూతనో పొలసెనో రోదించెనో స్రుక్కెనో
యేరీతిం భరియించువాఁడ మదిలోనీతాపమేనక్కటా॥
తే॥గీ॥ అక్కటా మందభాగ్యుఁ డనై వియోగ
దీనదుఃఖమునకు మేరగాననై తి
నెల్లజీవులకును నిజతెల్లవాతెఁ
దెలివినాకింక నెన్నఁడు తెల్లవాఱు

అనుబంధము 40

కేవల—(ఇంతవరకుఁ జదివియుండి) భావుకా!—
భావు—ఆఁ! కేవలా! ఎప్పుడు చదివితివి?
కేవల—కొంతసేపయినది కాని, ఏభార్యయొకరు? ఏ వియోగమునకుఁ గారణ మేమి?
భావు—అయ్యో! ఇట్టి సురూపవతి భార్యయొక్కటియె తక్కువ
కేవల—మఱి యీదుఃఖ మేమి?
భావు—ఇది విరహాగవర్ణనము. ఇట్టిది గ్రంథములలో నుండదా?
కేవల—అట్లనా? ఇప్పుడేమి ప్రొద్దయినది?
భావు—సూర్యాస్తసమయము.

సీ॥ కమలాప్తధాత్రువేషము రాఁగబట్టిన
సురనాటకులతోఁపు తెరయనంగఁ
నినురాక సమ్మదమ్ముఁ బూర్వదిక్కాంత
కై సేయుసిందూర కాంతియనఁగ
మందేహుఁడురుభయం బొందఁజూచిన
చండకిరణునికోపంపుఁ గెంపనంగఁ
బుష్కరదర్పణంబున బింబితంబైన
బహుళోకనదవిభా పటలియనఁగఁ
తే॥గీ॥ బూనిమువ్వేలుపులయిక్కఁ బూజసేయ
సురలునూర్చిన బంధూకసుమములందుఁ
బొడలునెఱనికాంతి వాసుదయశిఖరి
వంబరంబున సాంధ్యరాగంబుఁ గంటె॥

మ॥ హరిణాంకుండిదె వెల్లఁ జాతె దరవుల్లాంభోజసద్గంధబం
ధురుఁడై మందగతిం జరించెఁ బవమానుండయ్యె దోఁచెన్ విభా
వరి లోనేఁబదియేడు నాడికలుపోవం బూర్వశైలంబునం
దరుణుండల్లదె యుద్భవించు నికఁ జండాంశుండు మార్తాండుఁడై.

జీవల— అయ్యో! ఆయువుఁబోవలయు.

హాహా— అవును - పోదము. (నిష్క్రమింతురు)

సుదేవ— (ముందఱికివచ్చి)

అనుబంధము 41

మ॥ ఖలిరేఖంటెనిగంటెసప్తజలధి ప్రావేష్టితాఖండభూ
లలనాధీశకిరీటవారిరుహ రోలంబాయమానప్రభో
జ్జ్వలతారిందమసూనుపుత్రపద సేవాప్రీతగోత్రాధవుల్
ఖళభూమీదవునాశ్రితౌఘకరుణా నవ్యావిభామాధవుల్ ॥

సీ॥ సార్వభౌమపదంబు సరణిమీఱినభోగి
వంటలవాఁడౌచుఁ బరగనేఁడు
పెక్కురాజులచేత మ్రొక్కులందినఘనుం
డొక్కరాజునకుఁ దా మ్రొక్కెనేఁడు
విమలాతపత్రముల్వేలయుఁగల్గినతేఁడు
వర్షాతపములకుఁ బడలెనేఁడు
కనుసన్నదొరలచేఁ దనయాజ్ఞగొనువిభుం
డలయకొక్కనియాజ్ఞ మెలఁగనేఁడు

తే.గీ॥ ఖడ్గపక్షోదండ ఖడ్గముల్వట్టువీరుఁ
డట్టిగరిటయుఁ గ్రోవియుఁ బట్టెనేఁడు
విపులకేసరి నక్కటాపిల్లఁ జేసె
నధమవిధమున నిట్టిదే విధికృతంబు ॥

సీ॥ పలుకుదునా నీవ నళుఁడటంచుఁ గాదని
చెప్పనా వయినేమి చేయవలయు
ధర్మమందునా విదర్భకును నీవిభుదిత్త
మేమ్మా నామాటపై నెట్లువచ్చు

ప్రాయించుతునాళమ్మెఁబరఁగ భీమునిచేత
యున్నికి నేమని వ్రాయవలెయు
రప్పింతునా వళుల నిచ్చుటకి
వచ్చిన కార్యమేభంగిఁ దనరఁగలదొ
తే॥గీ॥ యక్కటా యిదిసంకటమా యెనాకుఁ
జెలిసిలుండియు వ్యర్థమై తెలియకున్న
విధమై తనరారె విధిలేమి వెలయ నిందు
కేయుపాయము పరికింతు నింకమీఁద॥

ఆయిన నొక్కటి యోచించుచున్నది. అది విని భీమరాజుగాని దమయంతిగాని పాపపుబుద్ధియనుచురు. మార్గాంతరము తోఁచదయ్యో దైవమున్నాడు వారితోఁజేసి యాలోచింతుఁగాక. (నిష్క్రమించును.)

—(చతుర్థాంకము సమాప్తము)—



చిత్రనళీయనాటకము.

పంచమాఙ్కము.

ప్రథమరంగము-విదర్భలో భీమరాజునగరు.

[ప్రవేశము: భీముఁడు. దమయంతి. సుదేవుఁడు.]

దమ—సుదేవా! ఇది యెట్టిపాపము? ఇందుకు నన్నొడఁబడుమంటివా?

అనుబంధము 42

ఉ॥ వస్త్రమపహాసపతాపము విపత్ప్రిదమీనుఁడి విన్నమాత్రనా
పూర్వభవార్జితంబు లఘు పుంజములెల్ల ఘటించెనాకునీ
దుర్విధినేఁడు దానికిని దోడుగ నీకలుషంబువోలునే
సర్వవిధంబుల న్విబుధసత్తము చాలను వేయునేటికిఁ

సీ॥ తనరు పతివ్రతా ధర్మనిరంతయు వీటిఁ
బోవనీతలఁ బెంపుఁ బోలునొక్క
దైవంబుగా నెంచు ధవునెడ మది [illegible]
జేడి యుక్తిద్రోహాచరణ తగునె
ధర్మంబు నశియించు దలఁగుఁ బుణ్యా[illegible] సరి
తాపముద్భవమొందుఁ బాప[illegible]
నగుబాటు వాడము [illegible] గలుగుం [illegible]
మఱిమఱి జనియించు [illegible]
తే॥గీ॥ పోవనిచ్చుండనిముద్ర నా[illegible]
వచ్చెరాకుండె నామనో[illegible]
ఉండె లేకుండె నానాథు[illegible]
భాగ్యము సుషేవ యీ భ[illegible] నా[illegible] ॥

సుదే—
శా॥ అమ్మా యేటికి సంతసాన్ని జనలోకాధీశు[illegible] చం
దమ్మా హింపితిఁ గాక యట్లు పలుక నాకేమి సంతోషమే
యిమ్మార్గంబున గాక మేదినిఁ ప్రభుండివ్వేటికిన్ రానుపా
యమ్ముం బొంసిన జెప్పరాదె యిట్టులేలా భ్రాంతిఁ బొందెదో

దమ— ఛీ పనిపడి రొక్కకొమ్మ ఋతుపర్ణున కంపిన ?

సుదే— నిక్కమమ్మ
పనియని పేరుపెట్టి యటు వ్రాసెను ?

దమ— అదేటికి మే మనమ్ము ఖం
ఋతుజననాథుఁడున్నెడకుఁ బోయిన నెట్లగు ?

సుదే— పోయి ?—

దమ— పోయిరే
మొనరుప వచ్చునో యెఱుఁగ

సుదే— ఊరకయాడెదు పాయమద్దిరో

భీమ—

సీ॥ నీవెంతయూడిన నీయుపాయమునాకు
 — సూచింపఁగాదో సుదేవ
నీవన్న ... నీప్రావీణ్యభాషణమునఁ
 ... మ్మిత్రరాకయున్న
... భీముఁడుత్తమున్ ...
... మన్నుగలయుఁ
... ధరణీశులందఱు
... సవ్వి ...
తే.గీ॥ అకట రేపటి ద్వితీయ స్వయంవరంబు
 కొడుకుగల సార్వభౌముని పడఁతికరయ
ధరణినెందైన వింటిమే తలఁచినంత
 రో తప్పుట్టవె యీపని చేతఁగాదు॥

సుదే—మూఁడుదినములు యోచించినను మతియొక్క యుపాయము కలుగదు..
భీమ—సుదేవ! దీని కే కారణ మన్ముదురా?
సుదే—నీ చిత్రానుభవ ... సేలన్నారు?
భీమ—ఆశ్చర్యమని యెంచరా?
సుదే—అందునకే చూపవచ్చును.
భీమ—శాస్త్రవిహితమని యెంతురా?
సుదే—అందునకు నన్ను విడువుము నేనింకను కారణములఁ జెప్పఁజాల పోదము రమ్ము.
(నిష్క్రమింతురు)

ద్వితీయరంగము—ఋతుపర్ణకొలువు

[ప్రవేశము : ఋతుపర్ణుడు మంత్రి—వార్ష్ణేయుఁడు బాహుకుఁడు.]

ఋతు—బాహుకా! నిన్న నీవుచెప్పిన సాంఖ్యమతము మిక్కిలి శ్రావ్యము, సాంఖ్య యోగులకును భేదమేమంటివి?
బాహు—ప్రత్యక్షప్రమాణవాదులు యోగులు. శాస్త్రనైపుణులు సాంఖ్యులు; అయిన వారిద్దరికి ఫలమొక్కటియే.
ఋతు—అదెట్లు?

[ప్రవేశము : సేవకుఁడు]

సేవ — రాజేంద్రా ! భీమరాజునగరినుండి సుదేవుఁడు వచ్చియున్నాఁడు.

ఋతు — బాహుకా ! మొన్న వచ్చిపోయినయతఁడే కదా యీ సుదేవుఁడు? [illegible]

బాహు — కడుపున నేదో సంకటమవుచున్నది.

ఋతు — పోయి పండుకొనుము.

బాహు — అంతదూరమేమియు లేదు.

ఋతు — సేవకా ! సుదేవుని రమ్మనుము.

[ప్రవేశము : సుదేవుఁడు]

సుదేవా ! నమస్కరించెద-కూర్చుండుము. [illegible]

నలునివిషయ మేమైనఁ దెలిసెనా ?

సుదే — అది తెలిసియున్న నే నేల వచ్చుచుంటిని ?

ఋతు — ఆతని కేమైన నాపదకలిగెనా ?

సుదే — ఈజాబుఁ గాంచిన విశదమగును. [ఇచ్చును]

ఋతు — బాహుకా ! ఇందేమున్నది చదువుము.

బాహు — (జాబువిప్పి)

"శ్రీమద్రమానాథ చరణసేవాసమాపాదిత [illegible] పుణ్యవంతులై, [illegible] మానిత సత్కర్మనిరతులై, వివిధ విశేషరాజన్యవిదులై, బహుళాధ్వరవితాన కరణ [illegible] లై, ఇక్ష్వాకుకుల కలశపారావారనిధి పూర్ణిమాహిమాంశులై, అయోధ్యాపురీ సింహాసనాసీనులైయుండు, శ్రీ ఋతుపర్ణ రాజర్షి చంద్రులకు :—

విదర్భయందలి భీమనాముఁడు నమస్కారణ పురస్సరముగా నొనరించు విజ్ఞాపనము. రాజర్షితిలకా ! నేను చిరకాలము సంతానరహితుఁడనై యుండి మహాత్ముఁడగు దమనమునీశ్వరునాశ్రయించి యతని యనుగ్రహమునఁ బుత్త్రులతోఁ బాటు దమయంతి యను పుత్త్రికఁ గనియుండుటయు, గుణకటాక్షము కలిమి నాకన్నియను, సత్యవచోనిధియనియు, సిద్ధకీర్తియనియుఁ బ్రసిద్ధుఁడైన శ్రీనలచక్రవర్తికి వివాహితఁ గాఁ జేసియుండుటయు, ఆ దమయంతికి సుతోదయమైన పిదపఁ గొన్ని దినముల కాచక్రవర్తి విధాతృవశంబున క్షాత్రప్రేరిత మాయాద్యూతమున రాజ్యసర్వస్వము నోడి కట్టుబట్టలతో భార్యాసహితుఁడై పురము వెలువడిపోవుటయు, ఆ మహారాజు విధిప్రేరితుఁడై మహాగహనమున దమయంతి నెడఁబాసి యెందో చనుటయు, దమయంతి దురంతచింతతో నవసిన బడరాని పాట్లు పడి తుదకు దైవవశమునఁ దనమాతృష్వసృగృహమున సుబాహుపుత్త్రికవద్ద, సైరంధ్రిగాఁ గొలుచుచుండి తదన్వేషకులగు బ్రాహ్మణులవలన గుర్తింపఁబడి నాయొద్దఁ జేరుటయు నీవిషయములన్నియు లోకవిదితములై యుండినందున మీకును దెలిసియుండవచ్చును. నా జామాతయగు నలరాజును వెదకి తెచ్చుటకు నాచేఁ బంపఁబడిన బ్రాహ్మణులు, ఆసేతు హిమాచలస్థల బృహదుద్యానములను [illegible] గల దేశ, నగర, పట్టణ,

గ్రము, జనపద పట్టణ [illegible] నగరాకర కాంతారాశ్రమాదులన్నియును వెదకి కానకవచ్చితి. నామొఖము, నాయట్టిదుఃఖము ననుభవించినవారికిని యీశోకమిట్టిదని యూహింప శక్యము కాదు. [illegible] యుతర లక్ష్యము తెలియఁజాలదు ఈ సంకటము పోఁగొట్టుటకై [illegible] శాస్త్రవేత్తలును సంపన్నులైన యఖిలవిమల భూసురశ్రేష్ఠులతో నాలోచించి, [illegible] గల శుద్ధపంచమి కుజవారమున రాత్రి పదునాల్గు గడియలకు [illegible]—"

ఋతు—బాహుకా! ఏల [illegible] రకున్నావు? ముందేమున్నది? చిత్రముగానున్నదిగదా?

బాహు—[illegible]! నా కన్నులు వచ్చుట కానరావు.

ఋతు—అయ్యో! [illegible] ఇట్లయ్యె? వెద్యులఁబిలిపింతునా?

బాహు—[illegible] కొంతసేపున కదియే నిలుచును.

ఋతు—మంత్రీ! ఈ జాబు [illegible].

మంత్రి—(తీసికొని) " పుష్యలగ్నమున దమయంతికి ద్వితీయస్వయంవరము జరుపునట్లు నిశ్చయము చేసియున్నారు "

బాహు— (నిష్క్రమించును)

ఋతు—సుదేవా! ఇదేమివార్త

సుదే—ఏమి?

ఋతు—ఇదేమి ద్వితీయస్వయంవరము?

సుదే—ఏల?

" నష్టే మృతే ప్రవ్రజితే క్లీబే చ పతితే పతౌ
పంచస్వాపత్సు నారీణాం పతిరన్యో విధీయతే "

• —మంత్రీ! మన పురోహితులు రాలేను.

[illegible] విచారమున నేను గావలసినంత వాదింపఁగలను.

అనుబంధము 44

సుదే— సీ॥ ఘనసతీగుణము పెంపున మున్నె తావళి
ధారుణీశుని మదిఁగోరుకతన
[illegible]ఘుడీంద్రుఁడువచ్చి తనపాణివేఁడన
గన్నకాంగి వినదయ్యె ననుచుమింటి
పులఘుపతివ్రతా తిలకంబు దమయంతి
యనుకీర్తి జగమెల్లనల్లుకొనియెఁ
గడునబ్బు[illegible] వింతగాదో[illegible]భూదేవ
తిలకనేఁడీవార్త వెలసెననినఁ

ఆ॥వె దనరఁగొంకులేక దమయంతి మనసార
దీనికిప్పుడు సమ్మతించినదియె
యవనినాథకోటి కనువార నాభీమ
రాజె యిట్టికమ్మ వ్రాసినాఁడు॥

సుదే—పూర్ణముగాఁజదువుకొనుఁడు

మంత్రి— —ద్వితీయస్వయంవరము జరుపుటకు నిశ్చయించి యున్నాము—కాఁబట్టి భవాదృశులగు రాజవరేణ్యు లీ స్వయంవరమున కాహూయమానులు కాఁబడుచున్నారు.

విదర్భ
మార్గశిర బ॥ ౧౧
భానువారము

ఇట్లు విన్నవించు
"భీముఁడు"

ఋతు—(జాబుచేతఁ దీసికొని) భీమరాజు వ్రాలును . . . "రాఁగలశుద్ధ పంచమి"—ఎల్లుండియే స్వయంవరమా? . . . పోవచ్చును?

సుదే—మీ బాహుకున కశ్వహృదయము తెలియునని యు నూఱుయోజనము లైన నొక్క దినములోనఁ బోవునటు రథముగడపఁగలఁడనియు నీవే నాఁడు గ్రహించితివే.

ఋతు—ఔను. బాహుకుఁ డేఁడీ?

మంత్రి—పిలిపింతునా?

ఋతు—వలదు. రేపు తొలిజామునఁ బ్రయాణమున కాయితము కమ్మనుము. తన యశ్వహృదయము మాహాత్మ్యముఁ బ్రకటించుట కిదియే యదను. ఈ వింత చూడఁగలము. సుదేవా! భోజనము వేళ యయినది లెమ్ము (నిష్క్ర—)

తృతీయరంగము-ఋతుపర్ణునిలోగిలి
[ప్రవేశము; బాహుకుఁడు. (జాబుతో)]

బాహు—హా! హా! దమయంతీ!

అనుబంధము 46

సీ॥ నాథనామక్రియా నవ్యమై ఖర్భభామ
నన్ను బాయవటంచు నమ్మియుంటిఁ
గల్యాణియిటు క్రూరకార్యంబుగావింపఁ
గలవంచుఁగ . . . నఁ దలపఁనైతి

నారభిదురపాణి యావాసమునసుండి
నరకసీమను ద్రోయుకరణియయ్యొ
మోహనాకారు నీముద్దు కుమారుని
నైన విచారింపవైతివకట
తే॥ కానడాయుమృగావళిఁ గనకపాయు
క్రించుదనమున కిది ప్రతిక్రియయొనాకు
భూవరాళి: గఁతుఁదలవంపులు ఘటించి
గుట్టలకు నన్ను దోలితే కువలయాక్షి॥

అహో! ఇది కలయో కల్లయో తెలియఁజాల. నాసంతాపమున కెన్నఁటికైన పేర గలుగునని యెంచియుంటిఁగాని యిట్లానని యొక్క నాఁడుం దలంపను. నాదమయంతి యిట్లు నన్ను ననిశలనైన నెంచియుంటినే? ఆహా! స్త్రీజనము నెంతైన విశ్వసింప వచ్చునా? ఎంత సాహసము! ఎంత మాయదారితనము! సార్వభౌముని భార్యయనిపించు కొని యొక కుమారునిఁగని యిన్నాళ్ళకిపుడు స్వయంవరమా! నాపైనెంత ప్రేమయున్న ట్లు నటించుచుండెను. ఆహా! ఒక్కరీతినేల యనవలె? నట్టడవిలోఁ గట్టుకొని తోడ్కొనివచ్చిన నన్నే యనుకొనక పోయెను. ఈమె నేవ్వఁడు వెన్నుఁగడా దమయంతి విదర్భపురిఁ జేరినదని చెప్పెను. సంతసించితినే. పదవిఁ బాసి నీచస్థితియున్న నేను విసర్జించి పోవఁగలనని సంకోచించుచుంటివా, యోచించి యోచించి యిట్లయినను మా దమయంతి యొద్దకుఁ బోరాదనని నిన్నఁగదా నిశ్చయించితి? ఇంతలో నిది యెట్టిపాటు కలుగునే! అయ్యో! ఈస్వయంవరమునకు నన్ను రమ్మనుచున్నాఁడే యీఋతుపర్ణుఁడు. నేనెవ రితోఁ జెప్పికొందును.

హా! దమయంతీ! నీవలుని నిట్లు పరిభవింతువే? అపుడు జూదమాడుటకు ముందటినాఁడుద్యాన వనమున విహరించుచో నాడినమాటలంతలో మఱచితివా! నీవు మఱియొక్కనిఁ జేపట్టిన నాముద్దుకుమారు నేమిచేయఁ దలంచితివి? కుమారా! ఇంద్ర సేనా! నీపై మోహము సహితము దమయంతికిఁ దీరెనా?

అక్కటా! నేఁడెట్టి దుర్దినము. ఎంతమాటపెంటినీ! దమయంతీ! స్వయంవరకాల మున దేవేంద్రుఁడంతటివాఁడు వేఁడినను వలదని నన్నుఁ జేపట్టలేదా? నిషధపురము చేరి నమొదలుకొని నిమిషమయిన నన్ను బాయఁజాలనని కారణమున తలిదండ్రులెంత వేఁడి కొన్నను బుట్టినింటికైనఁ బోవకయుండలేదా! దుర్ద్యూతమున రాజ్యసర్వస్వము నోడిన ను "నీవాకఁడు ప్రాణముగట్టిగానున్నవాఁడ వింతయేచాలు" నని ధైర్యము వహింపలేదా? పురమువాసి నే వచ్చునపుడు పుట్టినింటికిఁ బొమ్మని నేనెంతచెప్పినను మానక చిన్ని

కుమారుని సైతము విడిచి నావెంట రాలేదా ? పత్నులు నాకనేకులు. వారించినప్పుడు తన వస్త్రములోని భాగము నాకుఁగట్టనిచ్చి యాఁగలేక నేను దుఃఖింపఁగా “నాథా ఎట్టియాపదలు వచ్చినను లెక్కసేయక మనమెడబాయకుండుటకు మోహబంధమునను దొడుగాముననవు కనుఁజెలఁగి యొక్కటిగ నిరుగురము సంతోషించెదము” అనిపల్కి నాదుఃఖమునుపశమింపలేదా? అహహా! అట్టి దమయంతి కిట్టి బుద్ధియా ? నమ్మఁజాల—నమ్మఁజాల.

నమ్మకున్న నిజాయుమ కేమనవలయు ? (చదువుచు) “రాఁగల శుద్ధ పంచమీ కుజవారమున—” ఈజాబు మార్గశిరమాసమున వ్రాయఁబడినది. ఏమిది ? ప్రథమమాసమునఁ బెండ్లి చేయుదురా ? అదిగాక యంగారకవారమున ఆంతకుఁ బంచమీకుజవారమున దగ్ధయోగమని చిల్లరగా నున్నది. “రాత్రిపదునాలుగడియలకు” గ “ఫలగ్నమా” మేషలగ్నము: ” ఏమిలగ్నము ? అది యట్లుండ నిశాకరమాసముకదా ? రాత్రిపదునాలుగడియలకు మేషలగ్న మెక్కడ రావలయు ? ఏమిచోద్యము !

ఋతుపర్ణుఁడు తొలుతవచ్చినప్పుడు నన్నుజూచి నలునివని యనుమానించెను. నేను దానికిఁ దగిన ప్రత్యుత్తరమొసంగితి. ననుగురుతింపఁజాలమి యుండుటచేత నాపండుకొనుచోటఁ డిగ్గి నన్ను మాటాడింపవచ్చెనని చెప్పినట్లు వలుఁడు నాకే స్వయముగ నాతోఁ జెప్పెను. ఆరాత్రి నాకు నిదురరాక దమయంతి వియోగమునఁ బరితాపమున నిట్లేమో యనుచుంటి. ఋతుపర్ణుఁ డాపట్టనకువచ్చి విని యుండునా ? వినిన నొండె నా నన్ను దక్కినవారుఁ దెలిసికొనియుండినను- అతఁడు పోయి కొన్నాళ్ళైనను గాలేదు. నేఁడీజాబు తెచ్చియున్నాఁడు. ఇవియన్నియు యోచింపఁగా సుదేవుఁడు ననుగురుతించిపోయి భీమరాజుతో నాలోచించి దమయంతి విదర్భచేరిన వృత్తాంతము తెలిపి పిదపనైన నా పేష్కముమున సుదేవుని నే మందలింపమి నీ ఋతుపర్ణుని యూడిగము విడిచి వెలికిఁబోవుటకు నేనుద్దేశింపలేదని తలఁచి ఋతుపర్ణు నన్ను విదర్భకు రప్పింప నీయుక్తి వెదకినట్లున్నది.

అయ్యో! నాకట్టి మరలు! మోహావశమునఁ గారణములన్నియు సమకూర్చికొని నాముక్కునకు సరి చూచుకొని లేని సంతోషము దెచ్చుకొనుచున్నాను. ఇదియెక్కడనైన సరియగు యోజనయా ? తొలుత నేనురూపమూరినను సంగతి యుత్తరుల కెట్లు తెలియవలయు ? వెనకవచ్చునారు స్వభావరూపమునన్ను వలువ వెదకెదరు కాక నన్నెట్లు వెదకెదరు ? ఎట్లుగుర్తింపఁగలరు ? గుర్తించియుండిన సుదేవుఁ డప్పుడే నాతో మాటలాడియుండఁడా? నన్ను దప్పించుకొని పోదురేని యేదేని కారణము కల్పింపక చెప్పరానియిట్టి స్వయంవరము కల్పింతురా? రాజర్షి తిలకుఁడైన గారుఁడగు ఋతుపర్ణునంతటి వానికిట్టియపహాస్యమైన జాబు భీమరాజు వ్రాయునా? స్వయంవరమే

నిశ్చయము. పగలు పసుపా ముంగడియులను [illegible] గాత్రి పసుపా ముంగడియ లని [illegible] వ్రాయఁబడియుండెఁ గాఁబోలు. ఇట్టి [illegible] కిన్ని పే [illegible] గులుండెను తలయుఁ గొంబోలు.

హా! హా! ఈశ్వరము! దైవము నన్ను [illegible] ఎన్ని మార్గము లుండెను. ఆఁకలి దప్పులచే శుష్కించి [illegible] కొనుచుంటిని శాఖాఖోరనిబాధలఁగలిగించు నెన్ని వ్యాధులు [illegible] దాఁగికొను చుంటిని. పగలకు నన్నాజన్మదాసునిఁగాఁజేసి [illegible] కలిగించియున్న దాఁగికొనుచుంటిని సజీవుని గా నన్ను దహించి [illegible] పంచాస్యలమధ్యమున వేసి పెనముపై నవ వేయించి చలచల గొను తైలమున మండించియున్న దుఃఖించి యుండెను- ప్రాణములన్నియుఁ గొంచము కొంచముగా నూడ్చి యుసుఱుగొనియున్నఁ జింతించియుండును.

అక్కటా! ఇప్పుడా! నాముద్దుల సెజ్జపై నెలికొల్పియుంటినో నాప్రాణ మేయయిదియని యొకరికొకరమం తలఁచుచుంటినో ఎవరికిఁగొంచెము చీమకుట్టినంత బాధగలిగిన లోకమంతయుఁ గనిపెట్టుచుంటినో ఏట్టి దుఃఖము లెట్టి యాపద లెట్టి సంకటములు వచ్చినను, నెవరిఁ జెప్పుకొనుటలవ మఱచి. చూచుటవలన శాంతిచెందక, కౌఁగిలించుటవలనఁ జింత బాసి నెమ్మదిఁగొనుచుంటినో అట్టి నామోహంపుటన్న నాముద్దులకొమ్మ నాయప్పలబోణి నాచిలుకలకొలికి నాప్రాణంపు బంగారుబొమ్మ, నా దమయంతి— హా! —నాదమయంతి— నాకన్నులయెదుట మఱియొకని వరించిన జేఁజూచి యోర్చి ప్రాణములు ధరియింపఁగలనా? దమయంతీ! కనికరించక దయవిలో. నిను బాసివచ్చిన కృతఘ్నుఁడనే యనుమానముగాక నిన్నుఁబెండ్లియాడుకొనుట కిట్టిది యుపాయము?—

హా! సౌఖ్యమా! నీవు నాతలఁపున కింకఁ గాదువు—సంతోషమా! నీకు నాకుఁ గడుదూరము— మోహమా! స్థానభ్రంశము నకుఁ బొమ్ము— లోకమా! నీవు నాకింకఁ బాడు పాడిణమా? నను విడిచిపొమ్ము— ఋతుపర్ణా! నీకిఁక సంద్రిరాయుఁడు?— గిరులారా పాతాళముఁ బడుఁడు— మారుతము రాగా! నన్నెంతైనఁ గొనిపొండు— అగ్నులారా! నన్ను దహింపుఁడు— భూమ్యాకాశములారా! మీరొకటై నన్ను నలఁచివేయుఁడు— హా—దమయంతి — దమయంతి— మోహము — పాపము — ప్రాణము — పుణ్యము స్వయంవరము— దమయంతి—ద్వితీయస్వయంవరము—

(మూర్ఛిల్లును)

తురీయరంగము — దమయంతియంతఃపురము.

దమయంతి-సుదేవుఁడు నుందురు.

సుదే—నాలుగు జాములలో రథమున నయోధ్యనుండి యిచ్చటికిం దెచ్చిన యశ్వహృదయ విద్య యింకెవరికిం గలదు ?

దమ—సుదేవా! అట్లయిన నింకేమియు సందేహము గలుగదుగదా ?

సుదే— ఇంకేమిసందేహము ? కావలసియున్న నీవును బరీక్షింపుము. మనసగరమునసే వానికి విడిది చేయించి యున్నాను.

దమ—నేనేమి పరీక్షింతును ?

సుదే—అంతఃపుర సేవకులం బంపి మర్మములారయుము-నీవును మేడగుననుండి ధ్వని చందము వినుము-సుకుమారునయ్యెడకుం బంపుము-ఇట్లు చేసెదా ?

దమ—మాతండ్రిగారివలన నానాథుఁడు నన్నేమని యూహించియుండును ?

మ॥ నగుబాటుప్పతిలంగ సాహసమునన్నా తండ్రియా లేఖ వ్రా
యఁగఁ గానిమ్మని నేనొడంబడితి నాయత్యంతపాపంబు సం
పుగ దావానలుఁడేచి కొమ్మ విపినంబుం గాల్చుచందంబు దోఁ
చఁగ నామానసవీధి నేర్చుఁగదయశ్రాంతంబు భూమీసురా!

సుదే— అవును-చేయవలసినదేమి ? సందర్భము అమీఁద నిక్కము తెలియదా ? బాహు: పర్ణుఁడు సయితము రాజలోకము రాకుండుటఁ జూచి భ్రాంతుఁడై యున్నాఁడు. ఏమేమో విచారించుచున్నాఁడు. నేఁ బోవలయు,

(నిష్క్రమింతురు)

—————

పంచమరంగము-భీమరాజునగరున నొకవంటయిల్లు.

[(ప్రవేశము: బాహుకుఁడు-వంటచేయుచుండును)]

బా—ఉ॥ కేరడమయ్యెఁ గమ్మఁబరికింపఁగ తేపెకదా స్వయంవరం
బారయ ధారుణీశుఁడొకఁడైన నరాఁడు పురంబులో నశృం
గారముగల్గదింటను విశానము లేదు ప్రయత్నమింకనే
దారి యొనిద్రఁగాంచిన విధంబుననున్న దిదేమిచిత్రమో!

ఆ॥వె॥ ఏఁదలంచినట్లు గాఁదోఁచెనమ్మ హా స్వ
యంవరంబయఁగనొయకట నేను
రూపుమాలియుండ రూపించినట్లగు
నింతయైనఁదోఁచె వదివుఁడునాకు॥

[ప్రవేశము: భారతి]

నీ వెవరవు ?

భార—కం॥ కూరిమిగలయంతఃపుర
చారిణినీభీమరాజ జంభారికిన్
గూరుచుసఖిదమయంతికి
భారతియనుదాన సరసపాకనిధానా!

బాహు—ఇక్కడికేలవచ్చితివి ?

భారతి—రాఁగూడదా ?

బాహు—మగవారున్నచోట నీకేమిపని ?

భారతి—నీవు ఋతుపర్ణుని వంటలవాఁడవుగదా ?

బాహు—అవును—అయిన ?

భారతి—వంటలవానిని మేము పురుషులలోఁ గణింపము—కాఁబట్టి యిక్కడికి రావచ్చును
(కూర్చుండును)

బాహు—నీవుసమర్థురాలవే.

భారతి—నీ సామర్థ్యము వంటయింటిలో నా సామర్థ్యము మాటలయందున్ను.

బాహు—నీవు స్వయంవర కార్యములకేగా ? ఇక్కడికి వచ్చితివి?

భారతి—స్వయంవరకార్యములకే వచ్చియున్నాను.

బా—నాకర్థము కాలేదు.

భారతి—అర్థము కాలేదా ? నేఁజెప్పెదను. స్వయంవరమునకుఁ గాఁబెండ్లి, కార్యమునకా బని, వచ్చియున్నాననఁగా వచ్చియున్నాను.

బాహు—ఉచితమైనకార్యము లింకఁ జాలును. మీయజమానురాలి దెట్టి యుద్యోగమో.

భారతి—నాకు నేనే యజమానురాలను—మీ కెవ్వరున్నారు ?

బాహు—మీదమయంతి యుండలేదా ?

భారతి—అయ్యో! ఆమె జీవించునట్లు ఉండినఁగదా ?

బా—(ఆతురతతో) ఆమె కేమైనది ?

భారతి—ఆమెకుమారుని కింద్రసేనునికి మి—క్క—లి—ఆహా! నీవు చేయు పదార్థము లెంత ఘుంఘుమవాసన వచ్చుచున్నవి ?

బా—భారతీ! ఇంద్రసేనున కేమి ?

భారతి—ఈసంభరములనేవప్పుడప్పుడు చేసెదవా ? లేక రోజుకొకసారి చేసికొట్టు కొందువా ?

బా—భారతీ! ఇంద్రసేనునకేమి ? తడయక చెప్పుమా

భారతి—ఇంద్రసేనుఁడెవరు ?

బాహు—దమయంతికొడుకని నీ కంటివే.

భారతి—ఔరా—ఋతుపర్ణుని వంటవానికి నీకు దమయంతికొడుకుపై నేమిచింత !

బాహు—మహారాజునకు స్వయంవరమునకు వచ్చియున్నందున నడిగితిని.

నేపథ్యమున " భారతీ " యని ధ్వని

భారతి—ఇంద్రసేనా! ఇదిగో వచ్చితి. ఈ చిన్నవాఁడు నలునికిఁ దగినట్లే పుట్టియున్నాఁడు.

బాహు—అదేమి ?

భారతి—అయ్యా! నీపేరేమి ?

బాహు—న—బాహుకుఁడు.

భారతి—న బాహుకుఁడా ?

బాహు—కాదు బాహుకుఁడు

భారతి కాదు బాహుకుఁడు ? కాదు బాహుకుఁడన్నను న బాహుకుఁడన్నను నొకటేయౌకదా ?

బాహు—అట్లు కాదు- నా పేరు బాహుకుఁడందురు.

భారతి—ఎవరు ? నిను దెలియనివారా ?

బాహు—ఏమిమాటలివి ?. అట్లయుండనీ. ఇంద్రసేనుఁడు నలునికిఁ దగినట్టు పుట్టినాఁ డంటివే అదేల ?

మరల ధ్వని "భారతీ " యని.

ఇంద్రసేనా! ఇదె వచ్చితిని. (ప్రక్కనునిష్క్రమించును)

ఇంద్ర—మా భారతియెక్కడ ?

బాహు— (దిక్కులు పరికించి) ఇక్కడ నే పోయియున్నది. ఇప్పుడు వచ్చును. కూర్చుండుము (కూర్చుండును)

ఇంద్ర—

బా—కుమారా ! నీ వెవ్వరు ?

ఇంద్ర—దమయంతీదేవి కొడుకును.

బా—మీ యయ్యయెవరు ?

ఇంద్ర—నలరాజు.

బా—ఆ! హా! నా కుమారరార నా తండ్రిరార నా
కూనరార ముద్దుకుట్టిరార
నాయనుంగురార నా బాలకాత నా
చిన్నచిలుకరార యన్నరార॥

(ముద్దులాడును.

ఇంద్ర—నీ వెవరవు ? నన్ను విడువుము. మాయమ్మ కొట్టును.

పునఃప్రవేశము: భారతి.

భారతి—అయ్యా! ఇంద్రసేనా! ఇక్కడికేల వచ్చితివా ? ఇదేమి బాహుకా ?
(బాలుని విడిపించి) నలునికిఁ గాక యింకొకరికిని మాబాలు నెత్తి కొనఁదగునా?

బాహు—నాకొడుకొక్కఁడు యున్నందున నెత్తి కొంటిని. ఇందేమి తప్పు.

భారతి—నీరూపమున కిట్టి కొడుకొకఁడుండెనా ? మంచిమాటయ్యె. చూపునా బాల్య
మిట్లే యుండెనని దమయంతిని గాఁగిలించికొందువు కాఁబోలు.

బా—అయిన క్షమింపుము.

భారతి—క్షమింపవలసిన దేమి ? నీకుఁ బిచ్చిపట్టియున్నది.

బాహు—(స్వగతము) నిక్కముగా నాకుఁ బిచ్చి పట్టియున్నది. (ప్రకాశము)
భారతీ! స్వయంవర ప్రయత్నములు నాకేమియుఁ జెప్పకపోతివి.

భారతి—స్వయంవరమా ? ప్రయత్నమా ? నలుఁడు వచ్చినఁగదా స్వయంవరము.

బా—ఆ దేమి యిట్లంటివి ? నలుఁ డెక్కడనున్నాఁడు ?

భారతి—పాముకఱచి విరూపుఁడైన నలుఁ డెక్కడనున్నాఁడని నేఁ జెప్పఁగలనా ?

బా—(తెల్లవడును)

ఇంద్ర—భారతీ! మాయయ్య పాముగఱచిన దాఁ నేఁడు వచ్చుచున్నాఁడని నిన్న చెప్పితివే

భారతి—ఔనమ్మ-కఱచితే- నేఁడు వచ్చును.

ఇంద్ర—

తే॥ గీ॥ అమ్మా నీ మాటలలింక నేనమ్మఁజాలఁ
బరఁగ మాయయ్య నేఁ డిందు వచ్చునంటి
వచ్చినంత నౌనన్నదా మెచ్చనంటి
వింతలోన నెట్టు లాడితేమనంగ॥

తే॥ గీ॥ కటకటా పాము మాయయ్యఁ గఱచె నట్లు
అప్పుడీమాట నాకేల చెప్పవైతి
చెప్పియుండినఁ బోయి యా చెట్టపాముఁ
జంపియుండ నెయయ్యకు నిల్పఁగలుగ

ఆ॥ వె॥ ఇన్ని నాళ్ళు దాఁచి తీ సుద్ది యింకేల
మొట్టపాముఁ గఱచె నేమి పుట్టె
నయ్య నేఁడు వచ్చుటది నిక్కమో కాదొ?
యిప్పుడైన నిజము చెప్పవమ్మ॥

బాహు — (భారతియొద్దనున్న యింద్రసేను ముద్దాడును.)

భారతి — మరల నిదియేమి సత్యరాజా — కాదు మన్నించితి — బాహుకా

బాహు — ఇట్టి ముద్దుమాటలాడు చిన్నపాపఁడెవ్వరివాఁడైననేమి ముద్దిడుకొనుట దోషమా?

భారతి — ఇఁకేఁటిజాలము - ఇంద్రసేనా! మీ నిక్కపుజనకుండు రామహారాజయ్య వచ్చియున్నాఁడు. అనిష్టాంతమంతయుఁ జెప్పెదరమ్ము.

బాహు — (అని నలునిజూచి సఖ్యయింద్రసేనునితో నిష్క్రమించును)

తే॥ గీ॥ పూర్ణ దుఃఖ కహృదయసంభూత తాప
శోషణములౌర సుతులయా క్లేశణములు
విపులసమ్మోదసుఖకరావిరత కర్ణ
భూషణములౌర తనయులభాషణములు॥

(నిష్క్రమించును.)

---o---

షష్ఠరంగము — భీమునాస్థానము.

[ప్రవేశము : భీముడు - మంత్రి - సుదేవుఁడు - ఋతుపర్ణుడు, వార్ష్ణేయుఁడు - బాహుకుఁడు - దమనుఁడు]

ఋతు — భీమరాజేంద్ర! నీవు చెప్పినరీతిగా శాస్త్రార్థవిచారము చేయు బ్రాహ్మణులు గాని స్వయంవరాభిలాషులైన రాజులుగాని రారేమి

సుదే — మనకిప్పుడు శాస్త్రార్థవిచారమేమునకు? మందుమున్న ప్రశాస్త్రులు జగడమాడి రాద్ధాంత సిద్ధాంతము లొనర్చిరి.

ఋతు — భీమరాజా! ఇదేమి సుదేవుఁడిట్లనుచున్నాఁడు?

భీమ — రాజర్షిచంద్రా! నాయపరాధము క్షమింపవలయునని నమస్కరించి చెప్పుచున్నాడను

ఋతు — అదేమి?

భీమ — ఉ॥ కాంతదిగంతసంచయవికాసితచంద్రవిభావిరాజితా
నంతయశస్సునాథుని నళావనినాథు వరించినట్టి దు
ర్దాంతపతివ్రతామహిమ ధన్యను వెండియుఁ బెండ్లిసేయఁగా
నంతటి మూర్ఖచిత్తుఁడనె యంతటివెఱ్ఱినె యంతద్రోహినే॥

ఋతు — వినవన్నిట్లు నవ్వులుచేయుట నీకుఁదగునా?

సుదే — క్షమింపవలయు. నీయొద్దనల్లుఁడు ఇపుడు ఋతుగి నీవులచ్చిన నవ్వుచుచ్చు

వనియు, నిరతకన్మరతుండై యుహితాగ్నిగను పిలిచి పలుయాళ్చర్యము చెప్ప
తన్న గావనియు నీసుమే పాయము సేనచెప్పి జేయించిది.

ఊరూ—వారియొద్ద వకుండెక్కడనున్నాండా ?

సుదే—వనపచెప్పి ఫలమంత్రాక్షతలఁ గొని)

సీ॥ శ్రేనసు ప్రతాపమార్తాండున కరిగాజ
నమితితేజముఁదిమిరముగఁజేసెఁ
దనఖడ్గకాలాహికిని వైరిచతురంగ
బలము నుగంపితానిలముఁజేసెఁ
దనభనుశ్చంద్రుదున కనువారిపురాజ
శిరముఁలఁగమల మంజరుల జేసెఁ
దనబాణదావానలునకు విపక్షభూ
రమణ సేనల నింధనములఁ జేసెఁ॥

తే॥ గీ॥ రాజమాత్రుండె యతఁడు విరాజమాన
రాజగిరి రాజగజ రాజరాజ రాజ
ఘనవదివపాండురాంభోజ కల్పభూజ
చారుతరకీర్తి శ్రీవళ చక్రవర్తి.—

సీ॥ పృథుమేఘుఁడెవ్వాని విశ్రాణనంబున
భరముమీఱఁగ వారివాహుఁడయ్యె
జలనిధియెవ్వాని యలఘుగభీరత
బరఁగనాపోశన ప్రాయమయ్యె
భాస్కరుండెవ్వానిభాస్వత్ప్రతాపధా
మంబున ఖద్యోతమాత్రుఁడయ్యె
భాస్కరుండెవ్వాని స్వత్ప్రతాపధా
భవమునఁదాఁగృతి వాసుఁడయ్యె

తే॥ గీ॥ వతనికతనుత్రత శుభాకృతికినచల
ధృతికినతులితరిపు జయోన్నతికివితత
మతికిఁగృతవాసవనుతికివితథదుర్గా
దతిశయామాంక్రతికిశుభంబడరుఁగాత॥

వీరసేన గర్భపారావార రాకాసుధాకరుఁడై సర్వసర్వంసహాభారమాందవ
భోజాలయుగముసైఁ దాలుకొదకుంపవహించి, భీమదాజపుత్రి నిద్రమయించిన.. శ్రామిత్రా

హాయముగావించి, పుత్రజనన సమ్మోదమనుభవించి, కలిప్రేరణాపేక్షాతినిర్మిత మాయా దురోదర వాగురాబద్ధుఁడై రాజ్యమునంయునోడి, జాయాసహితుఁడై యరణ్యముఁ బ్రవేశించి, విధికృతంబునందు సతీమణినివిడనాడిపోయి, ఘోరారణ్యమున సర్ప దష్టుఁడై వికృతరూపముఁగాంచి పాచకాశ్వశిక్షకాధికారముల బాహుకనామంబున ఋతుపర్ణునాశ్రయించియుండి భగవదనుగ్రహమున మాతృవిజ్ఞాతచిహ్నంబైన ధీరగుణ మూర్తి, సజ్జనాధారదిగంతవిదిత విశ్రాణనానువర్తి, మజ్జన మర్మదనివర్తి, లోకామోద కరశుభమూర్తి, సిద్ధసత్యకీర్తి, శ్రీనలచక్రవర్తికి శుభముగుంగాక (ఫలాక్షతలు బాహు కునకివ్వఁబోవును.)

బా—(తీసికొనక) ఆర్యా! నన్నిట్లేల నవ్వులాటపఱతు? లోకమునఁ గురూపు లెందఱుండరు? ఇంతయెగతాళియేల?

సుదే—నలభూమిపాలా! నీవేలదాఁచెదవు? నిన్న పెదతమ నేనిఋతుపర్ణునితోలుతున నలునిదూషించినందుకు నీవునొచ్చుకొని ప్రత్యుత్తరమిచ్చినరీతి యెఱుఁగనా? ఆరాత్రి దమయంతీవియోగమున నీవు దుఃఖించుచుండినది ఎఱనా? మొన్న ఋతుపర్ణుని భీమరాజాస్థానిజాబు తెనిచ్చినపుడు నిన్ను జమవృతునిఁగా నీవుపడిన సంతాపముచూడ నా? అయోధ్యనుండి మాఁడుజాములలో విదర్భకు రథముఁగొనివచ్చిన యశ్వహృదయ సామర్థ్యముఁ దెలిసికొనఁగూడదా? నిన్న దమయంతిచెలికత్తియయగు దృష్టాంతము వలంటి సెక్కడగు సిద్ధ్వనివలన నినుదెలియఁజాలమా? ఇఁకెంతకాలము?

బాహు—(స్వ) అహా! మా నలరాజాధ్వని యిప్పుడుజ్ఞప్తిగలిగె.—

బా—రాజర్షిచంద్రా! నీవుండియు నన్నిటువాస్యము చేయించెదవా?

ఋతు—నీచరితమద్భుతముగానున్నది నాకేమియుఁదోఁచకున్నది.

భీమ—నలరాజా! నీకేలకరుణగలుగదు?

చ॥ నలుఁడవునీవె కావె జననాథపురందర దాఁచనేల నీ
లలనకునైన బాధలఁదలంపక యున్ననుమాన నేమి యుం
దెలియనివాఁడవై విమల ధీనిరతిన్ జనకావలోకవి
హ్వలుఁడగునీ కుమారకునిదైన మముంగరుణించి కావవే॥

(అని యింద్రసేను బాహుకునొద్దకుఁ దెచ్చును.)

బా—భీమరాజన్యా! మాదమయంతి ద్వితీయస్వయంవరము చేయించుపుణ్య కార్య మున కేలయాలస్యము చేసెదవు?

సుదే—నలరాజా!

క॥ భ్రమియించఁగ భీకరవిపి
నములన్విడఁబాసినట్టి నాథునిమరలన్
దమయంతి పడయుటయెట్లా
రమణద్వితీయ స్వయంవరంబగుఁగాదె॥

(పరివేశము: పమయంతి – [కన్నులనీరునించి])

ఋతు—భూమీశా! నేఁబాపాత్ముఁడను-విధిలేక యీదుష్కార్యమున కొప్పికొంటిని.

[ప్రవేశము: దమయంతి - (కన్నులనీరునించి)]

దమ—సీ॥ పాపంబునాయది ప్రాణేశయించున
కవరేమి సేయుదు రేమనంగ
రాజ్యహీనత విదర్భకు రావటంచునీ
వన్న కతంబున నిన్ను జూచు
వేరాసనిటకురప్పింపనీస్వచపా
పోత్తులవచియింవ నొప్పికొంటి
విమలాత్మనీవియోగమునఁజావఁగలేక
పాపంబునను జావఁబాలువడితి॥

తే॥ గీ॥ నెట్టులునుజావు నిజమాటనెంచినీదు
చరణసన్నిధిఁద్రుప్తిమైమరణ మొందఁ
నాకలువలేఖకొప్పితి నంతెకాని,
పాపమింకనొండెఱుంగ నీపాదమాన॥

(అరిపాదములపైఁబడును)

(బా—(కన్నీరునించి)
తే॥ గీ॥ తరుణిననుమట్టకీస్వయంవరమునందు
ననుఁవుదిరాఅంగనీకగు నాథుఁడెవఁడొ
వానిచరణములంటంగవలయుఁగాక
యన్యులనుముట్టఁబోలునే యఘముగాదె॥

[illegible]—నళరాజా! ఈస్వయంవరము నిశ్చయమని నమ్మితివా? ఈఋతుపర్ణుఁడుతప్ప [illegible] లెవరైన వచ్చియున్నారా? ఎట్టిప్రయత్నములైనఁగనుపించుచున్నవా? [illegible]నను బరికించి చూచియుంటివా? ఇంత యోచింపలేవా?

చంద్ర—సీ॥ నేరమాయిట్టులేఁప వైరమాసదయుని
చారమాసురుచి రాకారమార
శ్రేయమాఘనశంప్రదాయమా విడనాడ
నాయమాసంతతామ్నాయమార్గ
యందమాకరుణాత్మ చందమాయకటయా
నందమాపుడమి రాచందమావు
కోపమాసరస సల్లాపమాలేక నా
పాపమాచలమాన భూపమాన్య॥
తే॥ గీ॥ యింతమాననిమొక్కుడు పంతమాడు
రంతమాథ్యెవి యోగాగ్ని యింతమాత్ర
వంతమాయెనె కూర్మియులంతమాని
వంతమాన్పవెయిదియేటివింతమాద్రి॥

ప్రాణేశా! మనోవాక్కాయకర్మంబుల నిన్నుదప్ప నితరుల నపేక్షించు దానఁగానను. నామనశ్శుద్ధియెరయుటకు నీవేమి చేయుమన్ననుఁ జేయుదును. అగ్నిమునుంగుమన్న మునుంగుదును. భగవంతుఁడును భూమ్యాకాశములు నిండునకు సాక్షులై యుండుగాక:—

(లోపలధ్వని- "సత్యము- సత్యము"- అని)

ఋత్వి—(లేచి) రాజేంద్రా! ఇప్పుడుగదా నీమహాత్మ్యము తెలిసెఁగెతి? ఇయ్యపశృతి యియ్యశరీర వాణికంటె నింక సాక్షులెవ్వరు? సంశయింప కారణమైన యిమ్ముని శిరోమణిం బరిగ్రహింపుము.

వా—రాజచంద్రమా? ఆత్మజ మమ్మెల్ల రక్షింపకున్న విధి లేదు. (కాళ్ళపైబడును

ఇంద్ర—ఉ॥ నెయ్యమునించుమాజనకునిం గనుజ్ఞాపకమంతలేదు మా
యయ్యవొకావొనే తెలుఁగ నయ్యదిదయ్యమెఱుంగుసీప్రమా
యయ్యవటంచువమ్మ పోలుపారఁగ వేఁజ నెవండవైననో
యయ్యతలంచియమ్మ కొఱకయ్యవుగానిలసిల్లి కావవే॥

హాహు—యువతీ! ముందున్న నలుఁడు కాఁడే యిప్పుడు? ఈవికారాకారుఁ డెట్టుకోన నీవేమిచేసెదవు?

చం—ప్రాణేశా! ఈమాట లేటికి? రూపమెట్లున్న నేమి? ఎట్లున్న నీవే నాదైవము.

హాహు—(లేచి)

మ॥ ననిశ్రోణిం బ్రైనరన్నిజాయత విమలాగ్నిదృష్టిన్ సుహాభీమహా
హననిందించి స్వయంబహ మెప్పుడయిన నంబోధింగఁ గాంక్షించిన
ద్విజఘాతించు [illegible] జేమ వరదానంబిచ్చినున్నింపఁగాం
చినప్రత్యక్షుభజాగధినాథునిను నేసేవింతుఁ గర్కోటకా॥
(ఋతుపర్ణుఁడు బాహుకుని పైఁబడగా నతఁడు రూపముమారి నలుఁడగును)

అనుబంధము ౬౬

సీ॥ ఎంచవే నన్ను మన్నించవే కరుణఁబా
లించవే యంచిత చంచలాంగి
కావలో నసమాన మీనలోచన నన్ను
మావలోఁ గనియట్టి హీనుఁడనక
మందగామిని చేటు లొందఁగా నన్నును
గంటఁగాఁ జేసిన మందుఁడనక
కాంతరో యట్టిమాని పంతరోదింపంగ
నింతరో యనియట్టి హంతకుఁడనక
తే॥ గీ॥ యెంతసంతాపమాయెనో యిల్లలికిని
జేర్చి నపరాధంబొర్చినాఁడ
నింతభంగంబు గల్గించి యెట్టులింక
నెవ్వఁ తోడ మాటాడ నేర్తునబల॥
(దమయంతియు నలుఁడును నానందబాష్పములనిండారి నొకరినొకరు [illegible] జూచుచు నంతలో దమయంతి కొడుకులను నమస్కారము చేయుదురు)
నళుఁడు --([illegible] ముద్దాడుచు)
ఉ॥ చిన్నినాయనా నావలపు చిన్నపిన్నచిన్నలాఁడనా
మన్నలఁజేయఁడనా యనిమిన్నసువాప్పెదువన్ని కాఁడనా
యున్నతలంచి మిమ్ము [illegible] ప్రాగమ్మను వేఁదలేచవే
కన్నతనట్టిల మ్మ్రోజ వేయకె నకొఱకై తిరయ్యఁగా॥
[ప్రవేశము: (శీఘ్రముగ పరుగున) నొకపౌరుఁడు)]
పౌర—(నమస్కరించి) మహాప్రభువా ? భీమరాజన్నా ? నాలుగుయామములుగా
నేను విదర్భపురి పౌరుఁడను. మా భాగ్యవశమున నల రాజన్యుఁడు మమ్ము
బలిచాఁ తకప్పగించినట్లు పుష్కరుని కిచ్చిపోయెను—
భీమ— ఇప్పుడేమి ?

పౌర—దుర్మార్గుఁడగు పేరులేని మంత్రి [illegible] పుష్కరుఁడు [illegible] చిన సంక్ష టమింతని చెప్పఁజాలము. [illegible] చెప్పఁగలము [illegible] వందలకొలఁది [illegible] బ్రాహ్మణుఁడు [illegible] ఘనమగు [illegible] తప్పు డరాజకముగానున్నది మా రాజపుంగవుఁడిక [illegible] గదా ? అతనికిఁ [illegible] మమ్ముఁ బాలింపఁ [illegible] గలరు.

భీమ—పౌరా ? పరికింపుఁడు యీ రాజచంద్రుని.

పౌర—(చూచి) ఆహా! నలరాజా! ఏమి మా భాగ్యము? (నమస్కరించును)

నల—పౌరవర్గ్య ? పుష్కరుఁడిచ్చట నున్నాఁడా ?

పౌర—ఇప్పుడు నిర్బంధమున నున్నాఁడు [illegible].

నల—వార్ష్ణేయా? నివిత్రణమున నిషనక్రమము మొదటఁ బుష్కరుని బంధముక్తుఁగా వించి నాయాగమనము చాటింపఁబంపుము. ఈ పుష్కరుఁడు [illegible] మనక్రంద సేనునకంటే యువరాజ్యాభిషేకము మొనర్తము.

అనుబంధము 54.

వార్ష్ణే—శా॥ ఆనందంబులభించవే [illegible] క్షణ్ప్రశ్రలోకంగా
నేనోముల్ఫలియింపఁ [illegible] క్షోణీనాథచూడామణిన్
నానాభూపకిరీటసంఘటిత [illegible] రత్నవ్రాతనిర్యాతశో
భాసీరాజితపాదపంకజుని [illegible] భాగ్యంబుసాకూన్యమే॥

(నమస్కరించును)

రాజచంద్రమా! ఇచ్చే [illegible] పోదము కమ్ము.

(నిష్క్రమింతురు)

అనుబంధము 55.

ఋతు—శా॥ భీమా [illegible] రవంటవాఁడనని యీ [illegible] నన్నేవక్తై
కై మోహమ్ముఁ బుట్టియుంచి వేఁదఁగ [illegible] మనూహింపఁ [illegible]
క్షేమంత్రప్రతిభల్లఁణింపవ [illegible] సందేహింపలింగాని యీ
నీమహాత్మ్యమెఱుంగలేనయితి క్షోణీనాథమన్నింపవే ॥

చ. శమదమసారనీపదరజంబునుఁబోలెడువారె మానవృత్తుల్
దమకకచేసినాఁడ నినుదాస్యమునందిడి నేమహాపచా
రములను బాచితంబెఱుఁగ రాజ్ఞఁ నలంకృత నొండెఱుంగ భూ
గమణ నమస్కరింతు నపరాధములెల్లభరించి కావవే ॥

నల—వయస్య (కౌఁగలించి) (నమస్కరించును

అనుబంధము 56.

అలఘుయశోనిధాన యటులాడఁగఁబోలునె నన్ను మిత్రవ
త్సలతమెసంగఁ బెంచితివి చాలమిగల్గినవేళ నీకృపో
జ్జ్వలమతి నీమహోదరము నన్ను తిసేయఁగఁజాల మోసపు
స్థలఁ ప్రవహించినందునకు నన్ను క్షమింపఁగ విన్నవించెదన్ ॥

రాజర్షి తిలకా! "నళరాజు పేరు చెప్పిన నతఁడే నాయెదుట నిక్కి వచ్చినట్లు దలంతును" అని నాఁడేయని యున్న నీవు నాయున్న రూపెఱిఁగిన దాస్యమున నిలుపుచుంటివా ? శత్రువును గారవించుచుంటివి. అది యేమె మెచ్చుకవ ? బాహుకనామక పాచకుండన్న నే యెంతో యాదరమునఁ బాలించితివే. ఇదికదా సత్కృప ? నేరాజ్యభ్రష్టుఁడనైనను లేఁగాక, నీసద్యోగము లభించు పుణ్యము గంటిని. కలిరాజు మహిమవలనఁ గష్టములావలఁ గాని వానినన్నిటిని నతిక్రమించితివి.

[ప్రవేశము: ఆకాశమార్గమున కలి]

కలి—నిషధాధీశా! నేనె కలిని! దేవేంద్రునితోఁ బలుకుకొన్న పంతమునకై నిన్నింతపరి
భవించితి నీమనశ్శుద్ధికి నీభార్యపాతివ్రత్య మహిమకు మెచ్చితి ఆచంద్రార్కము
నీఖ్యాతినిలుప నే వరమొసంగెద.

కం॥ ఇల నిను ఋతుపర్ణుని ని
క్కలుష స్థమయంతిదేవిఁ గర్కోటకునిన్
దలఁచిన భూపాలక యీ
కలిబాధలు వారికెందుఁ గలుగవుసుమ్మీ॥

(నిష్క్రమించును).

అంతఋ—అహో! ఏమిభాగ్యము !

నళ—రాజర్షిచంద్రా నిన్నుమన్నించి నావిజ్ఞాపనము నంగీకరించెదనన్న నొకటి ప్రార్థించెద,

ఋతు—రాజతిలకా ! నీయాజ్ఞ యెట్టిదైనను దనరఁగాక విజ్ఞప్తికి నేనర్హుఁడనా అద్దియేమి

నళ—అపావని యువరాజ్యాభిషేకమునకు నీవు నిషధకు విచ్చేయవలయు.

ఋతు—ఇంతకంటె భాగ్యమున్నదా !

నళ—మహాదేవా! నీయుపకారము నెట్లు మఱవఁగలను?

సీ|| కోమరారఁదోలఁదొల్ల దమయంతిఁ బతినాకు
ఘటియించ నలకొన్న ఘనుఁడవీవె
దమయంతి ననుఁగూడ నెమకంగ సమకట్టి
సరణివెట్టిన దయాశాలివీవె
యలచేదిపురిలోన వెలయుంగ నలివేణి
గుఱుతుఁబట్టిన ప్రశస్తగుణుఁడ వీవె
యతిభీమగతిఁ బిరాజ ఋతుపర్ణుకడనున్న
నన్నెఱింగని మేటి యన్న వీవె
తే||గీ|| యిప్పుడును ససుయొంచి పరికించి చిత్రపవహించి
కాంచి పలుతెంచి సరిమించి కరుణనించి
చంచలాక్షిని గూర్చిన జాణవీవె
బ్రాహ్మణోత్తమ యుపకారభరము మీఱ||
సుదే—శా|| ధాత్రీపాలక నేనకించనుఁడ నత్యల్పంబు నా కార్యమే
మాత్రంబాశ్రితపాళి సల్పఁదగు ధర్మంబయ్యెఁగా దానికై
స్తోత్రం బేటికొనర్పఁగంటి నిను నివ్వేళ నేఁడు నీ ప్రీతికిం
బాత్రుండంచుఁదలంపఁడ విదే నా భాగ్యంబు చాలుంగదా ||
అనుబంధము 58

నన్ను పచరింపకలయుఁజా

నళ—(భీమరాజుతో)

మంజుభాషిణీవృత్తము

మన సారసీతనయ మంజుభాషిణిన్ • వనభూమిఁ బాసి కడు బాధపెట్టితిం
బ్రణతుల్ ఘటింతు నపరాధమెంచకే • ననుఁగావు భీమవర నాథపుంగవా||

అనుబంధము 59.

భీమ—ఉ|| ధన్యుఁడనైతిఁ దీఱెఁ బరితాపము నిను గనంగ సారపౌ
జన్య ఘటింపనేటి కుపచారము లాఁతిని రాజరాజమూ
ర్ధన్య యశాతులైన రిపురాజికిఁ గోరని పాటు నీకొగిన్
హైన్యము దెచ్చినందున కహో విధినెంతయు దూఱుచుండితిన్

సుశ్లో — శేషయయినవి క్రొత్త మనము పోవుదము. (అందఱునిష్క్రమింతురు)

సప్తమరంగము నిషధపట్టాభిషేకమంటపము.

ప్రవేశము: నళుఁడు, భీముఁడు, ఋతుపర్ణుఁడు, దమనుఁడు, వార్ష్ణేయుఁడు, సుదేవుఁడు, దమయంతి, ఇంద్రసేనుఁడు పుష్కరుఁడు, బ్రాహ్మణులు, రాజులు లోనగువారు

అందఱు — (ఇంద్రసేనుని పీఠమునఁ గూర్చుండఁబెట్టి)

అనుబంధము 60.

మంగళమహాశ్రీవృత్తము.

మంగళము కృష్ణునకు మంగళము పేంద్రునకు మంగళము మంగళమహాశ్రీ
సంగతునకాత్మభవభంగునకు దాపసవసంగతనిజాశయునకున్ సా
రంగవరదాయికి విహంగమతురంగునకు నంగజశుభాంగునకు సారా
భంగకరుణారసదపాంగునకుఁ గాళియవిభంగునకు మంగళము లెందున్ ।

(యని యభిషేక మహోత్సవము నడుపుదురు)

సమాప్తము.

ఉ॥ ప్రాకటసంస్కృతాంధ్రకవివర్యులకంజలిఁ జేసి తత్కృపా
స్వీకృత రామకృష్ణకవిసోముఁడు సంచితపారసంవిధా
నైకతసంపత్తిల్ల రచియించిన చిత్రనళీయనాటకం
బాకమలాప్తతారకముగాంకముగా విలసిల్లుఁ గావుతన్ ।



చిత్రనళీయ నాటకము.

ఉత్తరరంగము.— THE EPILOGUE.

ఒకానొకనటుఁడు ప్రవేశించి

ద్విపద

శ్రీమహనీయంబు చిత్రనళీయ
నామకంబైన యీనాటకంబునను
ఫలితార్థమరయరే భావకులార
సలలితామలకీర్తి సత్యానువర్తి
వైరిగర్వనివర్తి వరచక్రవర్తి
ధీరగుణస్ఫూర్తి దివ్యసన్మూర్తి
విదితబలోద్దాముఁ డృఘుకాంతిధాము
వదనర్జితసోము వరరూపకాము
ఖతనిర్జరారాము సకలసార్వభౌము
గతదోషశుభనాముఁ గంటిరిగాదె
సర్వసస్యంసహా చక్రంబునేలి
యుర్విపైఁ దలలేనియురుకీర్తిఁ దేలి
యున్న యీరాజన్యుఁ డొగిఁ గాలమహిమ
నెన్నక మిత్రుప్రహితబుద్ధివినక
మాయజూదంబాడి మహిరాజ్యనూపి
శ్రీయుక్తివిడనాడి చెలిజతఁగూడు
కాననంబునకేగి ఘనురీతినీఁగి
మానినీమణిఁబాసి మహిమంబుపాసి
కాంతరూపమువాసి కడుఁగడుగాసి
వంతలఁబడిరోసి బలుపాటుఁజేసి
దీనభంగికిఁస్రుక్కి ధృతిపోవఁబ్రొక్కి
హీనసేవకుఁజిక్కి యొలుకపోఁదక్కి

కుటిలకీతులఁగుంది గుదుబాధలొంది
కటకటాకందిబల్కుడగంజ్లెఁబెంది
సోలిదూలఁడెయంతకుహూరుతిఁడయ్యెఁ
గాలంబుఁదరియింపఁగారాదుసుండీ
యీనరేశునకిన్ని యిడుమలుల్దెచ్చెఁ
మానినిజూదంబు మహిఁసుయక్లాటఁ
గొఱగాదుజూదంబు కొఱగాదు కాదు
కటిటిజూదముహానిఁచలిగించునుండీ
కరభోరులార యోకల్యాణులార
విరిబోణులార సాధ్వీమణులార
కుదురైనయచ్చంపు గొనములదొంత్రీ
వదననిర్జిత పూర్ణ వరశీత కాంతి
మగువలమేల్బంతిమదనునిదంతి
యిగురుపూవులబంతి యీదమయంతి
యనఘువర్తనములనగ్గింపవశమె
చనవుమైలోక సాంచయములనెల్ల
సురుచిరంబుగ నేలిసుస్రతమహిమ
నరుదారుదేవేంద్రునంతటివాఁడు
సరసకేతెంచి యచ్చపుఁబ్రేమఁదన్ను
పరియింతుమంచునొప్పఁగ వేఁడలేదె
తనమనోనాథుని దన్ప్రాణవిభుని
ఘనుఁడైన నళరాజుఁగాదనియతని
వరియించెనే యిట్టివనితలుగలరె
ధరణిరాజ్యంబుజూదంబునఁనోడి
తనపతిపోవంగఁదనవస్త్రిపీడి
పెనువెంట సెగదే పెలఁది కానలకు
నా కావఁదనుఁబాసియావక్షిశుఁడేఁగ
డాఁకినవగల చేఁదపియించెఁగాని

యొక్కమూర్తైన నాయుష్యవస్యముం
దక్కనాడె నెయ్యిట్టి తరుణులుగలరె 52
కావునంజతి భక్తి కంటెసాధ్వులకు
భావించి చూడ సద్వ్రతి మొదలుగలదె
పురుషునకిలలోనం బాలుపారుభక్తిం
దిరముగాంగొల్చు సతీమణియున్న 56
మానవతీశుద్ధమణులార తలంప
వానిభాగ్యముసాటి వచ్చునే యెందు
నీనళరాజన్యుం డెటుకుప్పెదెనదు
మానిని వేఱొక్కమను జేయుంగోరి 60
పరిణయంబగునన్న వచనంబు విన్నం
బరికింప రేనేండు వనజాక్షులార
పటుబుద్ధి రాజ్యంబు పాయుటకోర్చి
నటుకాననములపాలగుటకునోర్చి 64
బుత్త్రినైనను మాని పోవంగనోర్చెం
జిత్రబాధలకెల్లం జేడ్వడిమోర్చెం
మానినీమణిం బాసిమలయుంగనోర్చెం
గానసంబునం బాముకాటునకోర్చెం 68
మతిపోవ దనరూపు మాయుటకోర్చెం
బ్రతికూలనీచ సేవలకెల్లనోర్చి
నవనిసంకటములకన్నింటికోర్చి
నువిద రెండవ పెండ్లికిల్లేడాయెం 72
గాన నోసఖులార ఘనసంగాంబట్టిక
మానినియే భాగ్య మహిమాస్పదంబుసుండీ॥

అనుబంధము (APPENDIX)

ఈ నాటకమునఁ దొలుత రచియింపఁబడియుండిన పాటలన్నియు నీకు ప్రకటనఁ బ్రయుక్తములగుచుండునని వెంకటకవిగారిప్పుడు క్రొత్తగా రచియింపఁబడినవి పాటలెల్ల ననుబంధముగా నిందు ముద్రింపఁబడియె. పుస్తకమునందు సూచింపఁబడినచోట వలయు పాటల స్థలముల ననుసరించి సందర్భానుసారము ప్రయోగింపవలయును.

1 విజయుఁడు—భైరవి రాగము—రూపకతాళము.

నగధీర సుగభీర నానావిధ మణిహార
ఖగవాహన సంచార కంసాసురసంహార ||నగధీర||
తామసగుణభూతమయ దానవహర బహురూప
సామజపుంగవతోష రామకృష్ణసుకవిపోష ||నగధీర||

జయంతుఁడు—సహానరాగము—రూపకతాళము.

అరుదుగాదొకో నేర యనినవానందమహిమ
మలయగన్నీ శరదాగమ మవనిపాలక మిగుల ||పల్లవి||
సరసీరుహబాణసమితి సంతరింపుచు
ఎంతో సంతరింపుచు
విరహిజనావళిపై నీశుఁడు వెన్నెల గాయుచు మిగుల 1
రాత్రులనతివిమలకిరణ రమ్య కాంతితో
ఎంతో రమ్యకాంతితో
చిత్రవిలాస సముజ్జ్వలిత శీతకరుఁడు వెలయు మిగుల 2
వివిధదేవపూజలెందు వెలయుచుండఁగా
ఎంతో వెలయుచుండఁగా
రవములు సేయుచు నిరసన రాజహంసలలర మిగుల 3

2 పౌరులు—హిందూస్థాని—రాగము ఆదితాళము.

భూపతిమాపరి తాపముఁ దీర్చి కాపాడెదు వారెవరింక
పాపవెయీ—యాపద మే—తాపము తాళగనబ్బబ్బా ||పల్లవి||
భూవరయింతని యెవ్వరెంచెద మావిభుఁడొనఁగెడుబాధలను
కావరమో—నీతరమో—దేవుఁడెయొసఁగెడునాపాపా ||భూ|| 2
క్రోధముఁజెంది విరోధము సేయఁగ వీథులఁదలచూపఁగలేము
భూధవ మా బాధలనాశిక్షయెఁజేకొనఁగెడునయ్యయ్యో ||భూ||

[illegible] యాని [illegible] విమమ్మురక్షించెదవా.
అవ [illegible] తెమ్ము [illegible] 3

3 [illegible] —— [illegible] రాగము [illegible] తాళము.

ఎంత [illegible] ||పల్లవి||
సలునిప [illegible] ముకొ [illegible] చేయుc
[illegible] పువి [illegible] నెంచ [illegible] చేయుచున్నడి. ||ఎంత|| 1
సంత [illegible] మాన [illegible] నిరూప [illegible]
ఎంతచెప్పిన మాన [illegible] 2
పొందగదను [illegible] రుని [illegible]
అంచని [illegible] మాని [illegible] ట్టు [illegible] ||ఎంత|| 3

4 ఇంద్రుడు—— [illegible]

సొగసుగ [illegible] తిరే [illegible] లార
[illegible] గణితము [illegible] భవను
పొలుచు [illegible] టసొంపు [illegible]
చెలువుగాను వీధి [illegible] గల్గు [illegible] ||సొగ|| 1
నిరతపుష్పఫల [illegible] మా [illegible] నెంతో
పరమ [illegible] ఖ్య [illegible] ము [illegible] మింపు ||సొగ|| 2
కాలకాలమును మీలి పూలుగల్గి
పూలతోటలమి [illegible] లీలవిల్లసిల్లు ||సొగ|| 3

5 నలుడు—— [illegible] రాగము—అటతాళము.

చాలదె సంతోషము చాలును నాకిక
పోలగ నింతటి లీల ఘటించెను ||పల్లవి||
ఊరక మనసున భారము నెఱుగక
కోరిక లెన్నెన్నియొ కోరినఫలమిది ||చాలదె|| 1
పొందగ నేగోరిన సుందరితో డనిక
బృందారకులకునయి సంధానము నెట్లొ [illegible] ||చాలదె||
ఈకమలాక్షియె నాకగు ననిమది
వేకోరి [illegible] నా కెక్కడిదమయంతి ||చాలదె|| 2

6 దమయంతి—జంఝూటి రాగము—ఆటతాళము.

మదనా నాపై నింతగోపమా

పామరమా తామసమా కావరమా నీమతమా ‖పల్లవి‖

అలసిసొలసియున్న బాలవలపై నింత

చలము సేయుటనీకు మేలువతనముగాదె ‖మదన‖ 1

ఏమియునెఱుంగని కామినిపై నింత

తామసింపఁగనీకు ధర్మమెత్తలపోయ ‖మదన‖ 2

నోరెఱుగని ముగ్ధ వారిజముఖిపట్ల

వైరముచూపఁగాఁ గారణమేమిర ‖మదన‖ 3

7 దమయంతి—హిందుస్థాని కాపీరాగము—ఆటతాళము.

తాపమొందఁగఁజాలనే కోపమేటికే సతీ ‖పల్లవి‖

చిన్నతనమునను డిచినాతో పెరుగనేమతి ‖సతీ‖

యెన్నఁడు నేనిట్టితాపము నెఱుఁగనే హా కి ‖సతీ‖ 1

సుందరాంగిరో నీకు నింతటి మందమేలమే ‖సతీ‖

డెందమంతయు గలఁగె నీవెతి లొందఁజాలనే ‖సతీ‖ 2

తరుణినన్ను మన్నించినాదగు భరముఁబాపవే ‖సతీ‖

అరమరలేకింత నాపయిఁ గరుణఁజూపవే ‖సతీ‖ 3

8 భారతి—కమాజురాగము—రూపకతాళము.

భామామరులేలా—యిఁక—భామామరులేలా—యకటా—

ఓరమణీ—ఓకలకీ—ఓతరుణీ ‖భామా‖ ‖పల్లవి‖

ఇంచుకమదిఁదాళునోవగ—సంచలించెడే

ఈగతి—సంచలించెదే—తరుణీ

ఎంచవుమా—నాచంచలమా—చంచలమా ‖భామా‖ 1

దీనగతినిబొందఁదగునే—మానినీమణీ—ఈగతిమానవేమణీ—

తరుణీ—లోనవగమానవుగా—కానవు ‖భామా‖ 2

ముదితనీకుఁజెల్లదింతే—మదనతాపము—ఇంతటి మదనతాపము

తరుణీ—ఇదితగవా ఓముగువా ‖భామా‖ 3

9 నలుడు—బ్యాగ్ రాగము త్రిపుటతాళము.

ఔరా నారీ—అరుదౌనో యారి ||పల్లవి||
అచ్చరసతియో వి—యచ్చరతరుణియొ
హెచ్చైనసుందరి—మెచ్చరో హరిణియో ||ఔరా|| 1
పాకారి రాణియొ—శోకారి దేవియొ
లోకవిమోహనా—లోకమోహినియొ ||ఔరా|| 2
మోహింపజేయు—మనోహరశృంగారి
మహాశచి చేశి—మోహాసక్తమో ||ఔరా|| 3

10 హిందుస్థాని రాగము ఆదితాళము.

నళ—మందయానమాలింపుమా బృందారకవరులు
అందముగానీ—పొందుఁగోరి నన్నిందుఁబంపినారు
దమ—సురనాథులకిది న్యాయమా పరసతిఁగోరంగా
వరుదగువారల—తరుణులలో నొక్కటిని బోలఁగలనే
నళ—కల్లగాదు వినుమింతిరో—యల్లసురలు నిన్ను
సల్లలితముగా—నుల్లములనురంజిల్ల—గోరినారు
దమ—అకటా యిట్టి పలుకులు నే—సకలజ్ఞులు వారు
వికలమతిని నే—నొకటి మెచ్చుఁగ నా—వికినాకును నీడే
నళ—తరుణీ యెంతటిపుణ్యమో—తరమే కొనియాడ
సురపతిఁబొందిన—సురలందఱునీ చరణదాసులింత
దమ—ఎక్కువ తక్కువ చూడకే—సొక్కి వరించెదనే
మక్కువ గాదిది నిక్కము వారికి—మ్రొక్కుదాననుమా

11 భీమరాజు—కల్యాణిరాగము—ఆదితాళము.

ఇటురమ్మా—సరససుందరీ ||పల్లవి||
ఉభయగోత్రముల కున్నతిఁ దెమ్మా
శుభమొందగ నిను—పరిణయమా ||ఇటు|| 1
ఈ రాజులనీ—కింపుగలుగు
ధారుణీవరుని గోరుమా ||ఇటు|| 2

వామనయనసీ—వరుని కోర
భామామణీనా—భాసముగ ||యిటు|| 3

12 భారతి—కమాజ రాగము. ఆదితాళము.

బాలరావే—పోలనీ ఘ—పాలమాళినిజూడుమా
లీల నెవరియిలప గోరిన బాలపైవేయుమా ||పల్లవి||

12-ఎ మానినీయా మేటిరాజీవ ... ...కంఠివే
మానసీయుడు ...రుడేజ...నాకు—డుకోమలీ ||బాల||

12-బి వారిజాక్షి కంప లేశుడు-భూరిసత...అంటివే
శూరమాలియటందురీతని-ధీరు ...గనింతిరో ||బాల||

12-సి కంజవేణీయా...రేశుడు-సింధుభూమికినాథుడే
సుందరాంగ...బతి-...నాముడు కామినీ ||బాల||

12-డి ఓపడంతియీయాతడావ...శాప్పరీశుడుచూడుమా
భూపవంద్యుడు...—రేశ్వరుడోపి తేనివరింపుమా ||బాల

12-ఇ శక్రసామ్యునినిశ్చదీనల-చక్రవర్తినిజూడుమా
విక్రమాధ్యుడుసర్వధరణీ-చక్ర మేలెడుసుందరీ ||బాల||

12-ఎఫ్ ఇతడుకాడే-యితడుకాడే-యితడే యితడే
యతివయేవ్వరిమాపమొక్కటే—యతివిచిత్రముచూచితే ||బాల||

13 దమయంతి—సరస్వతిని నోహరి రాగము-ఆదితాళము

నీలవేణివాణీశారదా—అలకింపనేమోశారదా ||పల్లవి||
సారధీవరిదా—వారిజానన ధారకామినీ—భారతీసతీ ||నీ|| 1
నన్ను తాంగిని-న్నెన్న నేర్తునే-నిన్నెనమ్మితి-నన్ను బ్రోవవే || నీ|| 2
ఇందునాకనీ-కుందుకలెను-సుందరాంగియిం కెందుబోవు ||నీ|| 3

యవనిక పడుటకుము ందు.

14 నవరోజు రాగము—ఆదితాళము.

అందఱు — గతిగెనుముదంబువమాకు—అరుదుగ
ఘనం—బుగా—మనం—బులో—నద్భుదుగ ||పల్లవి

ఇంద్రి—ధారుణీపాల—కాన్తా-జన్మము
దీక్షతనము—మాన్యిసీగణా
వారకనక—మానస ॥కలిగాను॥ 1

అగ్ని— అమ్మరో—వెలా—
సమోహనా—పసిగా—
నలరెనుగ—భుజా
వెలసెవెలి—ఏరుపానవు ॥కలిగను॥ 2

దమన— భామా—తిలకము
రామాం—దిగుణగణముల్
భూమిగా—సతులకుగలవే
యామా—దమనను—గగ
ఫలవిమొ-యరుముగ ॥కలిగాను॥ 3

సుదేవ—ఘనమైసుఖసాధనమై వెలసెగా
జనపాలకయా వనితా. మణి
ఘనసతి గా—దరుడటచే-
జనతతికెల్ల-నుగలిగెగా
నెమ్మది-వారని-నమ్మిక-మొనను
నిమ్మహి-మిగడి—నెమ్మగ-సుఖమొక ॥కలిగాను॥ 4

భీమ— ధరణి-పాల-సిన్న-నారి-పొగడ గమా
తరము-గాదు-మాన-వేశ-తిల—
పరగెడవీ_ధరణీనీవరయశము
విరివిగ—దిశలను_దినముగ—వెలగును
సురుచిర—విభవము ॥కలిగాను॥ 5

నళ— ఇంతేలననుబాగడపు_పంతంబు సంతోష
మడరెనుగద-యెంతయు_వింతాను
సురవిభులకు—స్వాంతంబు—లోవగ—ప్రేమనా—
కెంతో—మోదమ్మై_సంతల_శాసితి
స్వంతన—మారగ_గాంతను_బడసితి ॥కలిగాను॥

దమ— వాణీ-నతగీ-ర్వాణీ_యుతకో-

12 ర్వాణీ_కరుణం-బ్రాణంబులని-

చ్చినన్ను మనిపిత్రి-మనంగలి గెనల-

జనాధిపునిజిత-మనోజుఁబతిఁగను-

12-ఎ దనర్చి-ముదంబు-మనంబు-ననిండ-

ననంత-సుఖంబు-లనింపి-తనిపితి ||కలి గెను|| 7

12-బి 15 కాముడు —హిందూస్థాని రాగము ఆదితాళము.

లోకాలోకానేకన-మోహులావనిలో-ఘనముగఁ

12_సి బ్రాకటయువతీలోకమే_పరమానందము ||పల్లవి||

చిలుకలపలుకులమించు-పొలఁతులపలుకులవే కలుగఁగ

12-డి బలుతోలిపలుకులు న్వతే-యిలలోఁ జెలువానే ||లోకా|| 1

హరిణీనయనలపొందే-తరణోపాయముగాఁ-గలుగఁగ

12-ఇ దరుణీతరగురుద్రో వస్మరణం జేసితికే ||లోకా|| 2

మతియొక పాట—బ్యాగ్ రాగము_ఆదితాళము.

112-ఎ సరి-యెవ్వరిఁకధరలో-నా సరి ♦ విరి. బాణములఁబరఁగింపఁగను ||స||

చెలువుమీరఁగఁ జెలుకువింటికి ♦ నళులనివహా మె—నారిగాఁ

13 జిలుక తేరును—గడుపుచుకా ♦ విల—సిల్లుగతి_వలతారఁగను ||సరి|| 1

శుకపికంబుల-సేనవెలయుగ ♦ సకలవిరహిజనంబులుకా

వికలమతులయితూలఁగా ♦ సక_లంకుఁడగు మకరాంకుఁడన ||సరి|| 2

16 క్రోధుఁడు—కమాజురాగము_రూపకతాళము,

ప్రధనోగ్రజాగ్రదగ్రమహా-భంగురబాహా-

కుధరాగ్రకార్ముకాంచితా_క్రూరాగ్రహా ||పల్లవి||

పురుహూతమథనవిధృతధాత్రి-భూరికపాలా-

హారిభూరిభాణభక్షితోరు—హాలాహాలా ||ప్రధ|| 1

అహితాతిభయదత్రిపురనిర్జ-రారివినాశా

బహుళాగ్ని హేతిభీప్రదోరు-ఫాలాంబకా ||ప్రధ|| 2

17 లోభుఁడు—శంకరాభరణరాగము-ఆదితాళము

ఈధరనివాసవసాధనమే-ఈధనమేమఱియాధనమే
ఈధనమేమఱియాధనమే-ఈధనమేమఱియాధనము ||పల్లవి||
దుర్మతులందఱుదమవల్ల-ధర్మమటందురుధరనెల్ల
కర్మము వారికిగతిచెల్ల-ధర్మమున్నను మోక్షముకల్ల 1
భోగులుత్తమకేగతిలేక-త్యాగములేదందురుపేక
రోగములనుబడిపడిపోక-త్యాగముప్రాణత్యాగమేకా 2
భద్రము సేయుచులోనేల-నిద్రను సెలవీవలెఁజాల
రుద్రుఁడువేడినవెయ్యేలా-క్షుద్రముదానమున్న కేలా 3

18 కలి—సురటరాగము-ఝాంపతాళము

భీకరగతి నన్నీలోకములేల-నాకెవ్వఁడగుఁబోల
నాకోపభరమున-(జీ కాకుచేయఁగ శ్రీకాంతుఁడో
వా-ణీకాంతుఁడో-గౌ-రీకాంతుఁడో-శ-చీ
కాంతుఁడగునేమి। భీకరగతి ||పల్లవి||
భద్రమువిడిచినా-రౌద్రముఁగోర-క్షుద్రులుచెడిపోరా
మద్రోషముననంచ-లద్రూపులై ని-ర్నిద్రుండవా
వీర-భద్రుండవో-కాల-రుద్రుండవో-భీమ
సముద్రుండవందురు ||భీకర||
కుంభినినితక్కలదంభమంతైన-సంభవించు నవ్వా
స్తంభించి నాసమా-రంభముగలిగిన
జంభారియే-త్యక్త-గాంభీర్యుఁడై-శుష్క
కుంభోళియై-ముక్త-కుంభేంద్రుఁడయిపోఁడా ||భీకర||

19 వార్ష్ణేయుఁడు—కాపీరాగము-ఆదితాళము.

శ్రీపతియెంతటి-పాపికాలముకలిగె ||పల్లవి||
ఆపదలెన్నన్ని యో-యావరించునింక
దాపసంతతులకుఁ-దాళఁగాఁగలమేమది 1
అక్కటామామది-హర్షముదీఱెను
పాక్కసంకటములకుఁ-దిక్కుఁగావలసెనయ్యో 2
ఈవిధికలిగిన-నెవరినివేఁడుదము
(19) కావవే శ్రీహరీ-కరుణఁజేపట్టిమమ్ము 3

20 పుష్కరుడు—కాపీరాగము-రూపకతాళము.

చాలునోసఖా—అహా—చాలునోసఖా
అగ్గలముగనోర్వనిడిచి-యెగ్గులెన్నవలెననీవు ||పల్లవి||
నెనెగ్గులేకమాటలాడదే—అహా—చాలు 1
రాజ్యమోడిమాటలేల-పూజ్యసఖుండునాకునితడు
వ్యాజ్యమేలనీకునితనితో—అహా ||చాలు|| 2
తొలుతనన్ను జేనీవుపురముం.దొలంగం జేయుటే జెపొంగి
తొలంగవలదెనీవునివ్వడు—అహా ||చాలు|| 3

(షష్ఠరంగము అంత్యమున పాడుటగా భావింపవలెను)

కేలుండు—కాపీరాగము-సవారితాళము.

సం—తో—ష—మాయెనుగా—యో—నరవరకరుణాకర ||పల్లవి||
సలలితలీలనీ—నలునిజయించితిగా—బలా_యిలా
పాలా_సుయశో_లో—లా—నరవరకరుణాకర 1
అరుదుగసర్వమైన—ధరాతలమబ్బెనుగా—మురహరా
కార_సుగుణో—దారా—నరవరకరుణాకర

21 దమయంతి—కదంబరాగము—ఆదితాళము.

ఈమతమున కేమిచేయుదు ||పల్లవి||
కాంతుండెయింతటి—భ్రాంతివహించెనే
ఇంతైనంజెలియదే—ఏమిచేయుదు ||ఈమ|| 1
దాయాదుడింతటి—మాయలుచేసెనే
తాపాయకున్నాడేక— నేమిచేయుదు ||ఈమ|| 2
కాదనియెవ్వరు-బోధింపజాలరే
జూదముమానడే—యేమిసేయుదు ||ఈమ|| 3

22 ఇంద్ర—కాంభోజీరాగము—రూపకతాళము.

ఇల్లుగాదనితోడితెచ్చితి—వేలసారథి
తల్లితండ్రిజేరనిమ్ము—విల్లసిల్లగా ||పల్లవి||
ఏలఅయ్యకుస్నేహునాపై -నింతకోపము
మేలుగోరుతండ్రిసన్ను—నేలదూరెనో

23 నలుఁడు — సాధనామక్రియారాగము — అటతాళము.

అకటా తరుణీ—ఇఁక నెటు భరియింతు
నాకనాఁడు నిను బాయు_సుకుమారి ప్రియసతి ||పల్లవి||
సముద్రారహిమకర_సమ సువదన
రమణీ—కమనీ—యమణీ—సుమపాణీ ||అకటా|| 1
కలికి నిన్నడఁబాసి—బలుచింత సేఁదాళఁ
గలనా—లలనా_కలనైన నోలఁ ||అకటా|| 2
చెలి నిన్ను బాసిన—నిలఁ బ్రాణములు నిల్వఁ
గలవే—చెలువే—యలివేణీ—కలవాణీ ||అకటా|| 3

24 దమయంతి — తోడిరాగము — రూపకతాళము.

ఏలయఁ భుకవో—నాథా—యేల పలుకవో_హాహా ||పల్లవి||
ఈవిధమున బాసి—వేఱే—తెరవు లేక నను
పోవ నేటికి_నా కీ_జీవమేటికి_హాహా ||ఏల|| 1
కానకంబులోన—కోప_మూసన్యాయమానా
మానదాయకా_రాజేశపాత్రయకా_హాహా ||ఏల|| 2
దురితమెన్న రాదా_నన్ను_దెరలననఁగ లేదా
వరము మీరా తెనే_నాపైఁ—గరుణ దీఱెనె_హాహా ||ఏల|| 3

25 దమయంతి — కాంభోజిరాగము — అటతాళము

కరుణాలవాల_పరభూమిపాల
విరసంబు లేల_భరియింప జాల ||పల్లవి||
అన్వయంబు నేలి—నను బాఱఁదోలి
మనుజేశమౌళి—చనఁ గానకేలి ||కరు|| 1
విపరీతమై—వనవిపినంబులోనఁ
దపియించుదానఁ—గృపమానవేనా ||కరు|| 2

26 నలుఁడు హిందూస్థానికాపీరాగము — రూపకతాళము.

మానినీమణీ—యెంచుఁజనెనో_కానవనీవు
మానవతి నే—పాయఁజేసితే—హీనవైదివమా ||పల్లవి||
వనజలోచన—బాలామణీ—వారణయానా
వనితనిను నేఁ_బాసివచ్చితిఁ—బాపినిగానా ||మాని|| 1

కూ్రకర్కోటకుడిక—బూనియెవరి—దూరుదులలనా
క్రూరవిధియే_వైరమెంచినక—బోరకగలనా ||మానిని|| 2
ఉక్కటకోటకుడు—యెందుకబోయెను తె—హాదమయంతీ
చిక్కియడవి—ఙ్నైనేమి—చేసెదవింతి ||మాని|| 3

27 నళుడు—తోడిరాగము—రూపకతాళము.

మానినీమణీ—కానలోన—హాహా
దీనకీతినే—ప్రూనగత్రనాహా ||పల్లవి||
తామసించియీ—పాపు కలుగెనన్ను
భామయుంకనా—కేమిగతిరయో—హాహా ||మాని|| 1
ఇందు నాకునీ—చందమాయె—హాహా
సుందరాంగిని—న్నెందుగాంతునయ్యో ||మాని|| 2
కాంతనీవున—క్రింతవేళలోన
చింతలేవుగా—యెంతపాపినయ్యో మాని|| 3

28 నళుడు—మాయామాళవగౌళరాగము—ఆదితాళము.

మురవైరి—మురవైరి—మురవైరి ||పల్లవి||
ముర । వైరిసకల_దురితారిదైత్యసురవారితమందరధారీ
దర । ధారివినుతవరకానని—గమహారభూరిమహాసురవైరి
సుర । వైరిజీవపరిహారివిబుధవరధారివిపులధరధారీ
ధర । ధారిమత్తతరవైరిప్రాణహా భూరికాంతతరవారి
శ్రీ । మంగళాంగగోపాంగనావిరచితాంగజలీలోత్తుంగా 1
తు । త్తుంగబలోజ్వలరంగదతులభుజసంగదళితసారంగా
సా । రంగపోషవరసంగరరంగశతాంగమహాసురభంగా
సుర । భంగనాశకరథాంగసంగతవిహంగమరాజతురంగా 2
శ్రీ । కందనీలతనుశోభకళాధరవందితకరుణామందా
అ । మందబాలహితసుందరలీలానందితగోపజనందా
అజ । నందనసనకసనందనవిరచితవందనజనితానందా
ఆ । నందదాయి—యరవిందనయనవరమందరధరగోవిందా 3

29 కర్కోటకుడు—పున్నాగవరాళిరాగము—ఆదితాళము.

నళ—రాజచంద్రుమా—తలకేలచూడుమా ||పల్లవి||
తాపమేల ||అనుపల్లవి||

ఈ-కాలమహిమ-నడచేయశక్యమా
పోయిననాఁడిల్లోఁ-దాపమును జెందఁగ-వేళగుణము ||పళ|| 1
నీవెంతచూచిన-నేమైనఫలమా
చింత చేయఁగా-దీనరేయొకచే-వంకపోవదిఁక ||రాజ|| 2

౩౦ ఎఱుకులు—యదుకులకాంభోజి రాగము—ఆదితాళము.

కానల్లోఁగా లిజాడ-గానుపించెనిందునింక
నీకేలనందులాఁతి-యింగాలో సింగాలో
రారాపోదాము-వేటాడవేమె ||రారా||
చేరిపజీవాలు-పారాడిపోకుండ ||రారా

ప్రక్కలోఁ బారిపోయె-నిక్కడగానుపించి
యక్కడదాఁగినది-చిక్కెజిక్కసివ్వంగి ||రారా|| 1
బింకముచూపించి-పెద్దపెద్దగంతులేసి
బొంకించిపాఱిపోయె-జింకపిల్లఁబట్టుకోను ||రారా|| 2
సందడిచేయక-చదమాడుదముగాని
ఇందెదాఁగియున్నదీ-పందిగున్నకొట్టుకొట్టు ||రారా|| 3
అద్దిరానాదెబ్బ-కసరియాకొండఁజేరె
పద్దుచేయఁగూడదింకఁ-బెద్దపులిపాఱిపోవు ||రారా|| 4
సింగాబున్నదీడఁ-జెలువైనకోనలోన
రంగైనబల్లెలఁబొంగిపొంగివేయుఁడింక ||రారా|| 5

గరుడధ్వనిరాగము ఏకతాళము (దమయంతి ప్రవేశమునకుముందు పాడవలసినది)

వీరనాయ—పొందుపొందుకానకుఁ-గొండకోనకు
దండివేటలాడుడీ-తలఁచిచూడుఁడీ ||పొందు 1
ఎఱుకులు—బుద్ధిబుద్ధిపోదము-పొదలియొయిదుము
పెద్దిజీవనాలను-బెట్టనేలను ||బుద్ధి|| 2
వీరనాయ—మేలుమేలుబాపురే-మెచ్చుకుందురే
మేలిపులులఁజంపుఁడీ-కోలనొంపు, ||పొందు|| 3
ఎఱుకులు—ఇప్పుడిప్పుడింతనే-యిరవుచెంతవే
తప్పచూచెదల్లదే-కూఁతచెల్లదే ||బుద్ధి|| 4
వీరనాయ—చాలుఁజాలునీడనే-జరుగువాఁడనే
వాలుకేలఁబట్టెదఁ-తూలఁగొట్టెద ||పొందు|| 5

ఎఱుకలు — సెలవుసెలవు మాకిఁక—జెలఁగిప్రాణికఁ
గలఁచిపోడిచివత్తుము—గముల—దైవ్యము ॥బుద్ధి॥ 6

31 దమయంతి—హిందూస్థాని తోడి రాగము—రూపక తాళము.
భానురాంగుఁజూడనై తినేకటా—నను
బాసిపోవనెంత భారమైతి నే ॥పల్లవి॥
క్రూర-కానలో వనింక-నెట్లు సెవుదురా
మా వనేశు నెన్నఁడింకఁ జూతు చెదరా ॥భాను॥ 1
భూపమౌళి నన్ను-మానిపోయెనే
యీ—పాపినిద్రనన్ను నింతచేసెనే ॥భాను॥ 2

32 ఋతుపర్ణుఁడు—ఖమాజు రాగము-ఆట తాళము.
మేర—లేదుగదా. దుఃఖమునకు ॥పల్లవి॥
మనకర్మగతిఁజేసి-యెనయు దుఃఖములకు
ననుదివమునుజింత-వనరిననెందును ॥మేర॥ 1
ఒదవినయట్టియా—వదలుకొన్నాళ్ళలోఁ
జెదరిపోఁగలవంచు—మదినూఅడిలకున్న ॥మేర॥ 2
నల రాజువదనకాల—బలము నంజనెఁగాక
లలినేఁడొతేవ రాఁగలదెందుకీచింత ॥మేర॥ 3

33 ఋషులు— జంజూటి రాగము- ఆదితాళము,
నారాయణామురవైరీ-హరి ॥పల్లవి॥
తుంగవిలాసా—మంగళవేషా ♦
సంగతకౌస్తుభ—భూషణా ॥హరి॥ 1.
శ్రీమహనీయా—ప్రేమామే యా ♦
కామితఫలసంధాయకా ॥హరి॥ 2

34 సార్థవా—హిందూస్థాని—కాపీ రాగము—ఏక తాళము.
వాసి కెక్కినవాఁడవు గా-నీకుఁ-గాసై నఁజిక్కి-న
జాలునుగా-అనచేయవే-యొక్క-రిసొమ్మును—నీసరి
యెవ్వఁడు—బేహారీ—నాటుబేహారీ ॥పల్లవి॥
చేకొనఁగా దేశ దేశ పదార్థముల్—లోకుల కెల్లను దెత్తువుగా
లోకము నెంతేయుఁ బ్రోతుగదా—నీవు—లేకున్న నేమావో బేహారి 1

ఎల్లభూములఁజుట్టుదురా—నీకు_నెందునుభయములేదుగదా
పెల్లుగానన్నెడఁబాసె నన్నెంటికిన్—నాటుచేసితి 2
ఏనుఁగులును గుఱ్ఱాలుదొరకు—నేసదాల్పొంటలునీకుగదా
పీనిఁజూడఁగవానికినీ కేమి-భేదముఁరానాటుభేసరి 3

35 దమయంతి—బ్యాగ్ రాగము_రూపకతాళము.
భూమిపాలసా మొఱాలకింపవే—నాథనా నేరమేమి
నాకునీ—మోముఁజూపవే ॥పల్లవి॥
పోలఁగనినుఁజూడకున్నఁదాళుదానసే
సురచిర_లిలఁబూనవే—భూమి 1
వాసిగనను—బాయనసుచు—బాసచేయవే
నేఁడది-మోసమాయెనే-భూమి 2
నీదుసుతునిదలఁచిరైన_నాదరింప
నాధను—బాధదీర్పవే—భూమి 3

36 సుదేవ—నాధనామక్రియరాగము_ఆదితాళము.
ఎంత చర్ధివమో—సంతాపఘనమో
ఎంతనినేమదిఁ_జింతసేయుదుహా ॥పల్లవి॥
భోజనమెఱుఁగ-తాజెనాఁకలియు
నీజగమున న్—రాజకలుగున్నె ॥ఎంత॥ 1
ఇందుకావనము—న దువెదకినను
నెందునుగానను—కందమూలములైన ॥ఎంత॥ 2

37 సైరంధ్రి—తోడిరాగము రూపకతాళము.
ఎన్నడు నావిభునిగాంతుఁ—గన్నులారఁగా—హాహా ॥పల్లవి॥
లేరుత్రాతలెందునాకు ఘోరదుఃఖమూఁపఁజాలఁ
జేరఁజాలఁదేమిసేయ—భూపితాపమడ చెనయ్యో ॥ఎన్న॥ 1
భూవిభుండునన్ను బాసి_పోయియెందుఁజేరినాఁడో
యీవిధము నా—కెన్నినాళ్ళో—దైవమేమి—చెసె—నాహా ॥ఎన్న॥ 2
కొంచెమైననామొఱనా—లించువారులేరుగదా
సంచలింపఁజేసిననన్ను_ముంచసాగెఁదాపమయ్యో ॥ఎన్న॥ 3
విపుల దమయంతిని గౌగిలించి

38 హిందుస్థాని రాగము—అటతాళము.

పాదమయ్యెసతీ—రాగదవే—మాయమ్మా ||పల్లవి|| 1

రాగదనేమాయమ్మా—రాగదవేకమలాక్షి ||అనుపల్లవి||

ఎన్నాళ్ళకు—నినుజూచితిఁదనయా

చిన్నతనంబునుండి—వన్నెలాడిమా

యమ్మవుగానిను—గన్నులారఁగ నేడుగంటిమి 1

39 సుదేవుఁడు—ఖమాజు రాగము—ఆదితాళము.

సుదినము కాఁబోచాల—భళీయిది—సుదినము కాదేచాల ||పల్లవి||

కడుకొనిమనమా—యడవులలోపలఁ

బడినబాధలెల్ల—బాసె—సెబాసిది ||సుది|| 1

వ్యర్థమగునెయీ—బహుళప్రయాసము

సార్థకమాయెను—జాలుభళీయిది ||సుది|| 2

దినదినమును వేఁ—దిరిగితిరిగియిట

ఘనవేణీమణి—గంటిమిపోయిది ||సుది|| 3

40 నళ—సావేరిరాగము—ఆదితాళము.

ఆహాదైవమునకునూహింపనేనెంత

ద్రోహముచే—యున్నానో—కన్నానో ||పల్లవి||

దుర్మతినై పూర్వ-జన్మమునను జేయు

కర్మమనుభవింపవలదే—కావలదే ||ఆహా|| 1

కారుణ్యమతిలేక—ఘోరారణ్యములోన

నారీమణినిబాయ—నగునే—రాదగునే ||ఆహా|| 2

ఎల్లజీవులకిదె—తెల్లవారెను-నాకుఁ

దెల్లవారుట—యెన్నఁడింక-గరుడాంక ||ఆహా|| 3

41 సుదేవుఁడు—బ్యాగ్ రాగము—ఆదితాళము

మేలాయెనిదిచాలదే-బలముగ-ఘనముగ-మేలా ||పల్లవి||

స్వప్నముగానాకు—జాడగన్పించెను

దృష్టాంతమిదిచాలదే-బలము—ఘనముగ ||మేలా|| 1

అవస్థలినిగంటి—నీపుణ్యగనుగొంటి

నాపుణ్యమేమందును-బలముగ-ఘనముగ ||మేలా|| 2

42 దమయంతి—ధన్యాసి రాగము—ఆదితాళము.

హరిహరీనాకెంతటి—గురుపాపమాయెనో

తరముమీరినమహా—దురితము వింటిని ‖హరి‖ ‖పల్లవి‖

పలుకడెనాదైవమని—తలంచినేనుండఁగా

ములుకులవంటి—బలు—పలుకులాడితివి ‖హరి‖ 1

ఘనపతివ్రతయెందుఁ—దననాథుఁగాదని

మనసునందైన—వేఱే—మనుజునిదలఁచునే ‖హరి‖ 2

తెలియకాపూర్వజన్మములను—నేఁజేసిన

కలుషమువంచాలుహరీ—వలవదీపాపము ‖హరి‖ 3

43 భీమ—కదంబరాగము—ఆదితాళము.

ఇంతపాపమెన్నఁడైనఁ—జింతసేయనైనా ‖పల్లవి‖

అరసిచూడభూమిపాల—వరులలోనఁజూల

గరువమెల్లఁదూలనీ—దురితమెన్నఁజాల ‖ఇంత‖ 1

భీమరాజుమేటియంచు—భూమిజనములెంచు

నామమేనశించునిది—నీవుదిందలంచు ‖ఇంత‖ 2

ఎవ్వరైనమ్ము వారె—యివ్వనటదారె

నవ్వువారుకారె—నను—అవ్వచేసిపోరె ‖ఇంత‖ 3

44 బుతుపర్ణుడు—బ్యాగ్ రాగము—రూపకతాళము.

బలువింతగాదెయిట్టి—లీలచేయఁబోలునే

లీలచేయఁబోలునే—యీలీలచేయఁబోలునే ‖పల్లవి‖

స్వాంతముననుదీనికా—యింతిసమ్మతించెనే

ఇంతిసమ్మతించెనే—దమయంతి—సమ్మతించెనే ‖బలు‖ 1

ఎక్కడఁగనలేదుగా—మక్కువగనుపించునే

మక్కువగనుపించునే—యిది—నిక్కమనుచుఁదోఁచునే ‖బలు‖ 2

ఈమతివముఖజాబు—మీభీమరాజేవ్రాసెనే

భీమరాజేవ్రాసెనే—యీకామినివ్రాయఁజేసెనే ‖బలు‖ 3

45 బాహుక—నాథనామక్రియ రాగము—ఆదితాళము.

ఇంత భాగ్యరీతిచాలదె—చాలుఁజాలునో హాహా ‖పల్లవి‖

అంక—పాళిలోనవాకీ—పంకజాక్షిదక్కనటది

బొంకాయెనేఁడక్కటకటా—యింకేగతినేఁబాహువాఁడ ‖ఇంత‖ 1

నన్నుతాంగిదమయంతి—నిన్నే మదిలోనమ్మియుంటి

ఎన్నఁడైననక్కటకటా—నన్నీలాగునఁజేయఁదలఁగను ‖ఇంత‖ 2

46 బాహు:—మోహనరాగము—ఏకతాళము.

రారా కామునిచనవెనసినతన సూ-ఇటు వేగమె ॥రారా॥ ॥పల్లవి॥
ముద్దులుగులుకుచు—సుద్దులుపలుకుచు
ముద్దోసంగనవమో—హన ॥రారా॥ 1
కాలందెలుఘులుఘల్లుమని మ్రోయఁగ
వాలాయముగనుబా—లక ॥రారా॥ 2
చందురుఁ డెగడెడు—నందపుమోమున
మందహాసరుచిఁజూ-పుచు ॥రారా॥ 1

47 ఇంద్రసేనుఁడు—బ్యాగ్ రాగము—ఆదితాళము

అమ్మమ్మాయీమాటలనమ్మఁజాలనే
నమ్మఁజాలనే—ఈ యెమ్మెలేలనే ॥పల్లవి॥
మాయయ్యయీ నాఁడిందువచ్చునంటివే
వచ్చునంటివే నన్ను—మెచ్చునంటివే ॥అమ్మ॥ 1
నాకిన్నాళ్ళుదాఁచితివింక—నేటికి
ఇంక నేటికి—నీబొంకులేటికి ॥అమ్మ॥ 2
అయ్యయ్యో మాయయ్యను—బాముపట్టెనే
పాముపట్టెనే-యిఁకేమిపుట్టెనే ॥అమ్మ॥ 3

48 భీమరాజు—ఉసేని రాగము—ఆదితాళము.

ఆలకింపరాదా—వాదా—ఆలకింపరాదా ॥పల్లవి॥
తలపోయునీవెమా—నళరాజుకావా
చలమేలయీ—చందమేటికి ॥అల॥ 1
విపినాళినీసతి-శపియింపలేదా
కృపఁజూడవే—కీరవాణిని ॥ఆల॥ 2
నీతనూజనైనను ప్రీతిఁజూడరాదా
భూతలేశయీ—రీతి జల్లదు ॥ఆల॥ 3

49 దమయంతి—ఖరహరప్రియ రాగము—ఆదితాళము.

భూపాలచంద్రినన్నుఁ—గరుణనాలోకింపవే
నీలీలాధ్యానముఁదప్పనొక్కటి-లేదునాయాన ॥పల్లవి॥
భూకాంతారెండవపెండ్లిఁగోరఁగనంత ద్రోహినే
యేచింతనెఱుఁ—గను—మ్రొక్కెదఁ వంతఁబాపవే. ॥భూ॥ 1

50 దమయంతి—జంజూటిరాగము—ఏకతాళము.

చలమేలపాలింపుమా—ఆలింపుమా—ధీరా ||పల్లవి||
వారకనమ్మిన—సారసగంధిని—ఊరడించుటింత్రనీకు
భారమా—నేరమా—వైరమా—గంభీరమా—ధీరా ||చల|| 1
ముందెయా కానల—యందునే బాధల—జెందిదీనవైతి
బ్రీతి జెందుమా—యందమా—ఆనందమా—ధీరా ||చల|| 2
నీవడంతికిదయ—చూపక యుండుట—భూపమాళీనీకు—ధీర
రూపమా—కోపమా—తాపమానా—పాపమా—ధీర ||చల|| 3

51 నళుఁడు—పూర్వీరాగము—అటతాళము.

మన్నింపవే—మానిని—మన్నింపవే ||పల్లవి||
యన్నులమిన్నా నను విన్నాణము చెన్నారఁగ ||అనుపల్లవి||
కానలలో నినుమా—నినపాపుఁడ
హీనుఁడఁబో నాడక—నానేరములో నెంచక 1
కాంతరోసంతాపము—లెంతో కలిగించితి
నంతయుఁజింతింపక—యింతీ దమయంతీనను 2

52 వార్త్తి—నాదనామక్రియరాగము—ఏకతాళము.

ఆనందమాయెను—మానవనాథమనోజా
భూనుతచరితుని—నీనాఁడుకంటిని—నేనిన్ను—శ్రీనళరాజా
చింతలఁబాసితి—స్వాంతమునను భూ—పాలా
ఇంతటిభాగ్యము—నెంతని నేనుతి—యింతునుగరుణాలోలా

53 ఋతు—కమాజురాగము—అటతాళము.

నళరాజకుంజరా—పర—రాజభీకరా ||పల్లవి||
భూమిపాలయిన్నినాళ్ళు—నీమనంబుఁజూచి
నీమహాత్మ్యమెఱుఁగనైతిఁ—బామరుండను 1
దేవలోకపాలసముని—భూవరేణ్యనిన్ను
సేవచేయఁజేసెనహో—దైవకృత్యము 2
మించిఘోరపాపచయము—ముంచెనన్నునింక
నెంచికరుణఁజూచి—మన్నించికావవే 3

54 నళుఁడు—కమాజురాగము—ఆదితాళము

భూనుతము—మానితము ||న్పవ||

నరవరన్నిదగు-పరమాదరణము
భరమదినే_మఱచెదనే

55 సుదేవు—పంతువరాళిరాగము—రూపకతాళము.

ధాత్రిపాలనాకునింత-స్తోత్రమేలా ||పల్లవి||
దైవకృత్యముదప్పునే-భూవరేణ్యయొప్పునే
ఈవిధముగఁబొగడనంత-యేమిచేసితి ||ధాత్రి|| 1
కోరిపొగడవలయునే-కారణంబుగలుగునే
ధారుణీశయీమహోప-చారమేటికి ||ధాత్రి|| 2
ఖ్యాతియింతనిలువదే-రీతియింతవెలయదే
భూతలేశనాకునీదు-ప్రీతిచాలదే ||ధాత్రి|| 3

56 భీమరాజు—హిందూస్థానిరాగము—త్రిపుటతాళము.

ధన్యులముమేమికఁదావముధీతె ♦ మాన్యతయింతని-చెప్పఁదమే ||పల్లవి||
కడుబాధించి-కావకుఁబంచి ♦ చెడుగుదైవమింతచేసెనుగా
పడఁతినిబాసి మంటు-లిడుములకెల్లఁ ♦ దడఁబడినీవెటు-తాళితివో 1
సారతబాసి-రూపముమాసి ♦ కోరివంటలపనిఁ-జేసితిగా
ధారుణినాథయెందు-నింతటిబాధ ♦ వైరులకైనను-వలవముగా 2

57 ఇంగ్లీషునోటు.

శ్రీరమేశభవతు మంగళం
మునీంద్రవంద్య-వారిజాక్షభవతుమంగళం
నీ—లా—నా—ధా
ధీరజనా—ధారఘనా_క్రూరవినా_శా
సారా-కారా-ధీరా—భూ
జాలభరణ-కాలహరణ-లోలతరణ-ధీ
హారణా-తిరణా-కరణా_శ్రీ
చంద్రోజ్వల-దిండోత్పల-సాంద్రామల-భా
పంకజచరణా-సంకటహరణా
సురుచిరతర-కరిగిరిపర_వరగురుకరు-ణా
దై-త్యా—రీ
భామణాతివేలసౌమ్య-భూషణాలవాలరమ్య
శ్రీరమేశభవతుమంగళం

సమాప్తము.